
7-11-75

ఆంధ్ర సచిత్ర వార పత్రిక

60 పైస



పద్మశ్రీ శివాజీగణేశన్
మంజుల
రోజారమణి
నటించిన
గుమ్మళ్ళ లక్ష్మణరావు
సమర్పించు

త్వరలో.....!



దొంగల్లో మొనగాడు

నిర్మలా రిలీజ్

పూర్తి యాక్షన్ తో గూఢచారి
ఈస్ట్మన్ కలర్ చిత్రం!

రచన రాజశ్రీ
నిర్మాత: ఆ. సత్యనారాయణమూర్తి
దర్శకత్వం: C.V. రాజేంద్రన్

ప్రేక్షకులకు....
మా ఎగ్జిబిటర్లకు....
దీపావళి
శుభాకాంక్షలు!

సరికొత్త కాపీలతో
సరికొత్త
పబ్లిసిటీలతో
విడుదలకు
సిద్ధముగానున్న
మా చిత్రములు!


విఠలాచార్య సృష్టి కళాప్రపూర్ణ కాంతారావు నటించిన **గురువును మించిన శిష్యుడు**	పద్మశ్రీ నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు నటించిన **జయభేరి**	పద్మశ్రీ-నటరత్న N.T. రామారావు నటించిన **రాజు-పేద**
కృష్ణ నటించిన **తేనెమనసులు** కలర్ దర్శకత్వం: ఆదుర్తి	పద్మశ్రీ-నటరత్న N.T. రామారావు నటించిన **కార్తవరాయుని కథ**	కళాప్రపూర్ణ కాంతారావు నటించిన **భూలోకంలో యమలోకం**
పద్మశ్రీ-నటరత్న N.T. రామారావు నటించిన **టాక్సీరాముడు** దర్శకత్వం వి. మధుసూదనరావు	పద్మశ్రీ నటరత్న N.T. రామారావు నటించిన **సారంగధర**	పద్మశ్రీ-నటరత్న N.T. రామారావు నటించిన **పెండ్లిపిలుపు**
పద్మశ్రీ-నటరత్న N.T. రామారావు నటించిన **పిడుగురాముడు** దర్శకత్వం బి. విఠలాచార్య	పద్మశ్రీ శివాజీగణేశన్ జయలలిత నటించిన **తిరుగుబాటువీరుడు** కలర్	పద్మశ్రీ-నటసామ్రాట్ పద్మశ్రీ నాగేశ్వరరావు, భానుమతి నటించిన **చక్రపాణి**
పద్మశ్రీ నటసామ్రాట్ నాగేశ్వరరావు, జమున నటించిన **దొంగల్లో దొర**	విజయలలిత నటించిన **పసివాని పగ**	పద్మశ్రీ-నటసామ్రాట్ నాగేశ్వరరావు నటించిన **సౌదామిని**
కళాప్రపూర్ణ కాంతారావు నటించిన **ఆకాశరామన్న**	పద్మశ్రీ-నటరత్న N.T. రామారావు-శోభన్ బాబు **దేశద్రోహులు**	కృష్ణ నటించిన **జరిగిన కథ**

నిర్మలా ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్

గాంధీనగరం, విజయవాడ-3
PHONE: 77266

DEVI





ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)
శుక్రవారం : 7–11–'75
రాక్షసనామసం. కార్తీకమాస శు. చవితి
సంపుటము : 69 సంచిక : 9

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

★

సంవత్సర చందా – రు. 33–80
ఆరుమాసాల చందా – రు. 16–90
విడిప్రతి వెల 60 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520003.

విషయ [illegible] క్రమణిక

[illegible] మీద బొమ్మ: [illegible]
(చిత్రకారుడు [illegible] శ్రీ అగాచార్య)

మనలో మాట

దీపావళి పండుగకోసం యీ ఏడాది నిర్వహించిన చిన్న సీరియల్ కథల పోటీలో రూ. 800 లు చొప్పున బహుమతు లందుకున్న నాలుగు సీరియల్ కథల పేర్లు యిక్కడ ప్రకటిస్తున్నాము.

○ మైనస్ బ్రతుకులు, ○ రాదారి పడవ, ○ మిణుగురులు, ○ పరిధి.

ఏటా నిర్వహించే కథలపోటీ స్థానే చిన్న సీరియల్ కథలపోటీ పెడుతున్నట్లు యీ ఏడాది ఆగస్టు 8 వ తేదీ సంచికలో ప్రకటించాము. ముగింపు తేదీ సెప్టెంబర్ 16 గా వుంచాము. ఒక మంచి కథ వ్రాయడానికి యీ వ్యవధి ''బొటాబొటి''గా సరిపోవచ్చును. ఐనప్పటికీ యెందరో పేరు ప్రఖ్యాతులున్న రచయితలు కూడా ఉత్సాహంగా 'రంగం'లోకి దిగారు – పోటీకి 700 ఎంట్రీలు వచ్చాయి... మేము ఎన్నుకున్న బహుమతి సీరియల్ కథలు నాలుగింటిలోను ఒకదాని ప్రచురణ ఈ సంచిక మధ్య పుటలలో ప్రారంభించాము ... ఇది నాలుగు వారాల ప్రచురణతో పూర్తి కాగలదు. ఆ వెంటనే ''రాదారి పడవ'', తర్వాత ''పరిధి'' ఆటు పిమ్మట ''మిణుగురులు'' వరుసగా వేస్తాము.

''పాఠకుల బ్యాలట్'' లో యీ నాలుగు సీరియల్ కథలలో దేనికి మొదటి స్థానం వస్తుందో ఆ కథా రచయితకు రు. 600లు, అదనపు బహుమతి అందజేస్తాము. తతిమ్మా ముగ్గురికి ఆ వరుసలో రు. 500 లు, రు 400లు, రు. 300లు అదనపు బహుమతులు అందజేస్తాము. బ్యాలట్ కి సంబంధించిన తతిమ్మా వివరాలు త్వరలోనే ప్రకటిస్తాము. ఈ లోగా బహుమతి విజేతలైన రచయితల పేర్లను వెల్లడి చేయడం జరుగదు – బ్యాలట్ ఫలితాలు రచయితల పరిచయాలు ఒకేసారి వేస్తాము.

* * *

పైన పేర్కొన్న బహుమతులు పొందిన నాలుగు సీరియల్ కథలేగాక మరి కొన్నింటిని మామూలు ప్రచురణ కోసం ఎన్నుకుంటున్నాము. వీటి సంగతి ఆయా రచయితలకు రెండు మూడు వారాలలో తెలియజేస్తాము.

పోటీలో తిరస్కరింపబడిన రచనలను త్రిప్పివంపే ఏర్పాటు జరిగింది. స్టాంపులు స్వంత చిరునామాగల కవర్లు లేనివారికి మాత్రం వారి రచన ప్రచురణామోదం పొందలేదన్న సమాచారం మాత్రం తెలుపుతాము. వారి వ్రాతప్రతులు త్రిప్పి వంపలేము. దేనికైనా ఐదారువారాల కన్నా ఎక్కువ కాలమే పట్టవచ్చును. ఈ లోగా ఉత్తరాల దాడి చేయవద్దని మనవి.

పోటీ విజేతలకు, రచయితలకు, పాఠకులకు, ప్రకటన కర్తలకు, ఏజెంట్లకు అందరికి మా దీపావళి శుభాభి నందనలు !

దీపాల మందార మంజరి

—డాక్టర్ దాశరథి



దీపాల మందార మంజరి
దిశలందు నింపింది సుందరి;
నీలాల చీకట్ల తోటలో
నిలిపింది అందాల పందిరి
తారాళి దిగివచ్చె నేలకు
తుదిలేదు దీపాల మాలకు;

రావోయి ఓ రసిక సత్తమా!
కవితా సుధా పానశాలకు

పీతాంబరం కట్టుకున్నది
విరజాజిలా నవ్వుతున్నది;
నగ్నాంధకారాల దారిలో
నడిచేటి దివ్వెలాగున్నది


అటుచూచె ఇటుచూచె భామిని
అనురాగమయమాయె యామిని;
రణమందు చెలరేగు ఖడ్గమై
ప్రతివారినోడించె కామిని!
హేమంత సీమంత సీమలో
సిందూర మంటించు భామలో
కనరాని సొగసేది లేదులే;
హృదయాలు ఊదేను ప్రేమలో!


మారింది మారింది లోకము
నరకాన విరబూసె నాకము;
దీపాలు ఒకకోటి వెలిగినా
అవిచిందు వెలుగంత ఏకము

కస్మిస్ లెమన్ పూరీ

కావలసినవస్తువులు : కిస్మిస్—200 గ్రాములు, నిమ్మకాయలు—4, మైదాపిండి—అరకిలో, పంచదార అరకిలో, ఉప్పు—1 చెంచా, వెన్న—200 గ్రాములు, నెయ్యి— పావుకిలో, మిఠాయిరంగు— కొంచెం.


కిస్మిస్ కొద్దిపాటి నెయ్యిలో వేయించి వుంచు కోవాలి. మైదా శుభ్రంగా జల్లించి, అందులోనీళ్ళు, ఉప్పు, వెన్న కలిపి మెత్తగా ముద్దగా తయారు చేసుకోవాలి. తర్వాత చిన్న చిన్నఉండలుగా చేసుకుని అప్పడాలలా వత్తి రెండేసి అప్పడాల మధ్యన కొద్ది కొద్దిగా కిస్మిస్‌ను వుంచినొక్కివేయాలి. అలా అన్ని అప్పడాలు చేసుకున్న తర్వాత పంచదార పాకంపట్టాలి. (తీగపాకం వస్తేచాలు) పాకం తయారయ్యాక, క్రిందికి దింపి అందులో నిమ్మకాయల పిండాలి. పాలల్లో కలిపిన మిఠాయిరంగు కూడా అప్పుడేపోసి బాగా కలపాలి. తర్వాత మూకుడులో నెయ్యిపోసి కాచి ఈ పూరీలను దోరగా వేయించి ఆ పంచదారపాకంలో వెయ్యాలి. (పూరీలు పాకంలో మునగాలి) పూరీలు పాకాన్నిపీల్చి బాగా పూరతాయి. యీ 'కిస్మిస్‌లెమన్ పూరీ'లు చాలా రుచిగా ఉండి, ఒక నెలవరకూ పాడవకుండా నిలవవుంటాయి ! — జి. రామలక్ష్మి.





చీకట్లపై పోరాటం దీపావళీ!

జాతీయ స్థాయిలో జరిగే మన పండుగ లన్నింటా కూడా దీపావళి పండుగ పెద్దది. లన్ని రాష్ట్రాలలో అన్ని జాతులు మాత్రమే గాక యితర మతాలవారు కూడా యీ దీపాల పండుగలో పాల్గొంటారు.



అమావాశ్య చీకట్లు పటాపంచలైపోయే విధంగా జరిగే యీ చప్పుళ్ల వెలుగుల పండుగని గుజరాత్ లాంటి రాష్ట్రాలలో నూతన సంవత్సరాదిగా భావించి లక్ష్మి పూజలు చేస్తారు. దీపావళి అమావాశ్య వెళ్లిన నాల్గవనాడు కొందరు ఐదవనాడు కొందరు నాగుపాముల పుట్టల్లో పాలు పోసి పూజలు చేస్తారు.

దక్షిణాదిన తెలుగు దేశాన కూడా చెవి పోటు వస్తే చాలు నాగ య్యకి మొక్కి — చవితి నాడు పూజలు చేసి పుట్టమన్ను దాన్ని పుట్ట బంగారం అంటారు. చెవులకి పెట్టుకుంటారు - కార్తీక పౌర్ణమి దాకా ఆ వెన్నెలని మరిపించే విధంగా చల్లని కాంతులు వెదజల్లే దీపాలు పెట్టడం ఆచారంగా వుంది. బాణసంచా కాల్చడం పిల్లలకే గాక పెద్దలకి కూడా వేడుకైపోతుంది. తమిళనాడులో యీ పండగకి కొత్తబట్టలు కొనడం ఆచారం. కాని ఆంధ్ర దేశంలో టపాకాయలకే ఎక్కువ ఖర్చు చేస్తారు. కోస్తా జిల్లాలో దేశం మొత్తంమీద పేర్గాంచిన, బాణసంచా కట్టేవారు న్నరు వీరిలో కొందరు మహమ్మదీయులు చిత్ర విచిత్రమైన బాణసంచా చేయగలరు. దీపావళి పండుగ మొత్తంమీద యిటు పదిహేను రోజులు అటు పదిహేను రోజులు హడావుడిగా వుండే ఏకైక సందడి పండుగ నిజానికి యీ దండగమారి పండుగతో మన పండుగల జాబితా పూర్తి అవుతుంది.



మళ్లీ సంక్రాంతికి కొత్త పంటల కొత్త బట్టల పండుగ దాకా పెద్ద పండుగలు రావు.

— వి న్నా.

హైదరాబాద్ నోట్ బుక్

"గోల్డెన్ పెన్" అవార్డు

జీవిత సమస్యలను ప్రతిబింబించే రచనలు సాగించిన ఉత్తమ పత్రికా రచయితకు ఏటా సన్మానం జరపడానికి కమాండో ఫోరంవారు నిర్ణయించడం తెలుగు పత్రికా రంగంలో గొప్ప సంఘటన. ఈ సన్మానానికి "గోల్డెన్ పెన్"—సువర్ణ లేఖిని అవార్డని పేరు. ఈ అవార్డు కింద ఉత్తమ పత్రికా రచయితకు అయిదు వేల రూపాయల నగదు బహుమతి యివ్వబడుతుంది. ఈ బహుమతి ఏటా సక్రమంగా నిర్వహించబడడానికి కమాండో ఫోరం సంస్థ ఒక నిధిని ఏర్పాటు చేసింది. దీనికి శ్రీ సి. నరసింహారావు అధ్యక్షులు. ఈ బహుమతి 1975 నుంచి ప్రారంభమవుతుంది. బహుమతి, 1976లో సంక్రాంతినాడుగాని, ఉగాదినాడుగాని ఇవ్వబడుతుందని, బహుమతి స్థాపకులలోకి ఒకరు, ప్రముఖ రచయిత శ్రీ బండి నాగరాజా నాతో అన్నారు. ఈ బహుమతి ఆంధ్రప్రదేశ్‌కు పరిమితం. ఆంధ్రప్రదేశ్‌లోని ఏ భాషకు సంబంధించినవారికైనా ఇది లభిస్తుందని, భాషా విషయంలో ఏలాటి విచక్షణ ఉండదని ఆయన తెలిపారు. పశ్చిమ దేశాలకు పత్రికా రచన కోసం పులిట్జర్ బహుమతి ఉంది. ఆసియాకు మేగ్‌సేసే బహుమతి ఉంది. భారతదేశంలో—దుర్గాదాస్ అవార్డు ఉంది. తెలుగు దేశమునకు ఈ "గోల్డెన్ పెన్" అవార్డు ఏర్పాటుచేసి, తెలుగువారి కీర్తిని ఇనుమడింపజేసిన కమాండో ఫోరం సంస్థను, ముఖ్యంగా శ్రీ సి. నరసింహారావును, సహ రచయిత శ్రీ బండి నాగరాజుగారిని అభినందిస్తున్నాను.

పురానీ శహర్ అభివృద్ధి

నగరాభివృద్ధి సంస్థ ప్రధానాధికారి శ్రీ డాక్టర్

హైదరాబాద్ నోట్ బుక్

వి. కె. బావా అక్టోబరు 13వ తేదీన "బ్యూరో ఆఫ్ పబ్లిక్ ఒపీనియన్" సమావేశంలో ప్రసంగిస్తూ, జంటనగరాల అభివృద్ధి కార్యక్రమంలో పాత పట్టణ ప్రాంతాల (పురానీ శహర్) అభివృద్ధికి ప్రాధాన్యమిస్తారనడం ఎంతో బాగుంది. పాత పట్టణం ప్రాంతాల్లో తిరుగుతుంటే, ఏ భావల్పూర్ గల్లీలలోనో, ముల్తాన్ సందుల్లోనో తిరుగుతున్నట్టు ఉంటుంది. ఆ సందులను వెడల్పు చేయడం, కనీసం రెండు బండ్లు సరసగా వెళ్ళేటట్లు చేయటం, సందులను చప్టావో, సిమెంటో చేయడం, కూలిపోనున్న అతి పురాతన భవనాలకు పరిహారమిచ్చి దురుస్తు చేయడం అవసరం.

స్థానం వారి స్థానం

ప్రముఖ పత్రికా రచయిత, విశేషించి 'నటన' సంపాదకులు శ్రీరామాచారి రచించిన 'స్థానం వారిస్థానం" అనే గ్రంథాన్ని సెప్టెంబర్ 23 న కళాభవన్‌లో శ్రీ జి. చంద్రశేఖరం స్వీకరించినప్పుడు తలపండిన ఎవరికైనా దాదాపు అర్థ శతాబ్దిపాటు స్త్రీ పాత్రలతో ఆంధ్ర పనిని ఉర్రూతలూపిన స్థానం నరసింహారావు నటన నైపుణ్యం జ్ఞాపకం వచ్చి ఒడలు పులకరించి వుంటుంది. ఈ గ్రంథ స్వీకార మహోత్సవానికి అధ్యక్షత వహించిన శ్రీ కె. వి. గోపాలస్వామి, శ్రీయుతులు వందూరి విఠల్, వి. సత్యనారాయణ స్థానం వారితో తమకు గలిగిన పరిచయాన్ని గురించి, గ్రంథకర్త విశేషానుభవంతో రచన సాగించిన తీరును గురించి ప్రసంగించారు. స్థానం జన్మదినోత్సవ సందర్భంగా ఈ అంకితోత్సవం జరిగింది.

శ్రీ ఎం. ఆర్ అప్పారావు షష్టి పూర్తి

ప్రముఖ ప్రజా సేవకులు, సాహిత్య పోషకులు, సహృదయులు, ఆంధ్ర విశ్వవిద్యాలయం కులపతి శ్రీ ఎం. ఆర్. అప్పారావు షష్ట్యబ్ద పూర్తి సందర్భంగా అక్టోబర్ 13వ తేదీన సంగీత నాటక అకాడమీ కళాభవన్‌లో జరిపిన సన్మాన సభ ఎంతో ముచ్చటగా జరిగింది. పలువురు శ్రీ అప్పారావు బహుముఖ వ్యక్తిత్వాన్ని వివరించారు. అకాడమీ ఉపాధ్యక్షులు శ్రీ మామిడిపూడి ఆనందం ప్రసంగిస్తూ "అప్పారావుగారు వహా నాయనగారికి శిష్యులు గనుక చిన్ననాటి నుంచి పరిచితులు. నాటక రంగంలో ఎంతో కృషి చేశారు. నాటక కళాపరిషత్తు ప్రారంభం నుంచి పరిషత్తుకు సేవ చేస్తున్నారు" అన్నారు. అకాడమీ ఉపాధ్యక్షులు శ్రీ కోట పున్నయ్య "అప్పారావుగారు విద్య, విజ్ఞానం, సహృదయం — మూడు ముప్పేటగా కలిగిన వ్యక్తి. రాజవంశంలో జన్మించిన సామాన్యులలో సామాన్యులు" — అన్నారు. రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ నర్సారెడ్డి, శ్రీ నటన రామాచారి, శ్రీ ంబూరి దుర్వాసమహర్షి, డాక్టర్ పి. ... ఆర్. అప్పారావు, శ్రీమతి బి. కస్తూరిబాయి శ్రీ అప్పారావు బహుముఖ వ్యక్తిత్వం గురించి చెప్పారు. శ్రీ బోయి భీమన్నపద్యసుమమాలిక సమర్పించారు. "ఇంతటి పలుకుబడి, శరీర సౌష్టవం, నటనచాతురి ఉన్న అప్పారావుగారు సినిమాల్లో చేరకపోవడం చంద్రునిలో కళంకం వంటిది" అని చమత్కరించారు శ్రీ పేకేటి శివరాం. శ్రీ అప్పారావు సమాధానం చెబుతూ "నాకు షష్టిపూర్త్యుత్సవాలు, సన్మానాలు ఇష్టం లేవు. కాని, ఈ సాకుతో పలువురు పాత మిత్రులను, అభిమానులను కలుసుకొనవచ్చునే ఆశతో ఈ సన్మాన సభకు అంగీకరించను" అన్నారు. శ్రీ గరిమెళ్ల రామమూర్తి శుభ సందేశాలు వినిపించారు. సంయుక్త — కార్యదర్శి శ్రీ బి. కృష్ణంరాజు ధన్యవాదాలతో షష్టిపూర్త్యుత్సవం సమాప్తమయింది.

ఉపశ్రుతి

ప్రభుత్వోద్యోగి : ఏడు కొండలవాడా, నన్ను అవినీతి కారణంగా కంపల్సరీ రిటైర్‌మెంట్ చేయించుగాని, అసమర్థత కారణంగా రిటైర్ చేయించవద్దు. మొదటి కారణంతోనైనే ఏ పుణ్యాత్ముడయినా నౌకరీ ఇస్తాడు. .."

—తిరుమల రామచంద్ర



ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

పి. ఆర్. ఆర్. — విజయవాడ

ఆకాశానికి నిచ్చెనలున్నాయిగాని మెట్లులేవు అంటే అర్థం ఏమిటో?

మనుషులనే మెట్లుగా వాడి మానవుడుఎలాగా పైకెగబాకే స్వార్థ పరుడనికాబోలు!

కె. ఎల్. న్యూఢిల్లీ —

మీతో నాలుగు రోజులు గడిపి, మీ ప్రతి కదలికా గమనించి ఆచరణలో పెట్టాలని వుంది. ఆశ ఎక్కువ అంటారా?

కాదు నిరాశ ఎదురవుతుందేమో. నేను కుబుసం విడిచిన పాములా పడివుంటాను. అప్పుడే మనిషిని మింగిన కొండచిలువలా కదల్లేను. ఇంతకన్నూ చూసి ఏం నేర్చుకుంటావు చిట్టితల్లీ!!

ప్రమద్వర — వాల్తేరు

సంకుచితత్వం అందరిలోనూ విశాలంగాఎందుకు పరచుకు పోతూంది?

భవిష్యత్తు మీద నమ్మకం లేని మనస్సు ఆత్మరక్షణ కోసం సంకుచితం అయిపోతుంది.

ఎస్. — హైదరాబాదు

మధురమైన తీయని వూహలతో ఎన్నో రాత్రులు నిరీక్షించిన ఒక కన్నెపిల్ల జీవితంలో మొదటి రాత్రి కోర్కెలు తీరవలసిన సమయంలో తన భర్త పరమమూర్ఖుడని తెలుసుకున్నప్పుడు ఏం చెయ్య వలసి ఉంటుంది?

మొదటిరాత్రి కన్నెపిల్ల కంటిపొరలు తొలగి పోయేరాత్రి. పెళ్ళిఅంటే, సంసారం అంటే ఇదీ అని తెలుసుకునే రాత్రి. కాని డ్యూయెట్లు, చెట్టాపట్టాలు, మహాదేవన్ సంగీతం, బాపూ దర్శకత్వం—వాణిశ్రీ నటనాచాతుర్యం, నాగేశ్వరరావు లాలింపులు కాదని తెలియ చెప్పవలసిన బాధ్యత ఆ తల్లి గారిది. ప్రేమ మగవాడికి ఫిజికల్. ఆడదానికి మెంటల్. ఈ రెంటికి సమన్వయం కుదుర్చుకునేదే మొదటిరాత్రి.

టి. ఆర్. టి. — కాకినాడ

... ... ఎందుకూ ఎవరికీ పనికిరాని ప్రశ్నలు చాలా చీప్‌గా జవాబు చెప్తారు. పత్రిక పదిమంది చదువు కునేది........

నా స్నేహితుడొకడు ప్రశ్నావళి చింపేసిపత్రిక ఇంట్లోకి తెస్తాడు: "ఆడకూతుళ్ళు ఐరి తెలిసి పోతారని భయం ట! 'నీ ఆడ కూతుళ్ళకి క్లాసేజీలో స్నేహితురాళ్ళు లేరా?'అని అడిగాను! అలా వుంది మీ సుదీర్ఘమైన లేఖ. అందరికీ అన్నీ పనికొచ్చేవంటూ—ఏమీ వుండవు టాగూరుగారూ' మీ ఉత్తమాభిరుచిని నేను శంకించడం లేదుగాని, ఏదీ ఎవరినీ బలవంతంగా చదివించలేమని—నాకు తెలుసు. మీకూ తెలుసా?! జనానీకం తరఫున వకాల్తా పుచ్చుకోకండి. పాఠకులంతా నోరున్న వాళ్ళే.

పి. పి. ఆర్. — హైదరాబాదు

మీరిచ్చే జవాబులు చదువుతూ వుంటాను. నా జీవితమే ఒక ప్రశ్న అయింది. దానికి మీరు జవాబు చెప్తారా?

జీవితం ప్రశ్న అయితే బ్రతికేయడమే జవాబు.

వి. ఆర్. ఎస్. కామారెడ్డి

పశువుగా వని మనిషిగా— పతి తన్ను జూపిన వేళ చీపురు

కట్ట పుచ్చుకు— కొట్టు యువతికి పాపలేశము సోకబోదట.

కె. రా. గారూ. నాకవిత్వం ఎలా వుందంటారు?

హో లమ్మో! హో యబ్బో! నీ జిమ్మడ, నీ సిగ తరగ! అంటూ వస్తున్న సినిమా పాటల కంటే చాలా కవిత్వంలాగే వుంది తమ్ముడూ— ఎటొచ్చి పచ్చి సంప్రదాయకందం లాగా 'చూపిన వేళ చీపురు ఏమిటి?' (క్షమించాలి. నాకు ఛందస్సు రాదు నాల్గు లైనుల పద్యాలు కందాలని లెక్క వేస్తాను)

వి. ఎన్. బి. ఆర్. విశాఖ

మగ వాళ్లను పిచ్చెక్కించే అందమైన ఆడ వాళ్ళను చూస్తే మీ కేమనిపిస్తుంది?

'థాంక్ గాడ్! నేను అలా వుంటే నాకూ బుర్ర లేదనుకునే వారు!! అనుకుని చూసి సంతోషిస్తాను.

బి. హెచ్. మార్కాపురం


మీరు మనసులోనిమాట కచ్చితంగా బయటకు చెప్తారు. అందుకని మీ ప్రశ్నలు కొందరికి నచ్చవు. వాళ్ళు మీకు తల పొగరు, గర్వం అంటూ నిందిస్తారు.

తిట్టదల్చుకున్న వాళ్ళు— ఎలాగైనా తిడతారు చెల్లెలా. అతి వినయంగా చెప్తే నంగనాచి అంటారు. అతి ధైర్యంగా చెప్తే గయ్యాళి అంటారు. అటో ఇటో అనిపించుకోవడం తప్పనప్పుడు— మనకు తోచింది చెప్పడ మొక్కటే పద్ధతి.


ఎమ్. ఎ. సి హెచ్. కాశీబుగ్గ.

ప్రియురాలి ముందు పిల్లిలాగా, భార్య ముందు పులిలాగా ఉండడానికి కారణం ఏమిటి?

భార్య చచ్చినట్టు పడి ఉంటుంది —ప్రియురాలి దయమీద ఆధారపడి ఉంటాడు ప్రియుడు— అదే— అందేది ఏమిక భార్య కాళ్ళు— అందని ఆశను చూపేది కను. ప్రియురాలి కాళ్ళు పట్టాడు మగ వాడు!







ఆఫీసు నుంచి బాగా అలిసిపోయి ఇంటికి వచ్చాడు చలమయ్య. రాగానే గంగాభవాని మర్యాదగా భర్తని, 'ఏమండీ! ప్రొద్దుట నేను చెప్పిన ప్రకారం సరుకులు అన్నీ జాగ్రత్తగా తెచ్చారా ?' అని అడిగింది. చలమయ్య తెల్లమొహం వేసాడు. మర్నాడు పండుగ — అందుకని కావల్సిన వస్తువులన్నీ జాబితావేసి ఇచ్చింది, ఆమె. డబ్బులుకూడ ఇచ్చింది. చలమయ్య ఆ సంగతే మరిచిపోయాడు. ఆఫీసులో మిత్రుడు ముకుందయ్య 'ప్రాణంమీదికి వచ్చింది. తప్పదురా బాబూ' అని జేబులో చెయ్యేసి ఆ డబ్బులు కాస్త అప్పగా అని లాగేసుకున్నాడు. అసలు సంగతి మర్చిపోయిన చలమయ్య గంగిగోవులా తల వూపాడప్పుడు.

చెంబు



గంగాభవానిది పెద్ద నోరు. దానికి తిరుగు లేదు. అసలే పండగపనుల వలన ఆమె అలసటగా, చిరాకుగా వుంది. అందుకె ఆమె విరుచుకుని చలమయ్య మీద పడింది.

'మీరు మనుషులేనా ? అది అసలు బుర్రేనా ?' అంది.

'కాదు చెంబు' అన్నాడు బావమరిది పుల్లయ్య. చలమయ్యకే వినపడేటట్టు.

పుల్లయ్యకి, చలమయ్యకి క్షణం పడదు. ఇద్దరూ ఎప్పుడూ చిటపట మంటూ వుంటారు. పుల్లయ్యకి అక్క దగ్గర గారాబం. అందుకె చలమయ్యకి మంట, పుల్లయ్యంటె. పైగా తన బామ్మరిదే తనని చెంబు అని పిలవటం అతనికి సహించరానిదయింది. అందుకు మరొక ప్రబలమయిన కారణమూ వుంది. అందులో మిళితమైన బాధయొక్క గాథా వుంది.

ఎలిమెంటరీస్కూల్లో, హైస్కూల్లో కాలేజీలో కూడ చలమయ్యకి చెంబు అన్న పొర్థకనామం చలామణి అయింది. చిన్నప్పుడు— ఎలిమెంటరీస్కూల్లో టీచరు బెంచీ ఎక్కించీ తిరిగ్గా తొడపాశం పెట్టటం మొదలుపెట్టగానే అది భరించలేక చలమయ్య ఆయన చేతిని కొరికేడు. ఆ కసి కొద్దీ ఆయన చలమయ్యని వంగదీసి గుద్ది గుద్ది, "చెంబు వెధవా" బయటికి ఫో' అని తరిమి కొట్టాడు.

అప్పట్నుంచి, చలమయ్యంటె గిట్టని వాళ్లు, 'చెంబు' 'చెంబుగాడు' అంటం సాగించారు. ఒకొకళ్లని చూస్తె అకారణంగానే మొత్తబుద్దేస్తుందిట. అందుకు హేతువేమీ వుండదు. అది అంతే. ఆ రకంగా చలమయ్యని చూసి ప్రతివాడు ఇష్టమయిరెక్కుగా చెంబుగాడు అని హింసించటం సాగించారు. విని విని బాధ పడి పడి చెంబు అంటే ఎలర్జీ పట్టుకుంది చలమయ్యకి. పడి పడి ఆ బాధకి అలవాటూ పడ్డాడు.

ఆఫీసలో చలమయ్యకి శత్రువుగా అనుకుంటున్న ఆనందయ్య ఒక సిద్ధాంతమున్నా ప్రతిపాదించాడు, 'చెంబు అడుగు భాగపు పరిమాణము స్వల్పము. అందువలన దానికి స్థిరత్వం తక్కువ. అట్లాగే మన చలమయ్య బుర్రకూడ చెంబు వంటిదే - ఆలోచనతక్కువ ఆవేశం ఎక్కువ. అంతలోనే కోపం. అందుకే వాడు చెంబుగాడు.' ఆ మాట చలమయ్య దాకా వచ్చింది. కత్తితో కోసినట్టు బాధ పడ్డాడు చలమయ్య. అయినా అనదల్చుకున్న వాళ్లు అంటం మానలేదు. ఒకసారి ఆఫీసులో బక్క భీమయ్య కూడా అలాగె అంటువుంటే కోపంతో చలమయ్య వాడిమీద కలబడ్డాడు. ఇద్దరూ కొట్టుకుంటె మిగతావాళ్లు విడదీశారు. భీమయ్య రోషంతో నానా మాటలు అన్నాడు చలమయ్యని. 'అమ్మ చెంబుగా. కొట్టటాన్కికూడా తయారైనావా? ఉండు నీపని చెపుతా.' అంటు నోరు మరింత పెద్దది చేశాడు. చలమయ్య దిక్కచచ్చిపోయాడు. అతని నోరు పెగలలేదు. అవమానంతో తల దించుకున్నాడు. అదే అతని లోపం. అందుకే

అందరూ లోకువ కట్టే ది. ఆ సంగతి చల మయ్యకీ తెలుసు

గంగాభవాని గొణుగుతూనే వుంది. చదువులు చదువుతూనే వుంది అంతా చూస్తూ వింటూ పుల్లయ్య ఆనందిస్తున్నాడు. చిన్నప్పుడు పుల్లయ్యని – అల్లరి పన్లు చేస్తున్నాడని, బళ్ళోకి వెళ్ళటంలేదని చలమయ్య వాయించేవాడు. అది మనసులో పెట్టుకొని కోపం పెంచుకున్నాడు పుల్లయ్య పెద్దవాడనయినాలేదు పుల్లయ్య అంతే

వున్నకొద్దీ వుధృతం అవుతుంది, భార్య ధోరణి ఆ సంగతి చలమయ్యకి తెల్సు. అందుకే చల్లగా దొడ్లోకి జారుకుని, అంగవస్త్రం చుట్టుకొని, గంగాభవాని యల్పీ రికార్డుని శ్రవణ కఠోరమైనా, శ్రవణ పేయంగా భావించి స్నానానికి వుపక్రమించాడు చల్లనినీళ్ళు ఒంటిమీదపడి, 'దీన్ని పగలగొయ్య. ఎంత హాయిగా వుంది! ఎంత సుఖంగా వుంది!! ఎవడు ఎన్ని మాటలు అనుకుంటే ఏం? మనకి లెక్కేంటి? ఇంత ఆనందం మళ్ళా దొర్కుతుందో లేదో అని స్నానానందంలో మునిగిపోయాడు చలమయ్య. అలా ఒక అరగంట జలకాలాడి ఒళ్ళు తుడుచుకుంటు వుండగా 'ఠంగు' మని మోతా, ఆ వెంటనే 'బరబరా' విన్పడి చూస్తే, తొట్టి అంచుమీద పెట్టిన చెంబు జారి కిందపడి దొర్లుకుంటూ పోయింది. చలమయ్యకి కోపం వువ్వెత్తున వచ్చింది. దాన్ని ఆపుకోలేక పోయాడు

'గో టు హెల్. యూ బ్లడీ ఫెలో. రాస్కెల్, డాంఫూల్' అంటు నోటికి వచ్చినట్టు కసిదీరా ఆ చెంబుని తిట్టేడు. తిట్టి తిట్టి అలసిపోయి ఇంట్లోకి వెళ్ళి బట్టలు మార్చుకుంటుండగానే పుల్లయ్య అంతలోనే ఆ సొట్టపోయిన చెంబుని తీసికెళ్ళి అక్కాయికి చూపించి అందుకుగల కారణాన్ని వివరించాడు

పుండుమీద కారం రాచినట్టయింది, గంగాభవానికి. 'ఇదుగో. ఇట్టారండి' అంటు పెద్ద కేక. నానా గొడవ చేసింది. జాడించి వుతికి ఆరేసినంతపని చేసింది.

'ఇదిగో, నాకేం తెలీదు. రేపు మా బాబాయినీ, పిన్నినీ భోజనానికి పిలిచాను ఆయనసలే ఆఫీసరు రేపటికి ఆ చెంబుని తెల్లగా తోమి వుంచాలనుకున్నాను వెంటనే దాన్ని తీసుకెళ్ళి బాగుచేయించుకొని రండి. బజార్లో తల తాకట్టు పెట్టైనా ఇప్పుడే ఆ సరుకులూ తెండి అంతే.' అంటు శాసించింది.


ఖర్మరా బాబూ అనుకున్నా తప్పదనుకుని, ఆ చెంబుని సంచిలో పెట్టుకొని, బజార్న పడ్డాడు చలమయ్య సెంటర్లో కిళ్ళీకొట్టు కనపడగానే సిగరెట్ తాగాలని నాలిక పీకింది. జేబులోని అర్ధరూపాయి చిల్లరా చెంబు సొట్టలు తీయించినందుకు ఖర్చయింది, అంతక్రితమే. జేబులు కాళీ అయాయి. ముకుందయ్యగాడు, ఇంట్లోలేడు. అప్పు అడుగుదామనుకున్న మిత్రుల యిళ్ళన్నీ తిరిగాడు, చలమయ్య. అందరు మొండిచెయ్యి చూపించారు. 'సారీ బ్రదర్' అన్నారు.

కాళ్ళు నొప్పులు పుట్టున్నాయి నోరు ఆర్చుకపోతువుంది. కాఫీ, సిగరెట్టు తాగాలని వున్నా డబ్బుల్లేవు. ఏడుపు వచ్చింది. యేం చెయ్యటాన్కి తోచలేదు. వట్టి చేతులతో యింటికి వెళ్తే గొడవ తప్పదు. గంగాభవాని రభసచేస్తుంది. దాని నోరు మంచిది కాదు. ఆ పుల్లయ్యగాడు నవ్వుతాడు. వాడు చిన్నప్పట్నించి తన ఇంట్లోనె పెరిగాడు అటువంటి వాడికీ తను లోకువె. ప్రపంచమే అంత. ఎదుటివాడి బాధలో ఆనందం కోసం వెతుకుతుంది !

ఒకసారి లోకువయితె అందరూ అదే అలుసుగా తీసుకుంటారు. తను ఎవర్నీ గట్టిగా ఏమీ అనలేడు. సర్దుకుపోవాలనుకుంటాడు. అది తన బలహీనతే. ఆ మెతకదనం లోపమే. ఎవర్నీ ఏమీ అంటానికి లేదు. అది ముమ్మాటికి తన తప్పే కరనదల్చుకోక పోయినా బుసయినా కొట్టలేని పాము నలుగురి చేతి రాళ్ల దెబ్బలకీ గురవుతూంది !

అందుకే తనని తను తిట్టుకుంటాడు చలమయ్య. కసిదీరా తిట్టుకుంటాడు. 'గోటు హెల్. యూ బ్లడీ ఫెలో. రా స్కెల్. డాంఫూల్.' అని తిట్టాడు బిగ్గరగా చలమయ్య. సంచిలోని చెంబు అటు ఇటు కదిలింది, కులుకుగా.

'ఒరేయి !' అన్న పిలుపుకి వెనక్కి తిరిగాడు చలమయ్య చేతిలో బరువైన సంచీతో ముకుందయ్య, దగ్గరికి వచ్చాడు. 'ఏంట్రా?'' అన్నాడు చలమయ్య 'సంగతేగదా! సరుకులు. అవునూ నువ్వెవర్ని తిడుతున్నావేంటి?' అన్నాడు ముకుందయ్య, విలాసంగా. 'నా బొంద' అని నవ్వుకున్నాడు చలమయ్య.



'సర్లె నేవస్తా. బరువుగా వుంది.' అంటు జారుకున్నాడు ముకుందయ్య. తన దగ్గర లాక్కున్న డబ్బుతోనె ముకుందయ్య అవన్నీ కొన్నాడనిపించింది. ముకుందయ్యగాడి దగ్గర ఆ సంచీ లాక్కుంటె తన సమస్య కొంత పరిష్కారమవచ్చునీ అనిపించింది. కాని అందుకు నోరు కావాలి. నటన వుండాలి. దబాయింపూ అవసరం. అంతలోనే ముకుందయ్య నడ్డి వూపుకుంటు వెళ్ళిపోయాడు — వెళ్ళిపోయాడు.

'డాంఫూల్ — రాస్కెల్' అంటు నోటికొచ్చినట్టు తిట్టాడు, చలమయ్య.

'ఎవర్ని బావగారు? అంతగా తిట్టున్నారు?'' అని అడిగాడు సి. ఐ. డీ. లా అనుసరించి వచ్చిన పుల్లయ్య. 'ఎవర్నంటె వూరుకుంటార్రా, ఈ రోజుల్లో? నన్ను నేనే తిట్టుకుంటున్నాను!' అన్నాడు చలమయ్య కసిగా. నిజానికి అది వాస్తవం కూడా.

పుల్లయ్య పక పక నవ్వాడు ఆనందంగా.

అంతకంటే బిగ్గరగా డొక్కలు ఎగిరి పడేలా నవ్వాడు చలమయ్య అది చూసిన పుల్లయ్య వెల్లమొహం వేసాడు.

అంతలో ఆగక, తన లోపలున్న 'చలమయ్యగాడి'కి కసితీరా ఇంకా తిట్లు వడ్డించి మనసు తేలికైన చలమయ్య వుషారుగా బజార్న పడ్డాడు. సంచిలో వున్న చెంబు అటు ఇటు కదిలింది ఆ వూపుకి !


సీరియల్

గెలుపు నాదే!

బొడ్డువెర్ల గౌరీదేవి

(గత సంచిక తరువాయి)

అయితే తరచూ అతనికోసం ఫోన్ కాల్స్ వస్తూండేవి. ఎక్కువగా హాల్లో కూర్చునె అలవాటున్న నేనే ఫోన్ తీయవలసి వచ్చేది. అవతల్నుండి, 'మే ఐ స్పీక్ విత్ మిస్టర్ రవి చందర్ ?' అంటూ మాల కంఠం వినిపించి నప్పుడల్లా నాకు తెలీకుండానే ఉలిక్కిపడేదాన్ని. రవి మాత్రం ఏ పన్లో ఉన్నా మాల ఫోన్ చేసిందని వినగానే ఫోన్ దగ్గర హాజరయేవాడు.



"అంతలా పరిగెత్తుకు రానవసరంలేదులే. ఒక్క నిమిషం ఫోను పట్టుకు నిల్చుంటే ఆవిడగారేం కందిపోదు." రవి తొందరచూసి చిరాగ్గా అనేది నీరజ. సహజమే మరి! తనని చేసుకోబోయే వ్యక్తి మరో ఆడపిల్లతో చనువుగా ఉండటం ఏ స్త్రీ మాత్రం హర్షిస్తుంది ?

"అబ్బబ్బ నీరజా! ప్రతి చిన్న విషయంలోనూ జోక్యం చేసుకోకు." అంటూ విసుక్కునేవాడు రవి.

ఆలోచిస్తూనే పోస్ట్ చేసి ఇంటికి వచ్చాను.

కాంపౌండులో రవీ, నీరజా ఎదురుపడ్డారు.

"ఎక్కడికెళ్ళావు సుజాతా! ఇందాకట్నుండీ నీరజ నువ్వింత బాగా ఆడతావ్, అంత బాగా ఆడతావంటూ పొగుడుతూంటే నీతో షటిల్ ఆడదామని ఎదురు చూస్తున్నాను." అన్నాడు రవి నవ్వుతూ.

"మీ రాడతారా ?" ఆశ్చర్యంగా అన్నాను.

అతను కళ్ళు చికిలించి "ఎప్పుడూ ఆడను. ఇప్పుడే ఆడబోతున్నాను. ఎలా ఆడానో నువ్వే చెప్పాలి" అంటూ బాట్ అందుకున్నాడు.

"సుజాత నీకంటే బాగా ఆడిందని మళ్లీ ఉడుక్కోకు." నవ్వుతూ అంది నీరజ.

ఇద్దరం ఆట మొదలుపెట్టాం. నిజానికి చాలా చక్కగా ఆడాడు రవి. పదినిమిషాల పాటూ ఆగకుండా ముందుకీ, వెనక్కీ పరిగెత్తి ఆడేసరికి, అలిసిపోయి నీరజ పక్కనే కూలబడ్డాను.

"అయిపోయిందా అమ్మగారి పని ?" రవి నవ్వుతూ అక్కడే ఉన్న సిమెంటు సోఫాలో కూర్చున్నాడు.

కాసేపు మామధ్య నిశ్శబ్దం తాండవించింది. సమయం దొరికిందే చాలన్నట్లు రవి సిగరెట్ వెలిగించుకున్నాడు. మాకు కొద్ది దూరంలో ఉన్న లిల్లీ, జినియా, మందారపూల మొక్కల్ని కాస్సేపటి దాకా తదేకంగా చూస్తున్నదాన్నల్లా,

"ఏమిటంత దీర్ఘంగాఆలోచిస్తున్నావు?" అన్న నీరజ ప్రశ్నతో తేరుకున్నాను.

"ఏంలేదు. ఆ మందార పూలెంత ఎర్రగా ముద్దగా ఉన్నాయో చూడు." అన్నాను అనుకోకుండానే.


గొప్ప సంధానకారి

సర్‌సిల్క్. దృష్టినాకట్టే ఉత్తేజకరమైన ముదురు రంగులలో. చక్కని లేత రంగులలో. సాదా, చారలు మరియు గీతలలో.

సర్‌సిల్క్ నాణ్యమైన గుడ్డలలో మీరు కోరేవన్నీ సమకూర్చే సూటింగులు మరియు షర్టింగులు మీకు చేకూర్చ గలదు. మన్నిక గలవి. మంచి నాగరికతాభిరుచులకు దీటైనవి. వాడకానికి తేలిక. సరిగ్గా సక్రమమైన ధర.







సెల్లింగ్ ఏజంట్లు: ఆంధ్ర ప్రదేశ్: కలకత్తా మర్చంట్స్ & ఏజెంట్స్ (ప్రై) లిమిటెడ్, 11-41-51, కందుల వారి వీధి, విజయవాడ. తెలంగాణ: దుంగ్రా & కో. ఏబిడ్ గట్టి, హైదరాబాదు. కర్ణాటక: మోడరన్ డీలర్స్ (ప్రై) లిమిటెడ్, కెంపెగౌడ రోడ్, బెంగుళూరు. **తమిళనాడు & కేరళ**: హిందుస్థాన్ డీలర్స్ లిమిటెడ్, 4, స్ప్రింగర్ స్ట్రీట్, మద్రాసు.

వదులైన బూట్ లేస్‌ని గట్టిగా బిగించుకుంటున్న రవి తలెత్తి ఫక్కున నవ్వాడు. "బావుంది ముద్ద మందారాలు ముద్దగా కాక మరెలా ఉంటాయి? ఇలాటి వర్ణనలే కథల్లోనూ పెట్టి ఉంటావు అందుకే పత్రిక వాళ్ళు బేజారెత్తిపోయి వాటిని తిరగ్గొట్టుంటారు" అన్నాడు నవ్వుతూనే.

"పోతే పోయింది, అవి ప్రచురింప బడక పోయినందువల్ల నాకేం నష్టంలేదు." బింకంగా అన్నాను.

"ఎందుకు లేదు? పేపర్లకే బోల్డు ఖర్చు"

"అంత జాలి ఉన్నవాళ్ళయితే ఓ ప్రెస్ పెట్టి నాలాటి రచయితల కథలు ప్రచురించ కూడదూ." వొళ్ళు మండి అన్నాను

"అరె! చూసావా! ఇంతదాకా ఇంత బ్రైట్ ఐడియా నాకు రానేలేదు నిజమే ఆ పని చేస్తాను ఇంతకీ పుస్తకం పేరేం పెడదాం? 'తిరిగొచ్చిన కథలు' అని పెడితే ...?!" అతను కీగంట చూస్తూ నవ్వాపు కోటానికి మునిపళ్ళతో పెదవి కొరుక్కుంటూ అవస్థ పడుతూంటే తిక్కరేగినా ఊరుకోక తప్పలేదు. మనం ఉడుక్కుంటే ఎదుటి వాళ్ళకి మరింత లోకువయిపోమూ!

కానీ రవి ఊరుకోలేదు. "నేను ప్రెస్ పెట్టి నీ కథలు ప్రచురించాలంటే నీ స్టాండర్డ్ ఎంతో తెలియద్దూ! పోనీ ఓ మంచి ప్రేమకథ తెచ్చి చదివి వినిపించ కూడదూ! అవంటే నాకు చాలా ఇష్టం." అన్నాడు కవ్విస్తున్నట్టు.

"మీ ఇష్టం మాటెలా ఉన్నా నా కథలు

> *జరిగినకథ 2:* తండ్రి చిన్ననాటి స్నేహితుడైన మాధవరావుగారి ఆఫీసులో ఉద్యోగం సంపాదిస్తుంది సుజాత కొడుకు రవికి మేనకోడలు నీరజతో పెళ్లి చేయాలనుకుంటారు మాధవరావుగారు. రవి మాలల పరిచయం నీరజకు ఇష్టం వుండదు.

గెలుపు నాదే

వినిపించటం నా కిష్టంలేదు." కోపంగా లేవబోతున్న దాన్నల్లా రాజయ్య నిమ్మరసం తెచ్చివ్వటంతో ఆగిపోయి గ్లాసు నోటిదగ్గర పెట్టుకోబోయాను.

"ఆగాగు. ఆడిన వెంటనే నీళ్ళు తాగటం మంచిది కాదు. మరో రెండు నిమిషాలాగి తాగు." వారించాడు రవి.

పెదవుల మీదికి నవ్వు తెచ్చుకుంటూ "మీకు ఆరోగ్య సూత్రాలు బాగా తెలుసులా వుందే!" అన్నానతనివంక చూస్తూ.

ఆ రవంటే ఏమనుకున్నావు మరి?" కాస్త ఠీవిగా షర్ట్ స్లీవ్ కొద్దిగా పైకి మడుస్తూ అన్నాడతను.

"అన్నీ తెలిసినవారు కాస్త ఆ సిగరెట్ల సంఖ్య ఎందుకు తగ్గించుకోకూడదు?" నాకు తెలీకుండానే అనేశాను.

"బాగా అడిగావు" సంతోషం వ్యక్తం చేసింది నీరజ నా మాటలకి షర్ట్ పై గుండీ వదులు చేసుకుంటున్న రవి ఉలిక్కి పడ్డాడు. 'నా అంతటి వాణ్ణి అంత సూటిగా అడగటానికి నీకెంత ధైర్యం?' అన్న భావం అతని కళ్ళల్లో కనిపించింది. నిర్లక్ష్యంగా పెదవి విరుస్తూ "మీ ఆడవాళ్ళు మా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకి అడ్డు రావాలనుకుంటారెందుకో నా కర్థం కాదు కాస్త చనువిస్తే చాలు నెత్తినెక్కి కూర్చుని నీతి బోధలు ప్రారంభిస్తారు. అసలయినా మీ యిద్దరితో మాట్లాడటం నాదే బుద్ధి తక్కువ. ఛ! ఛ!" విసుగ్గా నా వంక మింగేసేలా చూస్తూ, గటగటా నిమ్మరసం తాగేసి చకచకా అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు.

నా మనస్సు చివుక్కుమన్నది. 'అనవసరంగా నోరు జారి అతన్ని బాధపెట్టానేమో! అయినా అతనిష్టం అతనిది సిగరెట్లే కాలుస్తాడో, త్రాగుడే త్రాగుతాడో! వద్దని చెప్పటానికి నేనెవర్ని? తొందరపడ్డానేమో!'

అదే అన్నాను నీరజతో.

"మరేం ఫరవాలేదులే. రవిబావ కోపం మంచు లాంటిది. రేపీపాటికి కరిగిపోతుంది. నువ్వే చూస్తావుగా!" అనేసింది తను నవ్వి.

మర్నాడంతా రవిని చూడగానే బెరుకుగా తప్పుకుంటున్న నేను, అతను "ఏం సుజాతా! అలా వున్నావేం? వొంట్లో ఏం బాగాలేదా?!" అంటూ స్వచ్ఛంగా నవ్వుతూ పలకరించడంతో తేలికగా ఫీలయ్యాను 'పాపం! బాధ్యతలు తెలుసుకోలేక పోతున్నాడు కానీ అతన్లోకూడా మంచితనం లేకపోలేదు.' అనుకోకుండా ఉండలేకపోయాను.


*　　*　　*


సెప్టెంబరు 25, 1974 బుధవారం.

రోజులు గడుస్తున్నకొద్దీ నాకో విషయం స్పష్టమైపోయింది. నీరజకి, రవికీ మధ్య చుగడ్డి వేస్తే భగ్గుమంటుంది, అందుకు ముఖ్య కారణం మాలే కనీసం రోజుకి ఒక్కసారైనా మాల విషయంలో వాళ్ళిద్దరూ ఘర్షణ పడకుండా వుండటం నేనుచూడలేదు.

ఒకరోజు దార్లో మాల కనిపిస్తే ఆమె రవితో అంత ఫ్రీగా ఉండటం తనకిష్టం లేదనీ, పెళ్లి చేసుకొనే ఉద్దేశ్యం ఆమెకి ఉంటే వెంటనే ఆ సంగతి అతనితో ప్రస్తావించమనీ ఖచ్చితంగా చెప్పేసిందిట నీరజ. మాల మరి రవితో ఏం చెప్పిందో కానీ తన విషయంలో జోక్యం చేసుకోవద్దని నీరజమీద కేకలేశాడు రవి. ఆ రోజు పెద్ద రాద్ధాంతం జరిగింది.

మరోసారి అంతే.




మీ పసిపాప
గట్టిపళ్ళు, పటిష్టమైన
ఎముకల కోసం
మీరు కాల్షియం-శాండోజ్ తీసుకోండి
పసిపాప పెరుగుదలకు తల్లే ఆధారం. కేవలం కాల్షియం మాత్రమే పసిపాప యొక్క ఎదిగే పళ్లు, ఎముకలను వృద్ధి చెయ్యగలదు. మీ పసిపాపకు కావలసిన కీలకమైన పాళ్ళలో కాల్షియం ఇవ్వటం కోసం మీరు తప్పని సరిగా 3-4 కాల్షియం శాండోజ్ బిళ్ళలను రోజుకు 3 సార్లు చొప్పున చప్పరించాలి. కమ్మని, రాస్‌బెరీ రుచి కలిగిన కాల్షియం-శాండోజ్ విటమిన్లు సి, డి మరియు బి12తో పుష్టివంతం చేయబడింది.
శాండోజ్‌ను విశ్వసించండి—వారు ప్రపంచంలో శుద్ధమైన కాల్షియం తయారీలో ముందంజ వేసారు.
కాల్షియం-శాండోజ్®
ప్రతి రోజు ప్రతివారికి
SANDOZ
పాలిచ్చే తల్లికి మిగతావారి కన్న 3 రెట్లు ఎక్కువగా కాల్షియం అవసరం మీకు అవసరమైనంతగా లభిస్తోందా?

dCP/CS/8d Tel.

గెలుపు నాదే


ఆదివారం కావటాన ఇంట్లోనే వున్నాం అందరం. ఏంతోచక రాజయ్యచేత గోడలన్నీ శుభ్రంగా దులిపిస్తున్నాను. డ్రాయింగ్‌రూమ్ ప్రక్కనే మరో చిన్నగదిఉంది. ఎప్పుడూగడియ వేసుండటంవల్ల లోపల ఏ వస్తువులున్నాయో తెలీదు నాకు. గడియ తీసి లోపలికెళ్ళి చూసిన నా కళ్ళు చెదిరిపోయాయి. ఓ మూల మంచి మంచి ఇంగ్లీషు నవలలూ, బెంగాలీకథల పుస్తకాలూ కుప్పలు కుప్పలుగా పడివున్నాయి. అన్నిటిమీదా బూజూ, దుమ్మూ పేరుకుపోయాయి. వాటికి ప్రక్కగా పెద్ద పెద్ద వెండి కప్పులూ, బంగారు పూతగల కప్పులూ చెల్లాచెదరుగా పడి ఉన్నాయి. అవన్నీ రవికి స్కూల్లోనూ, కాలేజీలోనూ వచ్చిన బహుమతులని గ్రహించటానికి నా కాట్టే సేపు పట్టలేదు. వాటిని చక్కగా ఏ గాజు బీర్వాలోనో అందంగా అమర్చుకోవలసింది పోయి ఇలా నిర్లక్ష్యంగా పడేసుకున్న రవిని ఏమనుకోవాలో తెలీలేదు.

రాజయ్య చేత ఒకొక్క వస్తువే తీయించి, శుభ్రం చేయించి గదిలో చక్కగా అమర్చాను. నవలల్ని చూస్తే నా ప్రాణం లేచొచ్చింది. ఏ లైబ్రరీలోనూ అన్ని మంచి పుస్తకాలుండవేమో! 'ఇక్కడున్నన్ని రోజులూ చదవగలిగినన్ని పుస్తకాలు చదవాలి' అనుకుంటూ అన్ని పుస్తకాలకీ అట్టలువేసి బీరువాల్లో సర్దించాను. ఆ గదిలో నన్ను ఆకర్షించిన మరో వస్తువు పెద్ద చెస్ బోర్డు. ఎప్పుడూ ఐదారు రూపాయల చెస్ బోర్డులు తప్ప చూడని నాకు అది అద్భుతంగా కనిపించింది.

ఇంకా సర్దించటం పూర్తికాకముందే "సుజాతా! ఏమిటింత సేపు? ఇంకా నీ పని పూర్తి కాలేదూ?' అంటూ వచ్చింది నీరజ.

"ఇదుగో అయిపోయింది రాజయ్యా! ఆమిగిలిన బీర్వాల కూడా దులిపెయ్' అంటూ పురమాయించాను నీరజ విసుక్కుంటూ అక్కడే ప్రక్కగ నిల్చుంది.

"ఏమిటో బాబూ! నీకు పని చెయ్యకపోతే తోచదు. నీతో మాట్లాడ్తూ కూర్చోందే నాకు తోచదు." అంది విసుగుతూ.





నాకు నవ్వొచ్చింది. నవ్వుతూ ఏదో అనబోతున్న నేను, "అమ్మగారూ! బీర్వాలో ఇవి దొరికినాయండి." అంటూ రాజయ్య ఏవో కాగితాలు తీసుకురావటంతో ఆగిపోయి వాటిని అందుకున్నాను.

"ఏమిటవి?" అంటూ నా ప్రక్కకి వచ్చి ఓ ఉత్తరం తీసుకుని చదివిన నీరజ ముఖం కోపంతో ఎర్రబడ్డది.

ఇంతలో మెట్లమీద బూట్ల చప్పుడుతో బాటూ "రాజయ్యా!" అంటూ రవి గొంతు వినిపించి ఇద్దరం ఉలిక్కిపడ్డాం.

"రాజయ్యా! కాస్త మంచినీళ్ళు పట్టూరా!" హడావిడిగా వాచీ చూసుకుంటూ వచ్చిన రవి మా ముగ్గుర్నీ ఒకే చోట చూసి ఆగిపోయాడు.

"ఈ గదిలో ఏం చేస్తున్నారు మీరు?" ప్రశ్నార్థకంగా ముగ్గురివంకా మార్చి మార్చి చూసాడు.

"నేనే గది శుభ్రం చేయిస్తున్నాను." నెమ్మదిగా సమాధానం చెప్పాను.

"రాజయ్యా! ఇది నాకు సంబంధించిన గదనీ, నా అనుమతి లేకుండ ఎవరూ లోపలికెళ్ళటం నాకిష్టం లేదనీ ఆ అమ్మాయితో చెప్పలేదా నువ్వు!" తీక్షణంగా రాజయ్యవంక చూసాడు రవి.

వాడు ఏం మాట్లాకుండా భయం భయంగా లోపలికెళ్ళిపోయాడు.

"నువ్వుకూడా అనవసరమైన పెత్తనాలు పైన వేసుకోకు సుజాతా! నా కసలే కోపం

(46వ పేజీ చూడండి)

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0

మీరు పండించే ప్రతి పైరుకు వేయదగిన మంచి రసాయనిక ఎరువు. ఎందుచేత?

అన్ని పైరులకు అవసరమైన ముఖ్య పోషక పదార్థాలు నత్రజని, భాస్వరామ్లములు సమ పాళ్లలో అత్యధికంగా వున్నందు మూలాన!



గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0లో నత్రజని, భాస్వరామ్లము ఎక్కువగా వున్నాయి అంటే 100 కిలోల ఎరువులో మొత్తం 56 కిలోల పోషక పదార్థాలున్నాయి అందుచేత ఎకరా భూమిలో వేయవలసిన గ్రోమోర్ ఎరువుల మోతాదు మామూలు ఎరువులకంటే తక్కువ

గ్రోమోర్ 28-28-0 వరి, గోధుమ, చెఱకు, నూనె గింజలు, చిరు ధాన్యాలు, మిరప, కూరగాయలు మరియు అన్ని పైరులకు వేయుటకు అనువైన, పోషక పదార్థాలు ఎక్కువ నిష్పత్తిలో లభింపజేయు కాంప్లెక్సు ఎరువు ఇంతెందుకు — గ్రోమోర్ 28-28-0 వేసి ప్రతి పైరు నుంచి ఎక్కువ పంట దిగుబడి పొందవచ్చు

దీనిలోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి పైరుకు కావలసిన నత్రజని వృథాపోకుండా పైరు తీసుకుంటుంది భాస్వరామ్లం నీటిలో కరుగుట వలన తొందరగా, తేలికగా మొక్కలు గ్రహించ గలవు ఈ విధంగా ముఖ్యమైన రెండు పోషక పదార్థాలు వృథాకాకుండా సకాలంలో లభించడంతో మీ పైరు ధృఢమైన వ్రేళ్లతో ఏపుగా పెరుగుతుంది

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0 చిన్న చిన్న గుళ్లగా వుంటుంది. అందుచేత పొలం అంతటా సమానంగా చల్లి మంచి ఫలితం పొందవచ్చు





చేనుకు చేవ, రైతుకు రొక్కం — గ్రోమోర్

వ్యవసాయ విషయములలో ఉచిత సలహాలకు, మట్టి పరీక్ష వివరాలకు యీ క్రింది చిరునామాకు వ్రాసి తెలుసుకోండి :

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-500 003

coromandel gromor

సీరియల్

శ్రావణసంధ్య

తెళ్ళూరు నాగేశ్వరరావు

(గత సంచిక తరువాయి)

ఉదయం ఏడుగంటలకు గానీ వర్షించే మేఘాలు అలిసిపోలేదు. కాస్త తెరిపి పడగానే ఆపూట వంటను గురించి శాంతి ఆలోచించసాగింది. కిరాణా కొట్టుకెళ్ళి బియ్యమూ, కూరగాయలూ, కిరసనాయిలూ తెచ్చుకోవాలి. ఇంట్లో ఉల్లిపాయలూ, చింతపండు కూడా అయిపోయినాయ్. ఆ వెచ్చాలన్నింటినీ తెచ్చుకోవడానికి తగిన డబ్బులు ఇంట్లో లేవు. అలాగని ఆపూట వంటచేయకుండా వుండలేదు. అందుచేత బియ్యాన్ని చేబదులుగా పక్కింటి పార్వతమ్మ నుంచి తెచ్చుకోవటానికి నిర్ణయించుకొని, వెళ్ళి అడిగింది. ఆవిడ ఏ గుణాన వుందో, అడగ్గానే దబరాగిన్నెతో యిచ్చింది నోరు కదపకుండా. శాంతికి కొత్తవూపిరి వచ్చినట్లయింది లోకంలో ఎన్నిరకాలైన కష్టాలున్నాయో, అన్ని రకాలుగా ఆదుకోవడానికి ఒక్కొక్కప్పుడు మంచి వాళ్ళు కూడా వుండకపోరు అనుకుంది శాంతి.

"బజారుకెళ్ళి ఓ పదినిముషాల్లో వస్తానండీ!" అంది శాంతి భర్తతో.

"కోళ్ళు వూడగొట్టిన మంచంలా నన్ను ఓ మూలబడేసి ఎన్నిసార్లు బజారుకెడతావ్ ?" అన్నాడు రాంమ్మోహన్ మొహం చిట్లించి.

"ఈపూట వంటకు వెచ్చాలు తేవాలండీ !"

భర్త ఎంత కటువుగా, గుండెలో గాయం పడేంత పదునుగా అన్నప్పటికీ ఆమె బాధతో మెలికలుతిరిగిపోవడంలేదు తిట్లకూ, ఛీత్కారాలకూ, వ్యంగ్యపూరితమైన వ్యాఖ్యానాలకూ ఆమె మనస్సు అలవాటుపడి, రాటుదేలిపోయింది. 'ఆయన స్వభావమే అంత' అన్న ధోరణితో సరిపెట్టుకోసాగింది.

"చీటికీమాటికీ చిల్లరవాళ్ళలా బజారు కెళ్ళకపోతే, ఓ పనిమనిషిని పెట్టుకోరాదూ !"

"ఇక్కడ పనిమనుషులు దొరకడంలేదండీ !"

"రెండ్రూపాయలు ఎక్కువిస్తే వాళ్ళే దొరుకుతారు."

"చూస్తున్నానండీ !"

"చూడు. అన్నిపనులూ నెత్తినేసుకుంటే, నీ ఆరోగ్యంకాస్తా పాడవుతుంది. అప్పుడు గంజినీళ్ళు కాచిపోసేవాళ్ళు కూడా వుండరు. వెళ్ళు. త్వరగా, రా! ... అన్నట్టు సిగిరెట్లు అయిపోయినాయ్. ఓ పెట్టె పట్టుకురా !"

ఆమె గుండె గతుక్కుమన్నది. ఉన్న రెండు రూపాయల చిల్లరలో వెచ్చాలేం తెస్తుంది ? సిగిరెట్టుపెట్టె ఏం తెస్తుంది ? — బరువుగా కదిలింది శాంతి ప్లాస్టిక్‌బుట్ట పట్టుకొని.

దారిద్ర్యమంత నికృష్టమైందీ, అనుక్షణమూ మనస్సునూ, దేహాన్నీ హింసించేదీ లోకంలో మరొకటి లేదేమో ! పుట్టినప్పట్నుంచీ దారిద్ర్యానికి అలవాటు పడితే — అది వేరే విషయంగానీ, జీవితంలో కొంత కాలం ఐశ్వర్యం అనుభవించి, దారిద్ర్యంలోకి దిగజారితే, దాని ఫలితాలనూ క్షణ క్షణమూ ప్రత్యక్షంగా కళ్ల జూడడంకంటె నరకకూపమైన శిక్ష మరోహటి జీవికి ఉండదేమో !... ఇంకా ఆయన పరిస్థితుల్ని ఏమాత్రం అర్థం చేసుకోకుండా వ్యవహరిస్తున్నాడు నెంకు పదో, పదిహేనో ఇచ్చి తాను 'పనిమనిషిని ఎలా పెట్టుకొనేది ?' ఆ విషయం ఆయనకు తెలియదూ ? ఎక్కడికెళ్ళినా తనే చచ్చినట్టు వెళ్లాలి ! రేషన్ సరుకుల కోసం క్యూలో గంటలతరబడి తనే నిలబడాలి. ఏ కాస్త వస్తువును కిరాణా కొట్లోంచి తెచ్చుకోవాలన్నా తనే వెళ్లాలి. రెండు పూటలూ తనే మిల్క్‌బూత్ దగ్గరకు వెళ్ళి, పాలు తెచ్చుకోవాలి. నౌకర్లను పెట్టి చేయించే ఆర్థిక స్తోమత తనకుందా ? అన్నీ తెలిసి కూడా ఇట్లా తనని హింసించడం దేనికి ? తనమీద అంత ద్వేషం, పగ, కోపం, క్రోధం, కసి, విసుగూ దేనికి? ఆయన కర్మకు తాను ఏ విధంగా బాధ్యురాలు ? అనుకొంటూ కిరాణా షాపుకు వెళ్ళింది శాంతి.

అరపెట్టె సిగిరెట్లు కొన్నది. మిగతా డబ్బులతో ఆ పూట కవసరమైన వెచ్చాలూ, కూరగాయలూ కొన్నది.

ఇంటికి వస్తూ వస్తూ అనుకుంది శాంతి;

> ***జరిగిన కథ 3 :*** ప్రేమించి పెళ్లి చేసుకున్న రాంమ్మోహన్, శాంతిల అనురాగ ఫలం సీలిమ. ఎంతో వైభవంగా ఏడవ వెడ్డింగ్ యానివర్సరీ జరుపుకుంటారు. స్కూటర్ ప్రమాదంలో కాలూ, చేయూ పోగొట్టుకుంటాడు రాంమ్మోహన్. ఆర్థిక ఇబ్బందుల్లోకూడా రాంమ్మోహన్ ఆడంబరాలు జరగాలనడం శాంతిని బాధిస్తుంది.

ఏదైనా ఉద్యోగం సంపాదించి, అందులో చేరితేగానీ జీవితానికి ఒక మార్గం దొరకదు. అందుకు వెంటనే ప్రయత్నించడానికి నిర్ణయించుకొంది.

మళ్లీ సన్నగా వర్షం ప్రారంభమైంది.

అయిదు సిగిరెట్లే వున్న పెట్టె తెచ్చి ఇచ్చింది శాంతి, పెట్టె తెరిచి చూశాడు రాంమ్మోహన్.

"ఏం అయిదు సిగిరెట్లే తెచ్చావు ? ఎకానమీ మొదలెట్టావా ?"

మౌనంగా కిందికి చూస్తూ నిలబడింది శాంతి.

రాంమ్మోహన్‌కు విపరీతమైన కోపం వచ్చింది. ఆ సిగిరెట్టుపెట్టెను కిటికీలోంచి విసరి బయటకు వేశాడు. అది రోడ్డుమీద వాన నీళ్ళల్లో పడింది.

"అయ్యో !" అన్నది శాంతి.

" 'అయ్యో !' లేదు, 'కుయ్యో !' లేదు. నీ వెద్దబుద్ధి ఏమిటో నాకు బోధపడింది. నన్ను కంట్రోల్‌లో పెడదామని ఆలోచిస్తున్నావు. నాకున్న ఈ ఒక్క కాలక్షేపాన్నీ తొలిగిస్తే, అక్షరాలా జీవచ్ఛవంలా పడివుంటాను. అంతేనా ?" గొంతు చించుకున్నాడు రాంమ్మోహన్.

ఆయనకేసి నీళ్ళునిండిన కళ్ళతో చూడడం మినహా శాంతి ఏమీ మాట్లాడలేకపోయింది.

భార్య కళ్ళల్లో నీళ్ళు చూసిన రాంమ్మోహన్ మనస్సు నిప్పుసెగ తగిలిన వెన్నలా కరిగిపోయింది. తనెందుకు యింత కఠినంగా, నిర్దయగా, అమానుషంగా ప్రవర్తిస్తున్నాడు ? ఆమెది తప్పేముంది ? తనకు జరిగిన అనర్థానికి ఆమె ఎలా బాధ్యురాలు ? ఛీ—ఛీ తాను ఎంత అవివేకంగా నడుచుకుంటున్నాడు ? తాను ముందు ఆలోచన లేకుండా చేసిన ఖర్చుల ద్వారానే గదా కుటుంబం ఇంత హీనంగా ఆర్థికపతనం చెందింది ? తాను కృత్రిమమైన హోదాకోసం పెట్టిన వ్యయంవల్లనే గదా సంపాదన లేకపోయేటప్పటికి నికృష్టమైన దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నది. ఈ దుస్థితి అంతటికీ వాస్తవంగా తనే కారణం ! ఆమెను నిందించీ, కోపగించుకొనీ, విసుక్కొనీ ప్రయోజన మేముంది? — ఒక నిముషం పాటు తల పట్టుకొని, నుదురు చిట్లించి, గింజుకొన్నాడు రాంమ్మోహన్.

"శాంతీ ! నన్ను క్షమించు. నీపట్ల దారుణంగా ప్రవర్తిస్తున్నాను. ఇదంతాపరిస్థితులతో, మనస్సుతో రాజీ పడలేని అసమర్థతవల్ల వచ్చిన పరిణామమే ! ఇవాళిటి నుంచే సిగిరెట్లు మానేస్తున్నాను శాంతీ ! నా సిగిరెట్లకయ్యే ఖర్చు మన కుటుంబ ఆర్థిక వ్యవస్థకు ఎంత గొడ్డలిపెట్టో గ్రహించాను. అందుకే మానేస్తున్నాను."

"నిజంగానండీ !" అన్నది శాంతి అంత విషాదంలోనూ ఆనందాన్ని తెచ్చుకొని.

"ముమ్మాటికీ నిజంగానే."

"అంతమాత్రం చేతనే మన కుటుంబ ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యం చేకూరదు. అందుచేతనే నేను ఉద్యోగమేదైనా చేద్దామనుకుంటున్నాను. తప్పదు. బి. ఎస్సీ. ప్యాసైనాను గదా. అందులో సెకండ్ క్లాస్ వచ్చింది. ఏదో ఒక ఉద్యోగం దొరక్కపోదు. నెల నెలా కొంత ఆదాయమంటూ వుంటే సంసారం ఎల్లాగో ఓలాగు గడుస్తుంది." అంది శాంతి.

"వెరీగుడ్ ఐడియా ! నేనే చెప్పదామనుకుంటున్నాను."

"మీరు ఒప్పుకున్నారు. అదే చాలు. జాబ్ కోసం నేను తంటాలు పడతాను" అంది శాంతి.

ఆమె మొహంలో చాలకాలం తర్వాత వెలుగు రేఖ పొడ చూపింది.

7

వారం రోజుల తర్వాత ఓ మధ్యాహ్నం శాంతి ఉంటూన్న ఇల్లు వెతుక్కుంటూ రాజారాం వచ్చాడు ఆ సమయంలో శాంతి ఇంట్లో లేదు ఉద్యోగాన్వేషణకు ఒక స్నేహితురాలి దగ్గరకు వెళ్లింది — మధ్యాహ్నం రెండు గంటలకల్లా వస్తానని చెప్పి.

రాజారాం ఇంట్లోకి వచ్చీరావడంతోనే ఎదురైన నీలిమకు క్రీమ్ బిస్కెట్ల ప్యాకెట్ ఇచ్చాడు ఆ పిల్ల మొహం సంతోషంతో రంగుల విసనక్రయింది వెంటనే పాకెట్ విప్పి రెండు బిస్కెట్లు గబగబా తినేసింది.

దినపత్రిక చదువుతూన్న రాంమ్మోహన్ మంచంమీద లేచి కూర్చుని, "రండి! ఎప్పుడొచ్చారు హైద్రాబాద్ ?" అన్నాడు.

కుర్చీ దగ్గరకు లాక్కొని కూర్చున్నాడు రాజారాం

"ఇవాళ ఉదయమే వచ్చానండీ! పేరుకు వూళ్లో వుండటమేగానీ, నెలకు రెండు సార్లయినా రాజధానీనగరం రాక తప్పదు. గవర్నమెంట్‌తో ఏవేవో పనులు మా వూళ్లో కో ఆపరేటివ్ స్టోర్సు వుందిలే. దానికి నేను ప్రెసిడెంటును. ఊళ్లో గిట్టనివాళ్లు మంత్రిగారికి మహజర్లు పెట్టారట— ఏవేవో అన్యాయాలూ, అక్రమాలూ జరుగుతున్నాయని. ఆ విషయం మంత్రిగారితో ముఖతా మాటాడటానికే కారేసుకువచ్చాను. కులాసాగా వుంటున్నారా ?" అంటూ ఖద్దరు లాల్చీలోంచి త్రీఫైవ్స్ పాకెట్ బయటికి తీశాడు రాజారాం. ఒక సిగిరెట్‌ను రాంమ్మోహన్‌కు ఆఫర్ చేశాడు.

"లేదండీ! వారం రోజులైంది మానేసి."

"మై గాడ్! మీరు సిగిరెట్లు మానేయడమే? ఆశ్చర్యంగా వుందే! ఫర్వాలేదు. కాల్చండి. మనకున్న పరిమితమైన సుఖాల్లో స్మోకింగ్ ఒకటి. దీన్ని మానివేస్తే కాలం మరీ డల్‌గా వుండదూ! అందులో మీలాంటివారికి..." రాజారాం బలవంతం చేసిన మీదట రాంమ్మోహన్ మెత్తబడ్డాడు. కంపెనీ కోసం అన్నట్టు ఓ సిగిరెట్ తీసుకున్నాడు. దాన్ని రాజారాం వెలిగించాడు.

ఒక్క పీల్పు పీల్చేసరికి దాని రుచికీ, వాసనకూ రాంమ్మోహన్‌కు పాతరోజులూ, జల్సాలూ గుర్తుకొచ్చాయి.

"ఆరోజుల్లో నేను ఎక్కువగా త్రీఫైవ్స్ కాల్చేవాణ్ణి పార్టీల్లో స్కాచ్ విస్కీ. స్కాచ్ విస్కీ తాగుతూన్నప్పుడు ఫారిన్ సిగిరెట్స్ వుంటేనే రియల్ ఎంజాయమెంట్ ఏమంటారు?" అన్నాడు రాంమ్మోహన్

"మీ అసెస్‌మెంట్ కరక్ట్ ఏ చివాస్‌రీగల్‌లో తాగుతున్నామనుకొండి దాంతోపాటు త్రీ ఫైవ్స్, డన్‌హిల్లో, బెన్సనో ఉండాల్సిందే లేకపోతే డ్రింక్ టేస్ట్ పోతుంది ఈమధ్య ఫారిన్ లిక్కర్స్ అంతగా దొరకడంలేదండీ! ఆమధ్య మా ఫ్రెండ్ బొంబాయి నుంచి పట్టుకొచ్చాడు త్రీ బాటిల్స్ ఒకటి హండ్రెడ్ పైపర్స్, ఒకటి, బ్లాక్‌డాగ్, ఒకటి జానీవాకర్ బ్లాక్ లేబుల్! మూడు సిటింగ్స్‌లో మూడు బాటిల్సూ ఖాళీచేశాం యింకా ముగ్గురు ఫ్రెండ్స్ కలిసి. మనవాళ్ళు మరో జన్మ ఎత్తినా, ఆ విస్కీలకు సాటైనది తయారు చేయలేరు. టెల్వ్ యియర్స్ వోల్డ్ బ్లాక్ లేబుల్ ఉంది చూశారూ! అది తాగుతూంటే గొంతులోకి మృదువుగా జారిపోతుందనుకోండి. ఆన్ రాక్స్ నాలుగు పెగ్గులు తాగినా రవ్వంత 'కిక్' యివ్వదు. మార్నింగ్ నిద్ర లేచేటప్పటికి అంతా ఫ్రెష్‌గా వుంటుంది — కొత్తజన్మ ఎత్తినట్టు."

"మరి స్కాచ్‌లో వున్న సుగుణం అదే! అసలు ఆ స్ప్రింగ్ వాటర్‌లోనే వుంది దాని మహాత్యమంతా."

"శాంతి యింట్లో లేదా ?"

"లేదు ఎవరో స్నేహితురాలు దగ్గరకెళ్లింది. పాపం కుటుంబ భారమంతా ఆమెమీదే పడింది. నన్ను పెళ్లాడి శాంతి నిజమైన నరకాన్ని అనుభవిస్తూన్నది దురదృష్టవంతురాలు. మరొకళ్ళను పెళ్లి చేసుకొనివుంటే, ఆమె జీవితం మరోరకంగా వుండివుండేది,"

"ఇప్పుడవన్నీ దేనికండీ! జీవితపథాన్ని నిర్దేశించే శక్తి మనకులేదు పిల్లవాడు ఆకాశంలో గాలిపటాన్ని ఎగరవేయడంలాంటిదే జీవితం. ఆ గాలిపటం ఎప్పుడు తెగిపోతుందో, ఎక్కడ రాలుతుందో చెప్పలేం జీవితంకూడా అంతేనండీ! మనం అనుకోని సంఘటనలు ఎన్నో జరుగుతాయి. ఒక్కొక్క సంఘటనలో జీవితం ఒక్కోమలుపు తిరుగుతుంది. ప్రతి పెళ్లి ఆనందంగానే ఉంటుంది వచ్చే చిక్కులూ, సమస్యలూ అనంతర జీవితంలోనే. మీరేమీ అధైర్యపడకండి మీకు ఏరకమైన సహాయం కావాలన్నా నేను సిద్ధంగా వుంటాను. అప్పుడప్పుడూ వస్తూవుంటానులెండి."

"థ్యాంక్స్ అండీ! ఇలా ఎవరో ఒకరు వస్తూపోతూంటే కాస్త కాలక్షేపంగా వుంటుంది. వరదనబడి కొట్టుకుపోయేవాడికి, ఏ గడ్డిపోచ దొరికినా ఆసరాగానే వుంటుంది. నా బ్రతుకూ అలానే వుంది."

ఇంకో సిగిరెట్ తీసి రాంమ్మోహన్‌కు ఇచ్చాడు రాజారాం

"ఒద్దండీ!"

"ఫర్వాలేదు కాల్చండి జీవితంలో మనకు తెల్సి ఎన్నో తప్పులు చేస్తూవుంటాం అందులో సిగిరెట్లు త్రాగుతూ మానేద్దాం అనుకోవడం ఒకటి నేను ఇలాగే ఇప్పటికి ఓ డజనుసార్లు మానేశాను మళ్లీ మొదలెట్టాను. ఈపాటి వ్యసనం కూడా లేకపోతే బ్రతుకు మరీ ఎందుకూ కొరగానిదవుతుందండీ!"

"అంతా సవ్యంగా వుంటే స్మోకింగ్‌కు ఇప్పుడప్పుడే స్వస్తి చెప్పే ఆలోచనే వచ్చేది కాదనుకోండి. ఉద్యోగం పోయిందాయె! సంపాదించే స్థితిలో లేనాయె! పైగా ఇలాంటి ఖర్చులు కూడా ఎక్కువైతే, ఆర్థికంగా ఇబ్బందులకు లోనుకావాల్సి వస్తుంది."

"అది నిజమే ననుకోండి. మీలాంటివారికి



ఆర్థిక ఇబ్బందులేమిటి? అసలు మీరు ఆర్థికంగా బాధపడుతూంటే నాబోటి స్నేహితులు మెదలకండా వూరుకుంటారా?.. అదేమన్న మాట! నే నొస్తానండీ! అవతల అర్జంటు పనుంది. ఈ సిగిరెట్ ప్యాకెట్ మీ దగ్గర్నే వుంచండి. మనస్సు పుట్టి నప్పుడు ఒకటి అరా కాల్చుకోవచ్చు" అంటూ లేచాడు రాజారాం.

"అబ్బే! నాకు దేనికండీ!" అన్నాడు రాంమ్మోహన్ మొహమాటపడుతూ.

"ఉంచండి ఫర్వాలేదు నేను పరాయివాణ్ణి ఏమీకాదు" అంటూ వెళ్ళాడు రాజారాం

త్రీ ఫైవ్స్ సిగిరెట్ పెట్టెకేసి చూస్తూ కూర్చుండిపోయాడు రాంమ్మోహన్.

8

శాంతి ఇంటికి వచ్చేసరికి సాయంత్రం మూడున్నరైంది. వెళ్ళిన పని కాలేదు. ఒక స్నేహితురాలు పనిచేసే కంపెనీలో ఆఫీసు అసిస్టెంటు పోస్టు ఉందంటే ఆశగా వెళ్ళింది. అంతకు క్రితంరోజే కంపెనీ డైరక్టరు రికమండేషన్‌మీద ఆ ఉద్యోగాన్ని మరొకరికి ఇవ్వడం జరిగిందట. నిరాశా నిస్పృహలతో తొమ్మిది కిలోమీటర్లు సిటీబస్సులో ప్రయాణం చేసి, ఒక కిలోమీటరు దూరం నడుచుకొంటూ వచ్చింది. ఇంట్లో అడుగు పెట్టగానే కనబడిన దృశ్యానికే ఆమె వొళ్ళు ఝల్లుమంది.

మంచమీద కూర్చుని రాంమ్మోహన్ తాపీగా సిగిరెట్టు త్రాగుతున్నాడు.

కుర్చీలో కూర్చుని నీలిమ క్రీం బిస్కెట్లు తింటోంది.

శాంతి వూహించలేకపోయింది. రాంమ్మోహన్ చెప్పాడు – రాజారాం వచ్చివెళ్ళాడని. పరిస్థితినంతా ఆమె అర్థంచేసుకుంది.

'ఆయనే ఇచ్చాడా మీకు సిగిరెట్లు?"

"ఊఁ!"

"వారంరోజులు కాలేదు వాగ్దానంచేసి. అప్పుడే మనస్సు మళ్ళిందా?"

"ఏదో బలవంతంచేస్తే! ..."

"బలవంతంచేస్తేమటుకు త్రాగుతారటండీ! మనకు చెడు కోరేవాళ్ళు ఏవేవో ప్రలోభాలుపెడుతూ బురదలోకి దించుతారు. మనం నిగ్రహశక్తిని కోల్పోతే, మనచేత ఏ పనైనా చేయిస్తారు. మన జాగ్రత్తలో మనం వుండాలి."

రాంమ్మోహన్‌కు కోపం వచ్చింది.

"అయితే ఏమంటావ్ శాంతీ! నాకు తాగాలనిపించే తాగాను. నాయిష్టం!" అన్నాడు బిగ్గరగా.

నీలిమ బిక్కమొహంతో వొచ్చి తండ్రి పక్కనే కూర్చుంది ఆ పిల్ల కూర్చోవడంతో మంచంమీద దిండు జరిగింది ఆ దిండుకింద అయిదు వంద రూపాయల నోట్లు వున్నాయి. వాటిమీద శాంతి దృష్టి హఠాత్తుగా పడింది.

"ఆ దిండుకింద డబ్బెక్కడదండీ?"

"దిండుకింద డబ్బా?" అంటూ చూశాడు రాంమ్మోహన్. అతనికీ విపరీతమైన ఆశ్చర్యమేసింది.

"ఎక్కడిదబ్బా! ఎవరు పెట్టారో! నేనేం చూడలేదే!"

"నేను చూశాను డాడీ! యిందాక మనింటికి రాలా? ఆయన పెట్టాడు" అంది నీలిమ.

"మన దారిద్ర్యం చూసి, జాలిపడి, దానం చేసినట్టు దిండుకింద పెట్టి వెళ్ళాడన్నమాట!" అంది శాంతి. ఆమెలో కోపమూ, జుగుప్సా, బాధా, అవమానమూ సమ్మిళితమైనాయి.

"నేను గమనించనేలేదు శాంతీ! అప్పుడే తిప్పి యిచ్చివుండేవాణ్ని."

"ఇప్పుడేం మించుకుపోయిందిలెండి. ఈతఫా వొచ్చినప్పుడు ఆయన మొహాన్న కొట్టండి! దానాలూ, ధర్మాలూ పుచ్చుకొని జీవించే దుర్గతికి యింకా దిగజారలేదని చెప్పి."

ఆ సమయంలోనే "శాంతీ!" అంటూ శైలజ ఆదరాబాదరా వచ్చింది. ఆ స్నేహితురాల్ని చూడగానే శాంతి గుండె గగ్గోలువడిపోయింది. అప్పు ఇచ్చిన డబ్బుకోసమే వచ్చివుంటుందనుకొంది.

"కూర్చో శైలా!" అంటూ కుర్చీ చూపెట్టింది శాంతి, మనస్సులోని అలజడిని అణుచుకొంటూ.

"నేను కూర్చోవట్టానికి రాలేదు శాంతీ! జరూర్ పనిమీదనే వచ్చాను. ఆమధ్య నీకు మూడొందలు అప్పయిచ్చాను చూశావూ! ఎవరో దాచుకున్న సొమ్ము యిస్తున్నానని చెప్పాను. సాయంత్రానికల్లా ఆ డబ్బు కావాలంటూ ఆవిడ వొచ్చింది. ఆ డబ్బు యిప్పుడు నువ్వు ఇచ్చావంటె పరువు దక్కుతుంది."

నిరుత్తరయై నిలబడింది శాంతి. ఏరోజుకారోజు పొయ్యిమీదకు కుండ ఎలా ఎక్కుతుందనే ఆలోచనతో కొట్టుమిట్టుకులాడే తను ఆ అప్పును నిముషంమీద ఎలా తీర్చగలుగుతుంది? అప్పుడు అవసరాన్నిబట్టి ముందు వెనక ఆలోచించకుండానే అప్పు తెచ్చింది. ఇప్పుడది తీర్చకపోతే పరువూ, మర్యాదా మంటగల్సిపోతాయి. ఏం చేయాలి? మనస్సు పరి పరి ఆలోచనలమీదకు చకచకా పోయింది ఎలా వెంటనే అప్పు తీర్చడం? మాట నిలబెట్టుకోవడం?

అదే టైంలో "శాంతి అమ్మా!" అను కుంటూ ఇంటి యజమాని వచ్చాడు. గోరు చుట్టుపై రోకటిపోటు చందమైంది శాంతికి. మనిషిలో సహనాన్ని పరీక్షించేందుకు కష్టాలన్నీ ఒక్కసారే వస్తాయికామోసు అనుకుంది శాంతి.

"క్రితం నెల అద్దెలో సగం బాకీపెట్టేవావు. ఈ నెల అద్దెలో అంతా బాకీగానే వుంది. ఏమంటావు శాంతి అమ్మా?" అన్నాడు యింటి యజమాని కుర్చీలో కూలబడి.

"రెండు మూడు రోజుల్లో మొత్తం ఇచ్చేస్తానండీ! అందవల్సిన డబ్బు అందలేదు" అన్నది శాంతి గంభీరంగా.

అదంతా చూస్తూన్న రాంమ్మోహన్ వ్యథాపూరిత హృదయుడై కళ్ళు గట్టిగా మూసుకున్నాడు.

"సరే, వస్తానమ్మా శాంతి అమ్మా! మళ్లీ

వాయిదా పెట్టకు. మర్యాదగా వుండదు'' అంటూ ఇంటి యజమాని కుర్చీలోంచి లేచాడు.

శైలజకు మూడొందలు ఇచ్చే ఉపాయం శాంతికి తోచలేదు. లేదు. రెండు మూడు రోజుల్లో ఇస్తాను. అనటానికి నోరు రాలేదు శాంతి పరిస్థితిని కళ్ళారా చూసిన శైలజ మళ్ళీ హెచ్చరించలేక నిశ్శబ్దంగా కుర్చీలో కూర్చున్నది. తనవద్ద డబ్బు వుంటె స్నేహితురాలికి సర్దుదా మనుకొందిగానీ, వాస్తవంగా ఆమె బ్యాంకు అకౌంట్‌లో పది రూపాయల కంటె ఎక్కువ లేవు

ఇంట్లో ఏదైనా వస్తువు అమ్మి శైలజ అప్పు తీరుద్దామనుకొంది శాంతి నగదువలె చలామణి అయ్యే వస్తువు, వెంటనే డబ్బు రూపంలోకి మార్చుకోదగింది బంగారు వస్తువే అంచేత చేతినున్న రెండు జతల గాజుల్ని తీసి శైలజకు ఇస్తూ—

''శైలా! ఈ గాజుల్ని ఏ జ్యూవెలరీ షాపులోనో అమ్మి, నీ బాకీకి పోను మిగిలింది నా కివ్వు. తీర్చవలసిన బాకీలు మరికొన్ని వున్నాయి'' అంది శాంతి.

''శాంతీ! ఇవి నీ పెళ్లినాటి గాజులు''

''ఫర్వాలేదు. అలంకరణకు పెట్టిన నగలు ఈనాడు అవసరాలకు అక్కరకొస్తున్నాయి''

''ఆలోచించుకో శాంతీ! వివాహానికి చిహ్నంగా జీవితాంతమూ పదిలపర్చుకోవాల్సిన అమూల్యమైన బంగారు వస్తువులు...''

''తిండికోసం అమ్ముకుంటున్నానని బాధపడుతున్నావా? అయినా తప్పదు. వివాహానికి బంగారు నగలు కాదు చిహ్నం శైలా! జీవితాంతమూ ఆ వైవాహిక భారం చెక్కుచెదరకుండా వుండాలి. నగలూ, నాణేలూ పైపై మెరుగులే అవి ఆర్థికమైన ఔన్నత్యానికి గీటురాళ్ళేగానీ, నిజమైన ప్రేమాభిమానాలకు పడికట్టురాళ్ళు కాదు.'' అంది శాంతి నిశ్చలంగా.

ఒక నిముషంపాటు సంశయించి, ఆ తర్వాత ఆ గాజుల్ని బ్యాగ్‌లో పెట్టుకొని వెళ్ళింది శైలజ

ఆ దృశ్యాన్ని కళ్ళారా చూసిన రాంమ్మోహన్ బావురుమని ఏడ్చాడు—కడుపులో ఉండలుకట్టిన దుఃఖం భళ్ళున బ్రద్దలుకాగా. భర్త ఏడ్పు చూడటంతో శాంతి మనస్సు ఒక్కుమ్మడిగా నీటి మడుగైంది. భర్తను కౌగలించుకొని—''అదేమిటండీ! మీరే కంట తడిబెడితే, ఈ కాపురం ఏం కావాలండీ! మన కొచ్చిన కష్టాలు కొండల్లా కనబడుతున్నాయి గానీ, ఇవి నిజంగా కొండలంత స్థిరమైనవి కావు. కష్టాలు కారుమబ్బుల్లా గుమిగూడి కొండల్లా మనముందు నిలబడ్డాయి. అంతే! ఏ క్షణంలోనైనా ఆ కారుమబ్బులు వర్షించని మేఘాల్లా తేలిపోవచ్చు దీనికోసం మీరు కన్నీరు కార్చడం దేనికండీ!'' అంది శాంతి.

''నాలో కన్నీరుకార్చే శక్తేగాని, కర్తవ్యాన్ని ఆలోచించే యుక్తిలేదు శాంతీ! ఏం చేసేది?''

''మనం ఎంత కన్నీరుకార్చినా, ఆ కన్నీటిని మనం తుడుచుకోవాల్సిందేగానీ—లోకంలో మరో చేయి మన కన్నీటిని తుడవదండీ! అది గ్రహించి, మనకు మనమే ధైర్యం చెప్పుకొని, బ్రతుకుమీద విశ్వాసాన్ని ఏర్పర్చుకోవాలి.''

''కాలూ, చేయూతోపాటు భగవంతుడు నాకు కళ్లు కూడా పోగొట్టినా బావుండేది శాంతీ! ఈ దారిద్ర్యాన్ని చూడడమన్నా తప్పేది'' అన్నాడు రాంమ్మోహన్.

''ఛీ అవేం మాటలండీ!'' అంటూ భర్త నోటికి చేయి అడ్డం పెట్టింది శాంతి.

9

మనస్సు చీకాగ్గా వున్నప్పుడల్లా రాజారాం ఇచ్చిన త్రీ ఫైవ్స్ సిగిరెట్ ప్యాకెట్‌లోని సిగిరెట్లన్నీ కాల్చాడు రాంమ్మోహన్. దాంతో పాత అలవాటు బయట పడింది మళ్ళీ సిగిరెట్లపై వ్యామోహం పెరిగింది – మనస్సులో చేసుకొన్న గాఢ నిర్ణయం పల్చనైపోగా. 'ఈ స్థితిలో తనకు స్మోకింగ్ ఒక్కటే రిలీఫ్' అనుకున్నాడు. అదీగాక దీర్ఘకాలికమైన వ్యసనాలను త్యజించటానికి ఎంతో ఆత్మబలం కావాలి. ఆ బలాన్ని ఏర్పర్చుకొనే శక్తి తనకు లేదని రాంమ్మోహన్ నిర్ణయించుకున్నాడు. అతను మళ్లీ సిగిరెట్లు కాల్చడం శాంతికి విపరీతమైన ఆవేదనకు కారణమైందిగానీ, ఏమీ చేయలేకపోయింది దానివల్ల ఆరోగ్యానికీ, ఆర్థిక స్థితికీ హాని అని తెల్పుకున్నప్పటికీ, ఆ అలవాటును మాన్పించలేకపోయింది.

ఒక రోజు సాయంకాలం నీలిమ సర్దాగా వానలో తడిసింది. పక్కింటి పిల్లలు వానలో ఆడుతూంటే తానూ ఆడింది. ఆ సమయంలో శాంతి యింట్లో లేదు. వానలో తడిశాక మూడు తుమ్ములు తుమ్మింది నీలిమ. అదే జలుబులోకి దించింది ఆ రాత్రికి జ్వరం వచ్చింది. ఇంట్లో ఏవో టేబ్‌లెట్స్ వుంటే వేసింది. తెల్లవారేపాటికి జ్వరం ఎక్కువైంది. నూట మూడున్నర డిగ్రీ లుంది. కలవరించసాగింది నుదురుమీద తడిగుడ్డ పట్టీవేసి జ్వరం తీవ్రతను తగ్గించటానికి ప్రయత్నించింది. కానీ ఏమీ తగ్గ లేదు

ఆ మరునాడు ఉదయమే డాక్టరు దగ్గరకు నీలిమను తీసికెళ్లింది శాంతి. డాక్టరు మూడు రూపాయలు తీసుకొని, ఒక ఇంజక్షన్ యిచ్చాడు. మూడురకాల మందులు వ్రాసియిచ్చి, బజార్లో కొనుక్కోమన్నాడు. ఆ మందుల్ని కొనేందుకు డబ్బుల్లేవు. గాజులు అమ్మిన తర్వాత శైలజ యిచ్చిన డబ్బుతో ఇంటి అద్దె చెల్లించి, చిల్లర మల్లర బాకీలు తీర్చి, యింతకాలమూ యిల్లు గడుపుకొస్తూన్నది మళ్ళీ డబ్బు యిబ్బందీ, సమస్యా ఎదురైనాయి.

ఇంట్లో బియ్యం లేవు. కూరగాయలు లేవు. కొన్ని సరుకులు పూర్తిగా అయిపోయినాయి – కాఫీ పొడీ, ఎండుమిర్చీ, పప్పుదినుసులూ. ఆ సాయంత్రానికి పాలు తెప్పించటానికి ఎనభై పైసలు కావాలి. ఏం చేయాలో తోచలేదు శాంతికి. ఆలోచిస్తూన్నది జ్వరంలో బిస్కెట్లు తింటానని నీలిమ గోల చేస్తూన్నది

''ముందు మందులు పట్రా!'' అన్నాడు రాంమ్మోహన్.

''పట్టుకొస్తాను'' అన్నది శాంతి ముక్తసరిగా.

''సిగిరెట్లుకూడా అయిపోయినాయ్. వాటితోపాటు నాకో పెట్టె పట్టుకురా!'' అన్నాడు రాంమ్మోహన్

''అల్లాగే!'' అంది శాంతి.

''ఒక మోడరన్ బ్రెడ్ కూడా పట్టుకురా. జ్వరం తగ్గాక నీలూకు పెట్టవచ్చు.''

''ఊఁ!''

''మందుల షాపులు దూరం చిక్కడపల్లిదాకా పోవాలి. రిక్షాలో వెళ్లి, రిక్షాలో రా!''


''ఊఁ!''

కాని శాంతి కూర్చున్న చోటునుంచి కదల్లేదు. ఆమె మనస్సంతా పది రూపాయలు అప్పు ఎవరిదగ్గర తీసుకుందామా? అని ఆలోచిస్తోంది

''డబ్బు లేదా?'' అన్నాడు రాంమ్మోహన్ భార్య వాలకం చూసి.

ఆమె వినిపించుకోలేదు విన్నా, విననట్లే శూన్యంలోకి చూడసాగింది. డబ్బు లేదన్న విషయాన్ని సాధ్యమైనంత మేరకు భర్తకు తెలియనివ్వకుండా చూడాలని ఆమె ఉద్దేశం.

[ఇంకావుంది]



సినిమా

మంజుల "దీపావళి" అభిరుచి



''ఇద్దరూ ఇద్దరే''లో మంజుల

దీపావళికి ఏదైనా తియ్యటి న్యూస్ చెప్పగలరా అని "గ్లామర్ స్టార్" మంజులను అడిగాను

'చాలా వుందండీ చెప్పడానికి నేను ఈనాడు తెలుగు ప్రేక్షకులను యింతగా ఆకర్షించగలనని ఏనాడూ వూహించలేదు

గత సంవత్సరం విడుదలైన "మంచి మనుషులు" చిత్రం నన్ను ప్రజలకు మరింత సన్నిహితురాల్ని చేసింది ఆ చిత్రం చూచిన అభిమానులు రోజూ రాసే ఉత్తరాలను చదివినప్పుడు, నాకు యింత యిష్టసఖులు వున్నారా అని ఆశ్చర్యపోయాను'

ఉత్తరాల సారం

మీకు రోజూ వచ్చే ఉత్తరాలు ఎలావుంటాయో చెప్పగలరా అని ప్రశ్నించాను

"అక్కయ్యా అని సంబోధించేవాళ్ళు కొందరు, నువ్వు నా కలలోకి వచ్చి నిద్ర పాడుచేశావు అని కొందరు, నీతో పెండ్లి జరిగినట్టు కల వచ్చింది అని మరికొందరు రాస్తుంటారు

వాళ్ళు వ్రాసే ప్రతి ఉత్తరాన్ని చదివినప్పుడు నా జీవితభాగ్యానికి పొంగిపోతూవుంటాను", అంది అందాల అతివ మంజుల

రోజూ చదివే లేఖ

ఒక తమ్ముడు మంజులకు యిలా ఉత్తరం రాశాడట "అక్కా, నేను నువ్వున్న సినిమాను కనీసం అయిదారుసార్లు చూస్తాను నేను గుడికివెళ్ళి మా మంజులకు మరో పదేండ్లు స్టార్‌డమ్ ప్రసాదించు" ఆ లేఖను ప్రతిరోజూ పదిసార్లయినా పఠిస్తాను, అంది అప్సరసను బోలిన మంజుల

'నేను ఎన్నెన్నో దీపావళులు చవిచూచాను అవన్నీ మా బంధువుల తృప్తికోసం, ఆత్మీయుల ఆనందంకోసం జరుపుకున్నాను కానీ యీ ఏడు దీపావళి చాలా ఘనంగా, ఆనందోత్సాహంగా జరపడానికి నిశ్చయించాను' అంది మంజుల

మంజులకు నవరాత్రుల పండుగకన్నా, వినాయకచవితికన్నా దీపావళి అంటేనే యెక్కువ యిష్టం అని ఆవిడే చెప్పింది

కాకరవత్తులు చిచ్చుబుడ్లు!

చిచ్చుబుడ్లు, కాకరవత్తులు, విష్ణుచక్రాలు అంటె మంజులకు ప్రాణం ఆటంబాంబుగాని, సీమటపాకాయగాని కనిపిస్తే, ఫర్లాంగుదూరాన వుంటుంది మంజుల

దీపావళినాడు తన స్వేచ్ఛానుసారంగా ఇంట్లో వున్న నగలను అలంకరించుకుంటుందట ఒకపూట మాత్రమే భోజనం చేస్తుందట తనకు యిష్టమైన "మైసూర్‌పాక్" పిండివంటను తానే తయారు చేస్తుందట

కృష్ణార్చన

దీపావళి రోజున కృష్ణుడి గుడికి వెళ్ళి, అర్చన చేయించడం ఆచారంగా పెట్టుకుందట

ఆంధ్ర ప్రేక్షక సోదరులకు దివ్య దీపావళిని ఆశిస్తూ, తన నట జీవితంలో దీపం వెలిగించిన లక్షలాది అభిమానులకు ప్రతికాముఖంగా కృతజ్ఞతాభివందనములను తెలుపుతోంది, ముద్దుమోమును గొన్న అందాల మంజుల

ఆమె ఆడదే

ఇది కృష్ణా మూవీస్ ఎంటర్ ప్రైజస్‌వారు నిర్మిస్తున్న చిత్రానికి పెట్టిన పేరు ఈ చిత్రం అక్టోబరు 6వ తేదీ వీనస్ స్టుడియోలో ప్రారంభమైంది నాగయ్య క్లాప్, సి మోహన్ స్విచ్ ఆన్‌లతో ఆరంభమైన ఈ చిత్రం షూటింగ్ 20వ తేదీ వరకూ జరుగుతుంది సావిత్రి, మురళీమోహన్, బాలసరస్వతి, రామదాస్, నాగభూషణం ఈ షెడ్యూల్లో పని చేస్తారు

"చల్లని తల్లి" చిత్రంలో హీరోయిన్‌గా నటించిన సుమిత్రకు మళ్ళీ హీరోయిన్ పాత్ర లభించింది "ఆమె ఆడదే" చిత్రంలో టైటిల్ పాత్రను సుమిత్రే పోషిస్తుంది వయసొచ్చిన ఆడపిల్ల, అందులోనూ దిక్కుమొక్కులేని కన్నెపిల్ల సంఘం నడుమకొస్తే, ఆదరించి, ఓదారుస్తామనే మనిషి కన్పించడు పోగా, ఆవిడ పరువాలను జుర్రుకోవాలని కాని పనులకు పాల్పడతారు కొందరు కామాంధులు అట్టి కామాంధుల బారినుండి తప్పించుకోవడం సాధ్యంకాక, వూబిలో ఇరుక్కుపోతారు కొందరు స్త్రీలు అలాంటి కోవకు చెందిన స్త్రీ పాత్రనే సుమిత్ర "ఆమె ఆడదే" చిత్రంలో పోషిస్తోంది పరిస్థితుల ప్రభావం వల్ల ఒక స్త్రీ బలవంతంగా పతిత చేయబడితే, ఆవిడ కూడా ఆడదే, స్వయం కృతాపరాధంవల్ల ఆవిడ పతిత కాలేదనే సహృదయంతో ఆవిడను పెళ్ళి చేసుకోడానికే సమ్మతిస్తాడు ఒక ఆదర్శ యువకుడు అలాంటి చక్కటి పాత్రను మురళీమోహన్ పోషిస్తున్నాడు

అల్లు రామలింగయ్య, రమాప్రభ, ఛాయాదేవి, గిరిజారాణి, శ్యాంబాబు, వి యస్ ఆచార్య, గీతామాలిని ముఖ్య పాత్రలను ధరిస్తున్న ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం దుర్గై నిర్వహిస్తున్నారు విద్వాన్ కణ్వశ్రీ మాటలు, యస్ హనుమంతరావు సంగీతం, టి వి బాలు కెమెరా, భాస్కర్ కూర్పు సమకూరుస్తున్న ఈ చిత్రానికి బి కృష్ణమాచార్య నిర్మాత ఈ చిత్రానికి సీడెడ్‌లో రేణుకా పిలిమ్స్, మైసూర్‌లో కృష్ణాఫిలింస్ పంపిణీదారులు



"ఈకాలం దంపతులు"లో ఒక దృశ్యం

దీపావళి దుర్ఘటన!

నా జీవితంలో దీపం వెలిగించిన ఆంటీని (విజయ నిర్మల గారిని) జన్మ జన్మలకు మరువలేను, అంది జయసుధ ''దీపావళి'' పర్వదినంగా చేసుకునే భాగ్యాన్ని ఈ పరిశ్రమ కలిగించింది, అంటుంది సుజాత (జయసుధ అసలు పేరు సుజాత)

''రెండేళ్ళక్రితం వరకు, తెలుగు చిత్ర జగతిలో నాకొక గుర్తింపు వస్తుందని కలకూడా కనలేదు కానీ, ఈ దీపావళి పండుగ నాటికి నాకు తెలుగులో ప్రాధాన్యత వున్న పాత్రలు లభించాయి

''లక్ష్మణరేఖ'' చిత్రంలో కవిత పాత్రను నాచేత చక్కగా చేయించిన దర్శకుడు గోపాలకృష్ణ గారి ఋణాన్ని ఎలా తీర్చుకోగలను ?

మనందరం జరుపుకునే పండుగ దీపావళి ఆనందంగా, ఉత్సాహంగా వుండాల్సిన పండుగ నాకు ఈ దీపావళి పుట్టినరోజుకన్నా మిన్న అయినది'' అంటూ ప్రేక్షక పాఠకులకు శుభాకాంక్షలందచెయ్యమంది, సుధ

తన అయిదవయేట జరిగిన దుర్ఘటన గూర్చి చెప్పింది

''ఆరోజు ఉదయం నాలుగున్నరకల్లా తను తలంటు స్నానంచేసి, కొత్త పావడా ధరించి, దీపావళి విందు నారగించి, టపాకాయ నొకదాన్ని చేత తీసుకుని, దగ్గరే వున్న ప్రమిద దీపంలో టపాకాయను వెలిగించిన తరుణాన, నిప్పురవ్వలు కొత్త పావడాను అంటుకుని, మంటలకు వొళ్ళు కాలసాగింది అమ్మా అమ్మా అన్న తన అరుపులు వీధినబోయే ఒకఆవిడ చెవినిపడి, మంటలార్పి నన్ను కాపాడిన దుర్ఘటన యిప్పటికీ భయమేస్తుంది

ఆపద నుంచి రక్షించిన ఆమెకు ప్రతి దీపావళికి నూరురూపాయలు విలువచేసే చీరను కానుకగా యిస్తున్నాను'' అనేది నిజాన్ని జయసుధ చెప్పింది

మతాబు చక్రాలు

తనకు మతాబులు, విష్ణుచక్రాలను మాత్రమే తల్లిదండ్రులు లిస్తారట ఆ భయంకర సంఘటన జరిగిననాటినుంచి

జయసుధకేమో ఆటంబాంబు టపాకాయను పేల్చాలని వుంటుందట కానీ, ఆమెకు అవి రాకుండా చేస్తున్నారట, తల్లిదండ్రులు

ఒక దీపావళిని మాత్రం అవుట్‌డోర్‌లో చేసుకోవలసివచ్చిందట ఆరోజు నిర్మాత షూటింగుకు రమ్మన్నారట అలాగే అంటూ ఆరుగంటల సేపు దీపావళి కబుర్లతో కాలం గడిపేసిందట

ఈ ఏడు దీపావళిని వైభవంగా తన బంధుమిత్రులతో జరపడానికి నిశ్చయించడానికి గల కారణాన్ని వివరించింది

నేను యిన్ని చిత్రాలలో నటిస్తానని ఎప్పుడూ అనుకోలేదు. నన్ను అదృష్టం వరించింది నా ఆర్జనలో కొంతభాగం ''టపాకాయల పండుగ''కు ఖర్చుపెట్టడం తప్పా అని ప్రశ్నించింది, జయసుధ

జయచిత్రకు స్వరాజ్యం !

ఇదేమిటిఅనిపాఠకులుసంభ్రమపడొచ్చు గడుసరి దర్శకుడు పెట్టేపేర్లు బలే గమ్మత్తుగావుంటాయి

''స్వరాజ్యం లేచిపోయింది'' అనెడి ద్వంద్వార్థం యిచ్చే చిత్రానికి కథ, మాటలు, సినిమా అనుసరణ, దర్శకత్వంనుదాసరినిర్వహిస్తున్నారనిగతవారంరాశాము

చిత్ర కథానాయిక పేరు 'స్వరాజ్యం' ''లేచి పోయింది'' అంటె భువి నుండి దివికి వెళ్లింది అని వివరించారు, కథకుడు దాసరి

జయచిత్రకు స్వరాజ్యం పాత్ర లభించడం వుంది చూశారా ఆమెకు తెలుగు చిత్రరంగంలో సుస్థిర స్థానాన్ని ఏర్పరుస్తుంది

అరుణ ఆర్ట్స్ పిక్చర్స్ అధినేత ఆర్ సుబ్బారావు, సమర్పకుడు పోతిన శ్రీరాములు యిలాంటి మంచి కథను పొందడం అదృష్టంగా భావించాలి

''స్వరాజ్యం లేచిపోయింది'' చిత్రానికి రమేష్ నాయుడు, బాలు, మణి, భాస్కరరాజా వరుసగా సంగీతాన్ని, కూర్పును, ఛాయను, కళను నిర్వహించగలరని నిర్మాత చెప్పారు

''భారతంలో ఒక అమ్మాయి'' చిత్రం ద్వారా మురళీమోహన్ గ్రేడును పెంచిన దాసరి ''స్వరాజ్యం లేచిపోయింది'' చిత్రంలో మరొక అపురూపమైన పాత్ర నిచ్చారు

సహాయ పాత్రలను సత్యనారాయణ, రాజబాబు, అల్లురామలింగయ్య పోషించగలరు పూర్ణా పిక్చర్స్ విడుదల

(30 వ పేజీ చూడండి)


''కోటలో పాగా'' వేసిన జయసుధ





ఊహాతీతమైన రంగులు!

మిమ్మల్ని మైమరిపించేందుకు
మరే బట్టల మిల్లులూ సమకూర్చని
89 నేలిరంగు ఛాయలు, డిజైన్లు మదురా
అందిస్తోంది. ఆకర్షణీయమైన
260 ఛాయలు మరియు డిజైన్ల శ్రేణి-
నేటివరకూ, ఎవరూ, ఎక్కడా,
ఎప్పుడూ సమకూర్చని విస్తృత
శ్రేణిలో ఇవి కేవలం ఒక
భాగం మాత్రమే.



విస్ఫురించే డిజైన్లు

మదురా బట్టలు
మదురా కోట్స్ వారి ఉత్పాదన

డిస్ట్రిబ్యూటర్స్ - మదుర కోట్స్ ఇండియా కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్, విజయవాడ - 520001, మదుర కోట్స్ ఇండియా కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్ మద్రాసు-600001-మధుర కోట్స్ ఇండియా కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్, 7-3-710 రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాదు-500003 మధుర ఫ్యాబ్రిక్స్ రిటైల్ షో రూమ్స్ - కెటైనాడ్ బిల్డింగ్స్, 40, మౌంట్‌రోడ్డు, మద్రాసు-600006 రిటైల్‌షాప్స్, 7-6 624, రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్ 500003,

125-TEL

దీపావళి చిన్న సీరియల్ కథల పోటీలో ఎన్నికైన కథ

మైనస్ బతుకులు

అది మురళి సొంత వూరు కాదు. అతనక్కడ పుట్టలేదు. అయినా ఆ వూరు త

కిరీటం లాంటి కొండ, మామిడి తోటల మధ్య ఒంపులు తిరుగుతూ వయ్యారంగా చీలిపోయిన నది, దూరంగా పసిపాప చిరునవ్వులా పచ్చని పొలాల మధ్యనుంచి తొంగిచూసే చిన్న వూరు అతని ఊహల్లో శాశ్వతంగా చోటు చేసుకున్నాయి.

'అందుకనే అది నా వూరు మా వూరు' అంటాడు మురళి. తన జీవితంలో తొలి వసంతం మొగ్గ తొడిగింది అక్కడే.



వంటరి నక్షత్రాన్ని, కుంగిపోయే చందమామని, సిగ్గుతెరల్లా కమ్ముకున్న మబ్బుల్ని చూసి నిట్టూర్చింది అక్కడే. వున్నవన్నీ, అందర్నీ పోగొట్టుకొని చుట్టూ చిక్కులు, గుండెల్లో నిప్పులు నింపుకొని మరొక టికకనిపించకుండా నిశ్శబ్దంగా ఏడ్చింది అక్కడే

అడ్డరోడ్డు దగ్గర బస్సు ఆగింది. తెలిసినవాళ్ళెవరైనా లోపలికి వస్తారని తలెత్తి చూశాడు వెనక సీటు నుంచి.

ఇన్నేళ్ళ తరవాత మళ్ళీ యిక్కడి కెందుకు వస్తున్నావని ఎవరైనా అడిగితే ఏం సమాధానం చెబుతాడు?

'అమ్మ గుర్తుకోసం చిన్న సమాధి లాంటిది కట్టిస్తున్నాను' అంటే నవ్విపోతారేమో. 'అయితే మీ అమ్మ ఇన్నేళ్ళకు గుర్తొచ్చిందా' అంటే—

అతని మనస్సు చివుక్కుమంది.

తనంటే సానుభూతి వున్నవాడు సూరిబాబుగారొక్కడే తిన్నగా ఆయన దగ్గరకెళ్ళి తన కోరిక చెప్పేస్తాడు అంతే.

బస్సు మళ్ళీ కదలబోయే ముందు ఇద్దరు లోపలి కొచ్చారు చుట్టలు కాల్చుకుంటూ.

గుర్తు పట్టేందుకు ప్రయత్నించాడు, మురళి ఒకటి బొత్తిగా కొత్త మొహం. రెండోది, ముఖ్యంగా నొసటమీద కాల్చిన మచ్చ బాణంలా అతని కళ్ళకి గుచ్చుకుంది.

వాడు కేశవరావు చిన్నప్పుడు స్కూల్లో తనతో చదువుకున్నాడు. 'కేశవరావు ... శవరావు' అనేవాళ్ళు పిల్లలంతా. వాడన్నా వాడి పేరన్నా వొళ్ళుమంటగా వుండేది మురళికి. ఇప్పుడూ అలాగే వుంది.

కేశవరావు గుర్తుపట్టేస్తే వాడడిగే యక్ష ప్రశ్నలకి సమాధానం చెప్పక తప్పదని తల వంచుకున్నాడు.

ఇంకా అయిదు మైళ్ళుంది. రాజమ్మ పేటకి రెండు మైళ్ళు ముందు దిగిపోయి బల్లకట్టు దాటి రెండు ఫర్లాంగులు నడిచిపోవాలి.

బస్సు పెద్దవాగు దాటింది. మలుపు తిరగ్గానే అఘాతంలాంటి పల్లం అన్నీ అలాగే వున్నాయి. అక్కడక్కడ పెద్ద చెట్లు మాత్రం కనిపించడం లేదు.

కొన్ని వందలసార్లు అమ్మతో నడిచాడు ఆ రోడ్డుమీద.

అయిదోనంబర్ మైలురాయి అంటే అతనికి చాలా యిష్టం. తోటనుంచి టౌనుకు వెళ్ళాలంటే అమ్మతో వచ్చి మైలురాయి మీద కూర్చుంటాడు. పక్కనే మర్రి నీడ.

ఆ చెట్టు అలాగే వుంది. మైలురాయి మారిపోయింది; కిలోమీటర్లొచ్చాయికదూ.

అక్కడే దిగిపోయి తన తోట (ఒకప్పుడు), నల్లమామిడిచెట్టు, పాటి దిబ్బ దగ్గర అమ్మ అస్తికలు దాచినచోటు చూడాలనిపించింది.

ఇంకా చీకటిపడలేదు. గడియారం చూసుకున్నాడు. అయిదున్నరైంది.

కునికిపాట్లు పడుతున్న కండక్టర్ భుజంతట్టి లేపాడు.

"ఈ బస్సు వూళ్ళోకెళ్తది బాబూ...ఇక్కడే దిగుతారా...?" అనుమానంగా చూశాడు

"అవును."

"హోల్డాన్ ... న్"

మురళి గబగబా బయటికి వచ్చేశాడు కేశవరావును తప్పించుకుంటూ.

బస్సు వెళ్లిపోయింది.

రెండడుగులువేసి వెనక్కితిరిగి చూశాడు. సాక్షాత్తు కేశవరావే!

"నువు ... నువ్వటోయ్.. "

పళ్ళు యికిలించాడు.

"అబ్బ ఎంత మారిపోయావ్ !"

ఆశ్చర్యం యిద్దరికీ!

"ఎప్పుడొచ్చావ్ ?"

నంచి చూపించాడు.

"ఇదేనా రావటం ... ఎక్కడికి ?"

"మన ... అదే సూరిబాబుగారిని చూడాలని వచ్చాను."

"అయినా..." అదో రకం నవ్వు. వికారంగా నవ్వి అయిదారేళ్ళయింది పోయి..." అన్నాడు.

"అయితే వెళ్లిపోతా." చాలాసేపటికి చెప్పగలిగాడు ఆ సమాధానం.

మళ్లీ మాట్లాడలేదు.

"పక్కనే మా నిమ్మతోట వుంది. వస్తా..."

కేశవరావు వెళ్ళిపోయాడు

వెళ్ళిపోవడమే మంచిదనిపించింది.

రెండడుగులు వేసి పాటిదిబ్బకేసి చూశాడు. దూరంగా చిన్న భవనంలాంటిది కనిపించింది.

"కేశవా... మాట."

అక్కడే ఆగి వెనక్కి తిరిగాడు. ఎక్కడ తగులు

'నకోసమే పుట్టిందంటాడు!

కుంటాడో అనే భయం అతనికి లేకపోలేదు.

"ఆ బిల్డింగ్ ఏమిటి ?"

"పాటిదిబ్బమీద స్కూలు కట్టారుగా. పెద్దింటోరు ఆ భూములన్నీ పంచాయితీ కిచ్చేశారు."

"అయితే మా స్థలంలో..."

"స్కూలు కట్టేశారు."

మళ్ళీ అతని గుండె గుబగుబ లాడింది.

కేశవరావు అంతకన్నా వివరాలు చెప్పదలుచుకోలేదు వెళ్ళిపోయాడు.

ఎందుకు వచ్చాడో, ఎక్కడి కెళ్ళాలో అర్థం కావటంలేదు.

మళ్ళీ బస్సెప్పుడొస్తుందో ?

తిరిగి వెళ్ళిపోదామనుకున్నాడు.

ఇంకా చీకటి పడలేదు.

ఇంత దూరం వచ్చి పాటిదిబ్బ చూడకుండా వెళ్ళిపోవడం ఇష్టంలేదు

స్కూలు గేటు వరకూ వెళ్ళాడు.

కట్టడం చాలా పెద్దదే. సాయంత్రం కావటం వల్ల ఎవరూ లేరు. లోపలికెళ్ళి పరిశీలనగా చూశాడు.



పూర్వం తన ఇల్లు ఎక్కడ వుండేదో అంతు చిక్కడంలేదు.

"ఎవరు బాబూ...?"

వాచ్‌మన్‌లా వున్నాడు.

మురళి అతని దగ్గరికెళ్లి, గుర్తుపట్టి "సంగయ్యా... నువ్వా..." అన్నాడు.

"తమరా? బాబూ!?... గుర్తొచ్చింది. ఈ భూవులన్నీ మీయేకదు బాబూ... పాపం.. అమ్మగోరు పోగానే అమ్మకుని ఎల్లిపోయారు."

"సంగయ్యా, నాకొక సహాయం చేసిపెట్ట గలవా...?"

"ఏంటి బాబు?"

"పూర్వం మా ఇల్లు సరిగ్గా ఎక్కడుండేదో చెప్పగలవా?"

అమ్మ అస్తికలున్నచోటు గుర్తుపట్టాలని అతని సంకల్పం.

సంగయ్య కాస్సేపు ఆలోచించాడు.

మురళి పర్సు తీసి రూపాయినోటు అందించాడు.

"ఈపాటి భాగ్యానికి డబ్బెందుకు బాబు."

నోటు తీసుకున్నాడు, సంగయ్య

"సరిగ్గా ఆ కట్టడంకిందే అనుకుంటాను బాబూ.." మెయిన్ బిల్డింగే చూపించాడు.

అయితే అమ్మ సంగతి మర్చిపోవడం మంచి దనుకున్నాడు.

"ఊళ్ళోకెళ్ళారా బాబూ?"

అతని ప్రశ్నలో నిగూఢార్థం చాలా వుంది.

"వెళ్తే వెళ్తాను."

"అయినా మీకాడ ఎవరుండారులెండి. పెళ్లాలుందా బాబూ .. పిల్లలెంతమంది?"

"లేదు."

"పిల్లల్లేరా?"

"పెళ్లి చేసుకోలేదు—" ఏదో చెప్పబోయి, చెప్పడం అనవసరం అనుకొని వెనక్కి తిరిగాడు.

ఇంకా ... ఇన్నేళ్ళకి తను పెళ్లి చేసుకోనందుకు వాచ్‌మన్ మొహం సానుభూతిని, సంతాపాన్ని ప్రకటించింది.

"ఎల్తున్నారా బాబూ?"

"ఆఁ.."

"సిన్న మాట. ఏం అనుకోకపోతే సెబుతా.."

"ఊళ్ళో జనం అంతా మీ అమ్మగోరు రాత్రిళ్ళు యీడ తిరుగుతుంటారని సెబుతుంటారు ... నా కంటికెప్పుడూ కనపళ్ళా .. నేనూ సూళ్ళా .."

అమ్మ దయ్యం అయి తిరుగుతుందంటాడు! నవ్వాలో ఏడవాలో అర్థంకాలేదు.

"పాపం అమ్మగోరు సచ్చిం తరవాత దినోరాలు సరిగ్గా జరగలేదు .. మీదారి మీరెల్పోయారు" నిర్ధారణ చేశాడు. ఇక అతని ఆర్గ్యుమెంటుకి తిరుగులేదు.

ఆత్మాభిమానం, జుగుప్స, ధిక్కారం, నిరాశ మొలకలెత్తాయి. నిలబడలేక వచ్చేశాడు.

పక్కనే తన తోట ... ఇక తోట చూడటం అనవసరం అనుకున్నా నల్ల మామిడి చెట్టు గుర్తొచ్చింది.



—ఫోటో ప్రభాకర్‌దత్

చిన్నప్పుడు దానిమీద పెద్ద పెద్ద అక్షరాల్లో తన పేరు చెక్కుకున్నాడు తన పేరు అలాగే వుందో లేదో?

చెట్టుతోపాటు అక్షరాలుకూడా పెద్దవవుతాయా?

నెమ్మదిగా తోట గేటు తెరుచుకొని లోపలి కెళ్లాడు

ఆ పరిసరాల్లో పాత గుర్తులు లీలగా మాత్రమే మిగిలిపోయాయి

కొన్ని చెట్లు పడిపోయాయి కొన్ని గుబురుగా పెరిగాయి. కొన్ని బాగా బలిసిన దొంగలు గుంపుగా చేరి గుసగుసలాడుతున్నట్లు వున్నాయి.

చిన్నప్పుడు వాళ్ళ నాన్న, మావయ్య మామిడి అంట్లు నాటడం గుర్తుంది.

నాన్నగారు రైతుకాదు. తాసిల్దారు జీవితంలో నయాపైసా లంచం తీసుకోలేదు

కల్తీ కల్లు కేసులో యిరవైమంది చనిపోయి నప్పుడు సంచినిండా నోట్లకట్టలతో వచ్చిన మనిషి నల్లగా, గుండ్రంగా గుర్తున్నాడు నాన్న దగ్గరి పారం చదువుతూ కూర్చున్నాడు తను.

నోట్లకట్ట టేబుల్‌మీద పెట్టాడు

నాన్నగారు చెప్పతీసుకున్నారు.

ఆయన కష్టార్జితంతో కొన్న ఆస్తి అది రిటైరయిన తరవాత ఇక్కడే సెటిల్ అవ్వాలని చిన్న ఇల్లు కూడా కట్టించారు. కాలం కలిసిరాలేదు హార్ట్‌యెటాక్‌తో ఆయన పోయారు ఏ దిక్కూ తోచని అమ్మ ఈ వూరు వచ్చేసింది, ఆస్తి ఇక్కడే వుంది కాబట్టి

పాఠకుల

బ్యాలట్‌కోసం వేస్తున్న

మొదటి సీరియల్ కథ

హైవన్

పక్కనే సోమేశ్వరరావుగారి కొబ్బరితోపు కనిపించింది. అక్కడున్న జామచెట్లంటే ఆ రోజుల్లో పిల్లలకి పండగ.

చిట్టబ్బాయి, శర్మ, విష్ణు, బుడ్డిగాడు రాత్రిళ్ళు పళ్ళకోసం వచ్చేస్తారు.

చిట్టబ్బాయి అందర్లో శిశింద్రీ. ఎత్తులన్నీ తెలుసు వాడికి. రాత్రిళ్ళు సోమేశ్వరరావుగారి పాలేరు చిత్తుగా తాగి పడుకుంటాడు

చిట్టబ్బాయి వాళ్ల సవారీ ఎడ్ల మువ్వలు తెచ్చి తోటకి ఉత్తరంవేపు గలగలలాడించేవాడు.

తోపులోకి ఎడ్లు వచ్చాయని పాలేరు పడూ లేస్తూ యిటు రాగానే దక్షిణంవేపు ముట్టడి ప్రారంభమవుతుంది

గంటసేపు హాయిగా తిన్నవి తిని సంచులు నింపుకొని వెళ్ళిపోవటం మామూలయింది.

ఒకరోజు తను, బుడ్డి, శర్మ దొరికిపోయారు. సోమేశ్వరరావుగారు ఉగ్రుడైపోయాడు. పెద్దింటికి లాక్కెళ్ళి బుద్ధిచెప్పమన్నాడు.

ఆ సంఘటన బాగా గుర్తుంది మురళికి. హరిబాబుగారు భారీమనిషి. పెద్ద పెద్ద కళ్ళు, దబ్బపళ్ళలాంటి బుగ్గలు, బొర్రమీసాలు భయంకరంగా వున్నా ఎప్పుడూ నవ్వుతుంటాడు.

మురళి చెవి గట్టిగా పట్టుకొని "ఏరా తాసిల్దారుగారి అబ్బాయివి నువ్వు యిలా చెయ్యొచ్చా?" కాసేపు అందర్నీ తిట్టి సోమేశ్వరరావుగారిని పంపించేశాడు

"ఒరేయ్ కుర్రాళ్ళూ, నేనూ చిన్నప్పుడు దొంగతనాలు చేసినవాణ్నేరా. మీలా ఎప్పుడూ దొరికిపోలేదు దొరకనుకూడా." తెరలు తెరలుగా వచ్చే నవ్వు ఆపుకున్నాడు "దొంగతనం చెయ్యబోయే ముందే దొరికిపోతే ఏం చెయ్యాలో, ఎలా తప్పించుకోవాలో ప్లాను తయారుచేసుకొని పెట్టుకోవాలి. తెలిసిందా?"

గుణపాఠాలు చెప్పిన హరిబాబుగారే మురళిని ఇంటివరకూ వచ్చి దిగబెట్టాడు.

ఆ వూరు చిన్నదే అయినా మానసికంగా, భౌతికంగా రెండుగా విడిపోయింది, ఏనాడో అటు మెరక వీధికి, ఇటు గుడిమెట్టకి రాకపోకల్లేవు. రెండు పార్టీలకీ మధ్యవర్తి పెద్దింటి హరిబాబుగారే. ఆయన లోగిలి కూడా గుడిమెట్టకి, మెరకవీధికి మధ్య వుంది. పక్కనే వేణుగోపాలస్వామి ఆలయం. కాబట్టి హరిబాబుగారు, దేవుడి గుడి అందరికీ కామన్ అయ్యాయి ఏ వ్యవహారం జరిగినా, తగాదా వచ్చినా తీర్పు ఆయన చెప్పాల్సిందే. ఎక్కడ పెళ్లయినా ఆయనే నడుం కట్టి నిలబడేవాడు.

అంత పలుకుబడి, ప్రాభవం వున్నా, ఆయన పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు కాలేదు.

"ఆయన ఇన్‌కారనేషన్ ఆఫ్ గాంధీ అండ్ బుద్ధా, అని ఎప్పుడో చెప్పాను. పదవులతో ఆయనకేం పని. సర్వ మానవ సౌభ్రాతృత్వమే వారి లక్ష్యం... స్వపర భేదం లేదు. చాకలిదాన్ని లవ్ చేశాడని స్వంత తమ్ముణ్ణి పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు పదవి నుంచి బర్తరఫ్ చెయ్యలేదూ..." ముక్కుమీద వేలేసుకునేవాడు నల్లావారి, హరిబాబు

గారి గురించి చెబుతూ. (ఆచారి నీలి లిట్మసు కాగితం లాంటివాడు.)

చిన్నవాగు దగ్గర పెద్ద గుంట అలాగే వుంది. వాగులో వున్న యిసక చూసి ఆగిపోయాడు. గట్టు మీద వున్న మామిడిచెట్టు అలాగే వుంది పడిపోకుండా

చెట్టుకింద మొదటిసారి రాధ చెయ్యి పట్టుకొని లాగటం గుర్తొచ్చింది. రాధ అతన్ని నెట్టెయ్యలేదు. నెమ్మదిగా వదిలించుకొని అవతలికెళ్లింది చుట్టూ ఎవరూ లేరేమో ఆవేశం ఆపుకోలేకపోయాడు. మళ్లీ అందుకోబోయాడు తడబడి యిద్దరూ యిసకలో పడ్డారు. రాధమ్మ కళ్ళు ఎందుకో చెమ్మగిల్లాయి.

కళ్ళు మూసుకుని సిగ్గుతో చేతుల మధ్య మొహం దాచుకుంది.

అతనికీ భయమే, ఈ విషయం వాళ్ల నాన్నగారికి తెలిస్తే కొంప లంటుకు పోతాయని అందులో హరిబాబుగారే రాధమ్మ పెదనాన్న.

ఆ రాత్రంతా నిద్ర పట్టలేదు. ఉదయం ఏదో గొడవ జరుగుతుందని మనసు పదే పదే హెచ్చరించింది. గుండె దడ ఎక్కువైంది. అమ్మకి తెలిస్తే ఎంత అసహ్యంగా వుంటుంది?

మర్నాడు విషాద వార్తలేం వినిపించలేదు

*　　　*　　　*

మురళి జ్ఞాపకాల పుచ్చులు తీసుకుంటూ నల్ల మామిడిచెట్టు దగ్గరి కొచ్చాడు

ఆనాడు మామిడి మొక్క నాటుతూ మావయ్య అన్నాడు "ఇవి నల్లరసాలురా చాలా ఆలస్యంగా కాపు కొస్తాయి పెద్దవాడివై నువ్వూ నీ పెళ్లాం తిందురుగాని."

శూన్యంగా నవ్వుకున్నాడు మురళి, మావయ్య కోరిక తీరనందుకు చిన్నప్పట్నుంచి అది తన చెట్టు. తన శ్రీమతి కోసం పెంచుకుంటున్న చెట్టు అందుకనే దానిమీద తన పేరు చెక్కుకున్నాడు

గుబురుగా పెరిగిన ఆ చెట్టుమీద తన పేరు కనిపించలేదు. మాను చాలా పెద్దదైంది ఇన్నేళ్ళకి తన పేరు కె ఎం డి. ఆర్. అని కనిపిస్తుందని చూడటం అవివేకం అనుకున్నాడు

చీకటి పడింది దూరంగా బస్సు హారన్ వినిపించింది గబగబా నాలుగడుగులు వేశాడు ఆ బస్సు వెళ్ళిపోతే ఆ రాత్రంతా అక్కడేవుండాలి లేదా నడిచిపోవాలి

వెనకనుంచి హారన్ మోతకన్నా భయంకరంగా ఒక పోలికేక వినిపించింది ఆడగొంతు బహుశా స్త్రీ ఆర్తనాదం కావచ్చు అదిరిపడి కేక వినిపించిన వేపు చూశాడు దూరంగా పరిగెత్తుకొస్తున్న ఒక అమ్మాయి కనిపించింది. ఇంకా కేకలు వినిపిస్తూనే వున్నాయి. వెనకనుంచి తరుముకొస్తున్న మానవాకారం – పెద్ద తెల్లజుబ్బా, తెల్లపంచె; భూతంలా వస్తున్నాడు.

శ్రీ జనతేజము శ్రీ

మనసు ప్రమిదలో
మమతల చమురు పోసి
ప్రేమ వత్తి నివేసి
వెలిగించవోయి .
వెలుగు మానవతా దీపం
వేయి సమతల దివ్యరూపం...!
ఈ దివ్య దీపావళి

దీధితులు వెదజల్లి
మానవ తమో స్వాంతములలో
జ్ఞానదీపికలనిలుప...!
అపుడు
తేజం జగానికి
నిజానికి జనానికి...!

—సాంధ్యశ్రీ

పాక దగ్గర మురళికి చాలా దూరంలో, మసక చీకట్లో ఏం జరుగుతుందో అర్థంకాలేదు

మళ్ళీ కేకలు.

ఆమె చిక్కుకుంది అతని చేతుల్లో ఇప్పుడు అరుపులు ఆగి ఆగి వినిపిస్తున్నాయి, నోరు నొక్కేశాడేమో !

పెనుగులాడి మళ్ళీ విడిపించుకుంది

మురళి కూడా అటువేపే వెళ్ళాడు

ఇద్దరూ పురి దగ్గరకు వచ్చారు పరిగెత్తలేక ఆమె దగ్గిరపడ్తోంది.

మురళి మరింత వేగంగా వెళ్ళాడు

గిత్తకు కట్టిన రాట తగిలి తరుముతున్న మనిషి పడిపోయాడు.

కేకలతో బెదిరిపోయిన గిత్త లేస్తున్న మానవాకారాన్ని కొమ్ములతో కుమ్మేసింది

పెద్ద కేక

పారిపోతున్న అమ్మాయి ఆగిపోయింది

పొట్టలో చిక్కుకున్న కొమ్ముతో పెనుగులాడుతున్నాడు

వణికిపోరూ వెనక్కి తిరిగొచ్చి కొమ్మునుంచి తప్పించింది

కుప్పలా కూలిపోయాడు

ఆమె తడబడుతున్న కాళ్ళతో పారిపోయింది గిత్త పలుపు తెంచుకుంది.

మురళి అక్కడి కెళ్లేలోగా అతని ప్రాణం పోయింది

మసక చీకట్లో అతని మొహం చూశాడు ఆఖరిసారి ప్రపంచాన్ని చూసిన మిడిగుడ్లు ఇంకా చూస్తున్నట్లే వున్నాయి అవే బొమ్మీసాలు, దబ్బపండు బుగ్గలు ఇప్పుడు హరిబాబుగారి మొహంలో చిందులు తొక్కే చిరునవ్వు లేదు

దూరంగా పారిపోతున్న అమ్మాయి మురళిని చూసినట్లు లేదు

శవం దగ్గిర ఒంటరిగా మిగిలిపోయాడు మురళి

ప్రస్తుతం తనక్కడ వుండటంవల్ల కొత్త చిక్కులు రావచ్చు

వెంటనే రోడ్డు మీదికి వచ్చేశాడు

బస్సు ఎప్పుడో వెళ్లిపోయింది.

హరిబాబుగారి గురించి రకరకాల అభిప్రాయాలున్నాయి మురళికి

"ఆడికి లొంగలేదని సొంత తమ్ముడికీ నాకూ రంకు కట్టేసినాడు సచ్చినోడు" అంది రజకుల పిల్ల సీత మురళితో.

సీతకి తన అంతరంగిక విషయాలు చాలా తెలుసు బట్టలు తెచ్చినప్పుడు రాధ బాడీ కావాలని తన చొక్కా మడతలమధ్య పెట్టేస్తుంది.

"ఏవిటిది సీతా" అంటే "మీరే ఇచ్చుకోండి బాబూ, మీవోళ్ళేగా" అనేది.

మర్నాడు తన బనీను పేపర్లో చుట్టుకొని రాధమ్మ వచ్చేది

సీత అలా ఒక అవకాశం తయారుచేసి పారేసేది !

అవసరానికి సీత ద్వారా ఉత్తరాలు పంపేవాడు. రాధ రాసిన సమాధానం తెచ్చి 'కాఫీకి' డబ్బులడిగేది.

చాలాసేపు అలా రోడ్డుమీదే గడిపాడు.

చిక్కుల్లాంటి, అనుభూతుల్లాంటి మబ్బుల మధ్యనుంచి చందమామ తొంగిచూశాడు.


ఆవూరికి ఎం ఎల్. ఏ. వచ్చినా, మంత్రిగా రొచ్చినా పెద్దింటికి రావాల్సిందే


మకుటంలేని మహారాజు దిక్కులేని చావు చచ్చాడు. ఈ సంగతి తెలిస్తే ఆ గ్రామం ఎంత తల్లడిల్లిపోతుందో !

ఇదంతా ఆయన కర్మఫలం అనుకున్నాడు, మురళి

(ఇంకా వుంది)

—ఫొటో : ప్రభాకర్‌దత్





సినిమా

(25వ పేజీ తరువాయి)

రాజాగా బాబు !

"బాబు"గా నటించిన శోభన్ బాబు 'రాజా'గా నటించమున్న ఈస్ట్మన్ కలర్ చిత్రాన్ని జనవరి నుంచి ప్రారంభించమున్నట్టు, దర్శకుడు రాఘవేంద్రరావుగారు చెప్పారు.

అన్నపూర్ణా సినీ ఎంటర్‌ప్రైజస్ వారి "జ్యోతి" వర్ణ చిత్రం షూటింగు జనవరికి పూర్తి అయిన వెంటనే, "రాజా" కార్యక్రమంలో నిమగ్ను లవుతారు, రాఘవేంద్రరావు.

దర్శకుడుగా రాఘవేంద్రరావు ప్రతిభావంతుడు అని శోభన్ చెప్పిన మాటలను పాఠకులకు తెలిపాము.

ఈతూరి "రాజా" కనకవర్షాన్ని కురిపించగల దనెడి శోభన్ నమ్మకాన్ని, రాఘవేంద్రరావు వమ్ము చెయ్యడు.

ఆరు రీళ్ల అదృష్టవంతుడు

ధరణీ ప్రొడక్షన్స్ పతాకం క్రింద గబ్బిట మధుమోహన్ నిర్మిస్తున్న "అదృష్టవంతుడు" చిత్రం ఇప్పటికి ఆరు రీళ్లు పూర్తయింది. ఇటీవల ఈ చిత్రం రషస్ చూశాము. ఇందులో నటించిన కొత్తవాళ్లు "కొత్త" అనే భావన చూచేవారికి కల్గకుండా, ఈజ్‌తో నటించారనడం అతిశయోక్తి కాదు. ఇంకా బాగా తర్ఫీదు నిస్తే, ఇంకాస్త మెరుగ్గా చేసేవారేమో కొత్త నటీనటులు. ఇంత వరకూ అయిన ఆరు రీళ్ల చిత్రాన్ని గుంటూరులో షూట్ చేసినట్టు ఆ చిత్రంలో ఉపనాయకుడి పాత్ర ధరించిన రవికుమార్ చెప్పగా తెల్సింది. అక్టోబర్‌లో జరిగే షెడ్యూల్‌తో చిత్రం దాదాపు పూర్తవు తుందట.

బి. వసంత గాయకురాలిగా మంచి పేరే సంపా యించింది. మాంచి వాయిస్ వుండికూడా సంగీత దర్శకుల దృష్టికి ఈవిడ రాకపోవడం శోచనీయమే. వసంత ప్రస్తుతం సంగీత దర్శకురాలైంది. పై చిత్రానికి వసంతే స్వరాల కర్త. "భళిరా జాణవు నీవేమరా" అనే పాటను (పై చిత్రంలోనిది) విన్నపుడు, వసంత వర్త్ ఎంతటిదో అర్థమయింది. గబ్బిట వెంకట్రావ్ వ్రాసిన పై పాటకు వసంత కూర్చిన స్వరం సుమధురం. సంగీత దర్శకురాలిగా నిలబడే సమర్థత వసంతకు వుందని పై చిత్రం నిరూపిస్తుందనడంలో సందేహం లేదు.

వి. కె. కుమార్, రవికుమార్, దినేష్, శశికుమార్, ఎమ్. పి. రెడ్డి, సాయికుమార్, కుమారి సావిత్రి, సుచిత్ర, విజయలక్ష్మి, శారద ముఖ్య పాత్రధారులైన ఈ చిత్రానికి గబ్బిట మధుమోహన్ కథ, మాటలు, బాబు ఛాయ, సురేంద్రనాథరెడ్డి కూర్పు సమకూరుస్తున్నారు. కె. ఎల్. నరసింహారావు దర్శకత్వంలో తయా రౌతున్న ఈ చిత్రం ఎలావుంటుందో వేచి చూడాలి మరి.



కె. వెంకటరామరెడ్డి సమర్పించు రవిరాజ్ కంబైన్స

సంతానం - సౌభాగ్యం

నిర్మాత. కేశనజయరామ్ దర్శకత్వం డి.ఎస్.ప్రకాశరావు

రఘురామ ఫిలింస్ (తారకరామ)...నవభారత్....శ్రీతారకరామ

సినిమా

రామకృష్ణ చిత్ర విచిత్ర జీవితం



''సొగ్గాడు''లో జయచిత్ర

దీపావళి పండుగ శుభ సందర్భంలో జనావళికి నా కుసుమాంజలి నిజంగా ఈసారి దీపావళి నా జీవితంలో దివ్య జ్యోతులను వెలిగించింది క్రొంగ్రొత్త వుత్సాహాన్ని, వుత్తేజాన్ని నాలో చిగురింపచేసింది. ఊహించని పరిణామాలను తెచ్చింది మీ అందరికీ మరింత సన్నిహితుణ్ని చేసింది మరిచిపోలేని అనుభూతులను సృష్టించింది

మిడిసిపడడం చేతకాదు నాకు మొహమాట పడడం కూడా చేతకాదు నాకు మరొకరితో పోటీ పడడం నా అభిమతం కాదు నన్ను నేను సరిదిద్దుకోవడం నా అలవాటు విభిన్న వేషాలనిచ్చి, విభిన్న రకాల హావ, భావాల ప్రదర్శించే అవకాశాలు కల్గిస్తున్న నా నిర్మాతలకు, నా దర్శకులకు నేనెప్పుడూ ఋణపడి వుంటాను వారి అమూల్య సలహాలను సర్వదా పాటిస్తాను నా పట్ల విశేష ఆదరాభిమానాలు కురిపిస్తూ, అనవరతము నన్ను ఆశీర్వదిస్తూ, నా పురోగమనానికి పూల బాటలు వేస్తున్న ప్రేక్షక మహాశయులకు నా మనఃపూర్వక కృతజ్ఞతాంజలులు పండుగ శుభ సమయంలో నా హృదయాభి వందనములు.

నోము

నేను పధ్నాలుగు ఏండ్ల నుంచి వైవిధ్యం వున్న పాత్రలను పోషిస్తున్నది యదార్థమే అయినా, ఎ వి ఎమ్ వారి ''నోము'' చిత్రం నా నట జీవితంలో కొత్త మలుపును తెచ్చిపెట్టింది.

భయం... ఆశ్చర్యం

పురాణ పాత్ర అందులోనూ కృష్ణుడుగా నన్ను నటించమని చెరుకూరి ప్రకాశరావుగారు అడిగినప్పుడు, నేను భయపడ్డాను మొదటి రోజు షూటింగు పూర్తయ్యేంతవరకు, దర్శకుడు పి ఎస్ రావ్‌గారు 'బావున్నావు .రామకృష్ణ' అని చెప్పేంతవరకు నాకు ధైర్యం చాలలేదంటె నమ్మండి.

ఏకలవ్య శిష్యరికం

కలియుగ దేవుడుగా శ్రీ రామారావుగారిని యావద్భారతం అంగీకరించిన నిజాన్ని ఎవరూ కాదనలేరు. నేను కృష్ణుడుగా రంగు పూసుకుని, షాటుకు సిద్ధపడినప్పుడు, నా మనసులో అన్నగారే ధైర్యాన్ని పురికొల్పినట్టు భావించి, పాత్రను పోషించడానికి ప్రయత్నించాను. ''యశోదకృష్ణ'' విడుదలై, నన్ను ప్రేక్షకులు ఆశీర్వదించినప్పుడు, నా మనసులో ''నటరత్న''గారికి నమస్కరించాను. నేను ఆయనకు ఏకలవ్య శిష్యుడ్నిగా భావించాను.

సురేష్‌లో స్థానం !

సురేష్ రామానాయుడుగారి పిలుపు రాగానే, నా ఆనందానికి అవధులు లేవు ''అమ్మాయిల



తారాపథంలోకి ఎగబాకిన రామకృష్ణ

శపథం'' చిత్రంలో హాస్యంతో నిండిన పాత్రను పోషించాను ఆ పాత్రకు కూడా నేను న్యాయం చేసినట్టు, అభిమానులు వుత్తరాలు రాశారు.

అలాగే ''మాయామశ్చీంద్ర, పూజ'' చిత్రాలలో నా నటన్ను మెచ్చుకుంటూ, అనేకులు వుత్తరాలు రాశారు ''దేవుడే దిగివస్తే'' చిత్రంలోని నా నటనకు వచ్చే వుత్తరాలను నేనే నమ్మలేకపోతున్నాను

ఉత్తరాల సారం

రోజూ నాకు వంద వుత్తరాలు వస్తుంటాయి. నన్ను మంచి పాత్రలను ఎంపిక చేసుకోండి అని కొందరు, పాపులర్ సంస్థల్లో పని చెయ్యండని మరి కొందరు, వుత్తమ దర్శకుల వద్ద పని చెయ్యండి అని యింకొందరు యిచ్చే సలహాలను తు చ. తప్పక పాటించే పథకాన్ని ఏర్పాటు చేసుకొన్నాను.

మార్పు... మూడు కారణాలు !

నా నట జీవితంలో యింత పెద్ద మార్పు రావడానికి మూడు కారణాలు కనిపిస్తున్నాయి.

ఉత్తమ సంస్థల్లో పని చెయ్యడం, అత్యుత్తమ దర్శకుల వద్ద పని చెయ్యడం, వుత్తమ ప్రేక్షకుల అభిమానాన్ని ఆర్జించడమే నే చెప్పిన మూడు కారణాలు

భాగ్యము !


ప్రస్తుతం నేను విశ్వనాథ్, విఠలాచార్య, బాపు, దాసరి, ప్రత్యగాత్మ, లాల్ వంటి మేధావుల వద్ద వెరైటీ పాత్రలను పోషిస్తున్నాను. ఇలాంటి సంఘటన కన్నా మించిన భాగ్య మేముంటుంది ?


నా నటనలోని మంచిని మెచ్చుకునే ప్రేక్షకులు, తప్పును కూడా విమర్శించి నా ప్రగతిని ప్రోత్సహించ గలరని నమ్ముతున్నాను


హార్లిక్స్: ఛాంపియన్లను తయారుచేసే పుష్టికర ఆహారం.
హార్లిక్స్ కుటుంబంలోని ఛాంపియన్ 'రాజు'ని చూడు.
రోగనిరోధక శక్తిని కల్గించి నిత్యం ఆరోగ్యాన్ని కాపాడుతుంది.
మంచి ఆరోగ్యం—రోజూ అభ్యాసం వల్ల రాజు ఛాంపియన్ అయ్యాడు. అతనలా వుండేందుకు సుచిత్ర రోజూ అతనికి సరైన బలవర్ధక ఆహారం హార్లిక్స్ నిస్తుంది. ఇది అతని ఆరోగ్యభీమా అంటుంది.
జీవనాధార మాంసకృత్తులతోనూ, శక్తినీ బలాన్నీ యిచ్చే పోషక పదార్థాలతోనూ హార్లిక్స్‌ని తయారు చేశారు.
అందుచేతనే మారేళ్ళకు పైగా తల్లులూ, డాక్టర్లూ హార్లిక్స్‌ని నమ్ముకున్నారు.
దీనిలో ఆరోగ్యముంది.
హార్లిక్స్
మంచి పుష్టికరమైనది
హార్లిక్స్ రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కు.
Horlicks
THE IDEAL FOOD DRINK FOR ALL AGES
"నేనెరిగిన ఆరోగ్యవంతమైన కుటుంబాలు హార్లిక్స్‌ని నమ్ముకున్నాయి.
సహజమైన మాంసకృత్తులూ, కార్బోహైడ్రేట్లూ, ఖనిజాలూ, విటమిన్లతో హార్లిక్స్‌ని ప్రత్యేకంగా రూపొందించారు. ఇది రోగనిరోధక శక్తిని కల్గించి, నిన్ను ఆరోగ్యంగా వుంచుతుంది."

మీరు చవిచూసే ప్రతి హనీ బీ బ్రాంది
గుటకలోనూ ఫ్రాన్సు యొక్క చిన్న భాగం ఉంది















హనీబీ బ్రాందీ చవిచూడండి. ఒక్కసారి
ఫ్రాన్సుకి వెళ్ళిన అనుభవాన్ని పొందండి

ఏరికోరిన ఫ్రెంచి,
భారతదేశపు
ద్రాక్షపళ్ళ
బ్రాందీలలోంచి
ఉత్కృష్టంగా బ్లెండ్లు
చేయబడినది:



హనీ బీ
బ్రాంది



మార్కెట్ చేయువారు
హెర్బర్ట్ సన్స్ లిమిటెడ్

dCP/HBB/2 • Tel.

ఆదుర్తి ఆఖరి మాట !

ఆదుర్తి అకాల మరణం తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటు అనేడి అభిప్రాయంతో అందరూ ఏకీభవిస్తారు. ఆయన మరో నాలుగు రోజుల్లో మరణిస్తారని తెలుసేమో, ఏముంది మనిషి జీవితంలో అనేవారు, బెంగుళూరులో ఆదుర్తి చిత్రం వస్తున్నదంటె, ప్రేక్షకులు వేయి కండ్లతో ఎదురు చూచిన రోజులు ఎన్నో వున్నాయి.

''మహాకవి క్షేత్రయ్య'' చిత్రాన్ని రజతోత్సవ చిత్రం చెయ్యడానికి ఆదుర్తి శపథం చేశారు. ఆయన వెలిబుచ్చిన అభిప్రాయాన్ని నిజం చెయ్యగల ప్రతిభ ఒకరిద్దరికి మాత్రమే వుంది. ఆదుర్తి ఆఖరి మాటను నిజం చెయ్యగల మంచి మనసు ఆంధ్ర ప్రేక్షకులకు వుంది.

దివంగతుడైన మంచి మనిషిని తేలేని మనం, ఆయన మాటనయినా మన్నించగలిగితే, ఆత్మ శాంతిస్తుంది.

సి ఎస్ రావ్ దర్శకత్వం !

''మహాకవి క్షేత్రయ్య'' చిత్రాన్ని సుందర చిత్ర కావ్యంగా రూపొందించే బాధ్యతను, సి ఎస్ రావు స్వీకరించారు.

''మహాకవి క్షేత్రయ్య'' వర్క చిత్రాన్ని ఆదుర్తి చిత్రీకరించిన విభాగాన్ని, సి ఎస్ రావ్‌గారు వీక్షించారు. చూచి ఏమన్నారు అని ఆదినారాయణరావు గారిని అడిగాను.

''చాలా బావుంది ఇట్ యీజ్ సింప్లీ సుపర్బ్'' అన్నారు అని ఆదినారాయణరావు చెప్పారు.

నాలగవ షెడ్యూలు

అక్టోబరు 16 నుంచి నాలగవ షెడ్యూలు పధ్నాలుగు రోజులు జరగడంతో, చిత్రం మూడు వంతులు పూర్తయింది అన్నారు, అంజలీదేవి.

నవరస నాయకుడు

''క్షేత్రయ్య'' పాత్రలో నవరసాలున్న విజాన్ని అక్కినేని తన అభినయంలో స్పష్టం చేస్తున్నారు. ''మహాకవి'' అనగానే, ఒక వర్గానికి మాత్రమే క్షేత్రయ్య పరిమితమై వుంటాడని సందేహించే ప్రేక్షకులు, ''కాదు అందరినీ ఆకర్షించే ఆణిముత్యము'' అని అంగీకరించగలరని, నాగేశ్వర రావుగారు చెప్పారు.

సమిష్టి కృషి

''క్షేత్రయ్య'' చిత్రాన్ని ''నభూతో నభవిష్యతి''గా రూపొందించే బాధ్యతను ఆదినారాయణ రావు, అక్కినేని, ఆరుద్ర, స్వామి, ఏ కె శేఖర్, నాలి, సి ఎస్ రావ్‌గార్లు స్వీకరించి, ఎవరు గొప్ప అనే విధంగా వారి శాఖల్లో ప్రతాపాన్ని ప్రదర్శిస్తున్నారు.

మహా యజ్ఞం !

విఖ్యాత నటీనటులు మంజుల, అంజలీదేవి, జయసుధ, ప్రభ, రాజబాబు, రావు గోపాలరావు, ప్రభాకరరెడ్డి, ధూళిపాళ, హేమలత, రాధాకుమారి, గిరిబాబు, కాంతారావు, కృష్ణకుమారి పాల్గొంటున్న ''మహాకవి క్షేత్రయ్య''ను మహా యజ్ఞం అనడంలో అతిశయోక్తి లేదు.

సంక్రాంతి కానుకగా తారకరామ, శ్రీ తారక రామ, నవభారత్ విడుదల చెయ్యగలరు. అప్పుడు చేస్తేనే ''ఛారమ్'' వుంటుంది.



''దొరలు—దొంగలు''లో రంగనాథ్, వాణి

విశిష్టమైన భూమికలో జానకి

భారత చలనచిత్ర రంగం గర్వించదగ్గ ఉత్తమ నటి మన ''షావుకారు'' జానకి.

ఆమె ఎంపికచేసే పాత్ర ప్రత్యేకతను, విశిష్టతను బడసియుంటుంది. అందుకే, ''షావుకారు'' తక్కువ తెలుగు చిత్రాలలో కనిపించడం జరుగుతూ వుంది.

జయవాణి ఆర్ట్స్ గుహనాథన్ కథ ఆధారంగా నిర్మిస్తున్న ''అదృష్టవంతురాలు'' చిత్రంలో జానకి అపురూపమైన పాత్రను పోషిస్తున్నారు. ఆ పాత్రను ''షావుకారు'' మాత్రమే పోషించగలరు గాబట్టే, నిర్మాతలు ఆమెను పెట్టారు.

మేకప్ వీర్రాజు నిర్వహణలో, చక్రవర్తి దర్శకత్వంలో త్వరితంగా తయారవుతున్న ''అదృష్టవంతురాలు'' చిత్రానికి వీటూరి రచన్ను, కళాకార్ కళను, సత్యం సంగీతాన్ని, పి ఎస్ ప్రకాష్ ఛాయను, బాపయ్య ప్రొడక్షన్ను నిర్వహిస్తున్నారు.

ముఖ్య పాత్రలను చలం, ప్రభ, సత్యనారాయణ, ఉదయచంద్రిక మరియు నాగభూషణం పోషించ, అతిథి నటులుగా జగ్గయ్య, రాజబాబు, రమాప్రభ కనిపిస్తారు.

హేరంబ చిత్ర మందిర్ !

ఈ చిత్ర నిర్మాణ సంస్థను నాచు శేషగిరిరావు స్థాపించారు. ప్రజాదర్శకుడు, అగ్రదర్శకుడు అని పరిశ్రమచేత, ప్రజలచేత కీర్తింపబడుతున్న కె విశ్వనాథ్ ఈ చిత్రానికి దర్శకుడు మరియు కథకుడు.

మాంగల్యానికి మరో ముడి

అని చిత్రానికి పేరు యిడినట్టు, దర్శకుడు విశ్వనాథ్‌గారు చెప్పారు. స్త్రీకి మూడుముళ్ళు వెయ్యడంతోబాటు, అనురాగ ఆప్యాయతలు, ఆదరణ ఆత్మీయతలు, ప్రేమానుబంధాలు అనేడి మరో ముడి అవసరము అనేడి న్యాయబద్ధమైన ఆశయంపై అల్లబడిన కథ గావడంచేత ''మాంగల్యానికి మరో ముడి'' అనేడి పేరు సముచితమైనది.

ఇది అంతర్జాతీయ మహిళా సంవత్సరం. మహిళల అభ్యుదయానికి, శ్రేయస్సుకు వుపకరించే చక్కటి యితివృత్తం గొన్న ''మాంగల్యానికి మరో ముడి'' చిత్రం సమాజంలో స్త్రీకి వున్న స్థానాన్ని, వుండాల్సిన స్థాయిని నిరూపించేదిగా వుండి, తెలుగింటి ఆడపడుచుల సౌశీల్య పాతివ్రత్యాన్ని అలుసుగా పరిగణించే అహంకారులను గంభీరంగా ఎదుర్కొనే ధైర్యాన్ని పొందియున్నది.

జయప్రద అదృష్టవంతురాలు

విశ్వనాథ్‌గారి దర్శకత్వంలో జయప్రదకు యింతటి గొప్ప పాత్ర రావడం తన జీవిత అదృష్టంగా ఆమె భావించారు. ''మాంగల్యానికి మరో ముడి'' చిత్ర నాయికగా జయప్రద రాణించగలిగితే, తెలుగు చిత్ర రంగంలో ఆమె స్థానం అన్యాక్రాంతం కాకుండా వుంటుంది.

కథానాయకుడుగా రామకృష్ణ, ప్రతినాయకుడుగా దేవదాస్ నటిస్తున్న ఈ చిత్రంలో అల్లు రామలింగయ్య, లక్ష్మీకాంత్, మిశ్రో, రమాప్రభ, జయమాలిని, ఛాయాదేవి,మూర్తి సహాయ పాత్రలను పోషిస్తున్నారు.

జయసుధ, గుమ్మడిగార్లు గెస్టులే అయినా బెస్టు వేషాలను వేస్తున్నారు.

''మాంగల్యానికి మరో ముడి'' చిత్రానికి గొల్లపూడి రచన్ను, మహదేవన్ సంగీతాన్ని, భాస్కరరాజు కళను, రామచంద్రయ్య ఛాయను, బాబురావు కూర్పును, అప్పారావు సహకార దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు.

అక్టోబరు ఏడున షూటింగు ఆరంభమైంది. శ్రీశిరీష్ విడుదల



"ఎదురులేని మనిషి"లో పద్మప్రియ, వాణిశ్రీ

సినిమా

త్రివిక్రమరావు చిత్రంలో శోభన్

అనగానే మనకు నందమూరిగారి సోదరులా అనే సందేహం వస్తుంది. కానీ ఈ త్రివిక్రమరావు వేరు వారు యన్. త్రివిక్రమరావైతే, వీరు టి త్రివిక్రమరావు వీరు విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ అనే చిత్ర నిర్మాణ సంస్థను స్థాపించి, ఆ బ్యానరుపై తాము నిర్మిస్తున్న రంగుల చిత్రంలో శోభన్‌బాబును హీరోగా ఎన్నుకున్నారు. అతనికి జోడుగా మంజుల, జయసుధ, అతనికి తోడుగా రోజారమణి, అంజలీదేవి, రాజబాబు, సత్యనారాయణ, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, సాక్షి రంగారావు నటిస్తున్నారు

ఉత్పత్తి పెంచండి !
ధరలు తగ్గించండి !!

కృష్ణ దర్శకత్వం

మళ్లీ ఇదేమిటి అనే సంశయం కల్గిందా! ఈ కృష్ణ లోగడ "ఖైదీ బాబాయ్" చిత్రానికి దర్శకత్వం వహించిన వ్యక్తి. పేరు టి. కృష్ణ ఈతని నిర్దేశకత్వంలోనే పై చిత్రం నవంబర్ 1వ తేదీ నుంచి, 12వ తేదీ వరకు తొలి షెడ్యూల్ జరుగుతుంది. మొదటి షెడ్యూల్లో దాదాపు అందరు ఆర్టిస్టులు పాల్గొంటారు. కొన్ని పాటల చిత్రీకరణ కూడా జరుగుతుంది

యస్ పి, సుశీల, వాణి

ఈ చిత్రానికి సంబంధించిన మూడు పాటలను వరుసగా అక్టోబర్ 9, 10, 11 తేదీలలో రికార్డ్ చేసారు సంగీత దర్శకులు మహదేవన్. ఒక పాటను యస్ పి బాలసుబ్రమణ్యం, సుశీల, వాణీజయరాం పాడారు చిత్రంలో ఈ పాటను శోభన్, జయసుధ, రోజారమణిల మీద చిత్రీకరిస్తారు మరో రెండు పాటలను బాలు, సుశీల పాడారు ఇందులో ఒక పాటను మంజుల, శోభన్‌ల మీద, మరొక పాటను శోభన్,జయసుధలమీద చిత్రీకరించడం జరుగుతుంది అన్నారు నిర్మాత త్రివిక్రమరావు, దర్శకుడు కృష్ణ.

జి కె రాము ఛాయాగ్రహణ దర్శకత్వం, కుదరవల్లి నాగేశ్వరరావు కళాదర్శకత్వం, సత్యానంద్ సంభాషణా కర్తృత్వం ఈ చిత్రానికి ప్రత్యేక అలంకారాలు.

నిజం నిద్దరపోదు !

ఇది లోగడ బాపిరాజు సన్స్ సమర్పించు శ్రీ విజయలక్ష్మి నరసింహా ప్రొడక్షన్స్ వారు నిర్మిస్తున్న చిత్రానికి పెట్టిన క్రొత్త పేరు. లోగడ "దేవుడు యిచ్చిన చెల్లెలు" పేరుతో దాదాపు 12 రీళ్ళు పూర్తయింది ఈ చిత్రం. ఇప్పటికి నాల్గు పాటలు రికార్డ్ చేయడం, అందులో రెండు పిక్చరైజ్ చేయడంకూడా జరిగింది. మరో రెండు పాటలను త్వరలో రికార్డ్ చేయాలన్నారు నిర్మాత టి. గోవిందరాజు.

అయిదింటికి ఆధిపత్యం

పాటల రచయితగా, మాటల కర్తగా రాజశ్రీ బోలెడు పేరు గడించారు. ఈ చిత్రంలో అయిదు శాఖలకు ఆధిపత్యం వహిస్తున్నారు (కథ, మాటలు, పాటలు, చిత్రానువాదం మరియు దర్శకత్వం.)

"నిజం నిద్దరపోదు" చిత్రంలో రామకృష్ణ దొంగగా వుండి మనసున్న మనిషిగా మారిన మంచి పాత్రను పోషిస్తున్నారు ప్రధాన పాత్రలను మమత, సుమిత్ర, మురళీమోహన్, అల్లురామలింగయ్య, ధూళిపాళ, త్యాగరాజు, గిరిజ, కృష్ణకుమారి, జయమాలిని పోషిస్తున్నారు.

సెంటిమెంట్‌తో క్రైమ్ మిళితమైన కథ కావడంచేత "నిజం నిద్దరపోదు" అనెడి పేరు "దేవుడు యిచ్చిన చెల్లెలు" కన్నా ఎన్నో రెట్లు మెరుగ్గా వున్నదనెడి కథకుడి వాదం సమంజసంగా వుంది పూర్ణా పిక్చర్స్ విడుదల

మంచిమారాజు !

"రాజు వెడలె" పేరు అసంఖ్యాక ప్రేక్షకులకు నచ్చలేదని శ్రీలక్ష్మి ప్రొడక్షన్స్‌కు వచ్చిన ఉత్తరాల పర్యవసానమే "మంచిమారాజు" అనెడి పేరు నిర్ణయించడం జరిగింది, అన్నారు నిర్మాత పూర్ణచంద్రరావు

శోభన్‌కు వెరైటి !

హీ–మాన్‌కు వెరైటీవేషం లభించింది. హాస్యం, శృంగారం, కరుణరసం నిండిన గమ్మత్తయిన పాత్రను శోభన్ పోషిస్తున్నారు.

నవంబరు పదినుంచి షూటింగు ప్రారంభమయ్యే "మంచిమారాజు" చిత్రానికి విజయదశమి నాడు, ఆత్రేయ రాసిన, బాలు పాడిన పాటను, మహదేవన్ రికార్డ్ చేశారు

"మ మా రా" చిత్రానికి సత్యానంద్, కన్నప్ప, జి. వి సుబ్బారావు, బాలు వరుసగా రచన్ను, ఛాయను, కళను, కూర్పును నిర్వహిస్తున్నారు తాతినేని రామారావు దర్శకుడు.

లక్ష్మి ఫిలింస్ ద్వారా విడుదలయ్యే ఈ వర్ణ చిత్రంలో జయసుధ, జయప్రద, సత్యనారాయణ, రాజబాబు ముఖ్య పాత్రధారులు. **శ్రీనివాస్** ●

వచ్చింది! క్రొత్తగా విజయ్ 24-24-0

ఇస్తుంది మీకు పుట్లకొలది పంట



మన రాష్ట్రంలోని నేలల్లో భాస్వర లోపం విస్తారంగా ఉంది. అధిక దిగుబడులు రాబట్టాలంటే ఈ ప్రాంతాల్లోని పొలాల్లో నత్రజనితో పాటు హెచ్చుమోతాదుల్లో భాస్వరపు ఎరువులను కూడా వేయాల్సి ఉంటుంది. ఈ అవసరాన్ని గుర్తించి మద్రాస్ ఫర్టిలైజర్స్ సంస్థ క్రొత్తగా విజయ్ 24-24-0 ను ప్రవేశపెట్టింది.

విజయ్ 24-24-0 యూరియా, అమ్మోనియా భాస్వరాలు కలిగియున్న రసాయనిక ఎరువు. ఇందులో నత్రజని, యూరియా, అమ్మోనియా రూపాల్లో ఉంది. భాస్వరం అంతా నీటిలో పూర్తిగా కరిగే రూపంలో ఉంది. ఈ విధంగా క్రొత్త విజయ్ 24-24-0 వరిపైరుకు, తక్కువ కాలంలో పంటకువచ్చే ఇతర పైర్లకు అన్నివిధాల తగిన ఎరువు.


విజయ్ 24-24-0 వ్యవసాయ శాఖవారి సిఫార్సుల ప్రకారం అన్ని పైర్లకు అనువైనది.

విజయ్ 24-24-0, నాణ్యమైన ఎరువుల ఉత్పత్తికి పేరెన్నికగన్న మద్రాస్ ఫర్టిలైజర్స్ వారిచే తయారుచేయబడింది.

మీ హితుడు
స్నేహితుడు
విజయ్

VIJAY
MADRAS FERTILIZERS

మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
మద్రాస్ 600 068



రాలిన ముత్యాలు

.........శ్రీ సోమసుందర్.........

పంచపదుల మదుముల్లోంచి
అటూ ఇటూ తోసుకు పారింది
గరళంలా, విషంలా,
కూవ్ రివర్‌లా
మహాకవిత్వం పేరుతో
విదూషకుని వెకిలితనం

వారఫలం

మహేష్

7-11-1975 శుక్రవారంమొదలు 13-11-1975 గురువారం వరకు

మేషం—: వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు— అనుకూలమైన వార్తలను వింటారు. దైవ కార్యాలు నెరవేరతాయి.

వృషభం:— మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో రావలసిన డబ్బు అందుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం:— భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. ప్రయాణాల్లో శ్రమకు గురికాగలరు. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన వ్యయం చేస్తారు.


కర్కాటకం:— మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కల్గుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి వారం ఆఖరులో మీరు శ్రమపడినా, ఫలితం దక్కదు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది పుణ్యకార్యాలు నెరవేరతాయి.

సింహం :— వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. పోటీ వారితో మాటపట్టింపులు తగవు. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకుంటారు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

కన్య :— మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాలలో మీ కృషి రాణిస్తుంది. ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

తుల:— అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం

మీ మరుగుదొడ్డిని చూసి మీకే సిగ్గుగా ఉందా?



మనలో ఎంతో మంది మన మరుగుదొడ్డి పరిస్థితిని చూసి ఇబ్బంది పడుతూంటారు. అదే ఒక సమస్య అయినట్లు. కానీ అంతకన్నా మించినది ఏమిటంటే:

అశుభ్రమైన మరుగు దొడ్డి క్రిములకు జీవనగృహం, రోగాలకు మూలాధారం. మీ కుటుంబం యొక్క ఆరోగ్యానికి ఒక గండం.

అందుకే అలాంటి అవకాశం రానివ్వకండి. మీ మరుగుదొడ్డి శుభ్రంగా ఉందని నిశ్చయమేనా? ప్రతి ఉదయం వస్తూ కూడా, మీ పనివాడు సరిగా శుభ్రపరుస్తున్నట్లేనా? లేక హడావిడిగా చేసేస్తున్నాడా? వీటిలో మీకు ఏమైనా అనుమానాలు ఉంటే, నివారణోపాయం స్యానిఫ్రెష్!

స్యానిఫ్రెష్–మరుగు దొడ్డిని బాగా శుభ్రపరిచేది

స్యానిఫ్రెష్ 3 విధాలుగా పనిచేస్తుంది:

1. స్యానిఫ్రెష్ మరకలను పోగొడుతుంది.

స్యానిఫ్రెష్ మీ మరుగు దొడ్డిని బాగా శుభ్రపరుస్తుంది. ఎలాంటి మరకలనయినా పోగొట్టే శక్తివంతమైన అంశాలను కలిగినది. తుప్పు మరకలను కూడా మాయం చేస్తుంది. మీ మరుగు దొడ్డి పరిశుభ్రంగా మెరుస్తూంటూంది!

2. స్యానిఫ్రెష్ క్రిములను సంహరిస్తుంది.

అశుభ్రమైన మరుగు దొడ్డి అంటే హానికరమైన క్రిములకు జన్మస్థలం. మామూలు ఫినాయిల్ ఇవ్వలేని రక్షణను స్యానిఫ్రెష్ మీకు ఇస్తుంది. మీ కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

3. స్యానిఫ్రెష్ చెడువాసనలను నిర్మూలిస్తుంది.

మరుగు దొడ్డిలో చెడువాసనలు చిందుతూంటాయి. ముఖ్యంగా, గాలి సరిగా ప్రసరించని వాటిలో. అందుకే స్యానిఫ్రెష్‌లో శక్తివంతమైన డియోడరెంటు కూడా ఉంది. అది చెడువాసనలను నిర్మూలించి, మంచి వాతావరణాన్ని సృష్టిస్తుంది.

స్యానిఫ్రెష్ వాడకం చాల సులభం!

నిజానికి మీరు చేసేదేమీ లేదు. మొదట మరుగు దొడ్డిని ఫ్లష్‌చేసి స్యానిఫ్రెష్‌ను మరుగు దొడ్డి లోపల అంతా విరివిగా చల్లండి. 3-4 గంటలు అలా ఉంచండి. రాత్రి అంతా అయితే మరీ మంచిది. తర్వాత మళ్లీ ఫ్లష్ చేయండి. ఫ్లష్ పనిచేయకపోతే ఒక బకెట్టు నీళ్ళని వదలండి. ఇప్పుడు మీ మరుగు దొడ్డి ఎంత శుభ్రపడిందో మీరే చూడండి!

స్యానిఫ్రెష్ ఎప్పుడు ఎన్నిసార్లు వాడాలి? ఎన్నటికీ వాడుతూండండి–ప్రతి రోజూ!



మీకు అసహ్యమైన పనిని చేసి, మీ మరుగు దొడ్డిని శుభ్రంగా ఉంచుతుంది!

బల్సారా
—సౌఖ్యమైన జీవనానికి అధునాతన సాధనాలు
BALSARA బల్సారా అండ్ కంపెని (ప్రై) లి.
43, వగస్‌దాస్ హస్టర్ రోడ్, బొంబాయి-400 023.

CHAITRA BLS-85 TEL

పొట్టతిప్పలు

రక్తదానం అనేది ఉదారంగానూ, చావు బ్రతుకుల మధ్య వూగిసలాడేవారి ప్రాణాలను కాపాడాలనే ఉత్సాహంతోనూ జరగడం లేదని, అది ముఖ్యంగా బ్రతుకుతెరువు కోసమే జరుగుతున్నదని, డాక్టర్ డి. రాజ్యలక్ష్మిగారన్నారట. పొట్ట కూటి కోసం రక్తం అమ్మేవారి సంఖ్య ఎక్కువ ఉన్నట్టు ఆమె అన్నారట. 300 సి.సి.ల రక్తానికి పది రూపాయలు ఇస్తున్నట్టు ఆమె చెప్పారట. హైదరాబాద్‌లో 3,202 మంది, ఉస్మానియా ఆసుపత్రిలోనూ, 3,737 మంది గాంధి ఆసుపత్రిలోనూ, 3,695 మంది ప్రభుత్వ ఆసుపత్రిలోను, 1,095 నిలోఫర్ ఆసుపత్రిలోనూ రక్తదానం యిచ్చిన వారంతా డబ్బు కోసం, పొట్ట గడవడం కోసం రక్తదానం చేసినవారేనని, రక్తం కేవలం సహాయార్థం దానం చేసిన వారి సంఖ్య చాలా కొంచమే ఉందనీ కూడా ఆమె అన్నారట.

హిట్లర్ వేడుకలపై నిషేధం

పశ్చిమజర్మనీలో ఓ మద్యపాన శాల యజమాని హిట్లరు జన్మదినోత్సవాన్ని జరుపుతూ తన శాలను అలంకరించి వేడుక చేసినందుకుగాను ఆయనకు అక్కడి ప్రభుత్వం 2,100 మార్కులు అపరాధం విధించిందట. అంతేగాక, ఈ విందు జరపడంలో తోడ్పడిన ఆ 'శాల'' పనే జరుకుకూడా 750మార్కులు అపరాధంపడిందట. పశ్చిమ జర్మనీ చట్టాన్ని వీరు ఉల్లంఘించి యీ హిట్లరు వేడుకలు జరిపినట్టు నేరారోపణ జరిగిందట.

బాంబుల బూచి


మింస్‌లో ఓ 17 ఏళ్ల అమ్మాయి తను చదువుకొనే స్కూలులో పరీక్షలు పెట్టినప్పుడు ఓ పబ్లిక్ టెలిఫోన్ నుంచి ఆ స్కూలు హెడ్ మాస్టరుకు ఫోను చేసి ''మీ స్కూల్లో బాంబు పెట్టారెవరో'' అని భయపెడుతూండేదట. దాంతో ఆ రోజు స్కూలుకు సెలవు ఇస్తూండేవారట. ఈ విధంగా ఆమె పదిసార్లు హెడ్ మాస్టరునదరగొట్టి పరీక్షలు వాయిదా వేయించి, పదకొండోసారి అదే పని చేయబోతూ పోలీసులకు దొరికిపోయిందట.

ప్రాణం విలువ

అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్‌పై గత సెప్టెంబరు నెల మొదటి ఇరవై రోజుల్లోనూ మూడు వందల ఇరవై సార్లు హత్యా ప్రయత్నాలు జరిగాయట. ఆయన్ను చంపిన వారికి పాతికవేల డాలర్లు బహూకరిస్తానని హంతకులకు ఆశకూడా చూపినట్లు వార్తలు తెలియజేశాయట. రోజులో ఎనిమిది గంటలు భోజన విశ్రాంతి, నిద్రలకు తీసేస్తే మిగతా పదహారు గంటల కాలంలోనూ ప్రతి గంటా ఆయన్ను చంపే ప్రయత్నాలు జరిగాయన్నమాట

వాజూకైన దొంగతనం

బెంగుళూరు ఎవెన్యూ రోడ్డు ప్రాంతంలో భవానీసింగ్ అనే ఆయన నిలబడి ఉండగా ఎవరో ఓ పెద్దమనిషి ఆయన వద్దకు వెళ్లి ''మీ చొక్కా వెనక ఏదో అంటుకుంది చూడండి సార్!' అన్నాడట. భవానీసింగ్ అరెరె అనుకుంటూ ఓ కుళాయి వద్దకు వెళ్లి చొక్కాను ఆ భాగంలో కాస్త రుద్దామని చేతిలో సంచి పక్కన పెట్టి రుద్దింపు పని చూసుకునిటు తిరిగేసరికి పక్కన పెట్టిన సంచి లేదట. ఆ పెద్దమనిషి లేడు. ఆ సంచిలో 13,422 రూపాయలున్నాయట. మరిహనేం! సింగుగారి చొక్కా రుద్దించుకొనేలోగా ఆ మనిషి సంచితోసహా తోక రుద్దించుంటాడు.



వారఫలం

చేస్తారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతిలభిస్తుంది. స్త్రీలకు——సంతోషకరమయినవార్తలను వింటారు. వినోద కాంక్షేపిల్లో పాల్గొంటారు.

వృశ్చికం:— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. ఏ వ్యవహారంలోను మొగమాటాలకు లొంగిపోవడం తగదు. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు.

ధనుస్సు :— ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో మున్ముందుగా వ్యక్తులను కల్పించుకుంటారు. అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అలంకార వస్తువులు కొంటారు.

మకరం :— ప్రయోజనం లేని శ్రమ కలుగుతుంది. మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

కుంభం :— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో అధిక వ్యయం జరుగుతుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వినోద కాంక్షేపాల్లో పాల్గొంటారు.

మీనం—: ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో చికాకులు ఏర్పడతాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. వ్యతిరేకమైన వార్తలను వింటారు.



అతి అనావృష్టి

యం. నరేంద్ర

"సార్! వెల్లిగాం..."

సైకిల్ని గోడవారగా నిల్చోబెట్టి వరండా మెట్లెక్కుతూ అరిచాడు వెంకటేసు.

మిట్టమధ్యాహ్నం. సమయం ఒంటిగంట యిందని తెలియజేస్తూ, ఫ్యాక్టరీ సైరను గొంతు చించుకోడానికి ప్రారంభించడమూ, ముగించడమూ గూడా అయిదు నిమిషల క్రిందటే జరిగింది.

''వెల్లిగాం సార్!''—ఏ కూ రెస్పాన్స్ రాకపోయేసరికి గొంతు కాస్త హెచ్చించి యింకోసారి అరిచాడు వెంకటేసు.

కాస్సేపటికి పల్చటి డోర్ కర్టెనుకు అవతల పూచిన పొదరిల్లులాంటి లావుపాటి ఆడ శరీరం కదలాడింది—''అయ్యగారు భోజనం చేస్తున్నారయ్యా! కాసేపాగు...''

సన్నని కీచుగొంతుకలోనుంచి ఈమాటల్ని ప్రసారంచేసి, ఆ ఆకారం గృహాంతర్భాగంలోకి జారిపోయింది.

ఒకసారి వరండావంతా కలయజూచి గోడ వారగా వేయబడివున్న బెంచీపైన కూలబడ్డాడు వెంకటేసు. కాకీఫాంటు జేబులోనుంచి చేతిగుడ్డను పైకిలాగి, ముఖానికి, గొంతుకకు పట్టిన చెమటను తుడుచుకున్నాడు. ముంజేతిపైన కొత్తవాచీ కనిపించడంతో అతడి మనసు లక్ష్మిపైకి వెళ్ళింది. అది పెళ్ళిలో మామగారు పెట్టిన వాచీ. పెళ్ళయి యింకా వెలరోజులు నిండలేదు.

నవభారత్ ప్రచురణలు

* పాఠకులకు ఎంతో ఇష్టం!
* గ్రంథాలయాలకు ఎంతో అందం!!
* పుస్తక విక్రేతలకు ఎంతో లాభం!!!

★ ★ ★

పుస్తకప్రియ

సాహిత్య అభిమానుల ప్రత్యేక అనుబంధం

యువతీ యువకులకు నవభారత్ వారి దీపావళి ప్రేమకానుక!

డాక్టర్ జి. సమరం రచించిన సమగ్ర సెక్స్ సమస్యల ప్రామాణిక గ్రంథం!!

సెక్స్ సైన్స్ విడుదల!

ఆరోగ్యంగా, ఆనందంగా భార్యభర్తలు సంసార జీవితం గడపడానికి కావలసిన సెక్స్ విజ్ఞానం అందించే మహత్తర ప్రామాణిక సెక్స్ పుస్తకం 'సెక్స్ సైన్స్'! సిగ్గుపడి, భయపడి, జీవితాన్ని నరకం చేసుకునే యువతీ యువకులకు, ప్రతి తల్లికి, ప్రతిచెల్లికి, ఇంట్లో అందరికి కావలసిన సెక్స్ విజ్ఞానాన్ని అందించే పుస్తకం "సెక్స్ సైన్స్"! వెల: రూ. 7—50.

- జననేంద్రియాల తీరు తెన్నులు
- రజస్వల కాకముందు కలిగే సంకోచాలు
- మొదటిరాత్రి అనుభవాల గందరగోళం
- రతిలో పరాకాష్ఠ, సుఖప్రాప్తి, దీన్నిగురించిన సందేహాలు.
- రతినిషేధాలు, హస్త ప్రయోగం, స్వప్న స్ఖలనాలు.
- బ్రహ్మచర్యం నిజంగా ఆరోగ్యకరమా?
- కొన్ని సెక్సు వింతలు, శాడిజం వగైరాలు
- యుక్త వయస్కుల సమస్యలు.
- నపుంసకత్వం, అంగస్తంభన వైఫల్యం
- సుఖవ్యాధులు—చికిత్స
- బహిష్టు సమయంలో సమస్యలు
- పురుషులలోని, స్త్రీలలోని వంధ్యత్వం లోపాలు.
- వేసెక్టమీ వల్ల కామవాంఛ తగ్గుతుందా?
- కనబోయే తల్లికి కలిగే అనుమానాలు
- అనారోగ్యంలో సెక్సు అనుభవం పొందవచ్చా?

మీ పడక గదిలో చీకటిని తొలగించే చిన్న జ్ఞానదీపం "సెక్స్ సైన్స్"

నవభారత్ వారి నూతన ప్రచురణలు

బందీ	—	యద్దనపూడి సులోచనారాణి	7—50
అందరూ యువకుడా? దారి ఇటు	—	,,	6—00
లబిన్రేత్రి	—	,,	6—00
శ్రుతితప్పిన యుగళగీతి	—	మాదిరెడ్డి సులోచన	6—00
మనిషి—మతము	—	,,	6—00
అక్క చెప్పిన కథలు	—	,,	6—00
ఆనంద భైరవి	—	పురాణం సీత	6—00
ముగ్గురు అమ్మాయిలు	—	,,	6—00
డబ్బు! డబ్బు! డబ్బు!	—	శివాదేవి	6—00
ఏ మేటర్ ఆఫ్ నోఇంపార్టెన్స్	—	,,	6—00
చీకటిదారి	—	కె. రామలక్ష్మి	6—00
అందుకో ఈ ప్రేమ లేఖ	—	,,	6—00
వయస్సు వెల్లువలు	—	నెమలికంటి రామచంద్రరావు	10—00

పై రచయిత్రు(త)ల మిగతా రచనలు మా వద్ద పూర్తిగా లభిస్తాయి.

మీ అభిమాన సాహితీ బాలెట్ పోటీలో పాల్గొన్నారా?

రచయిత(త్రు)లకు, పాఠకులకు పుస్తక విక్రేతలకు గొప్ప అవకాశం!!

తెలుగు పుస్తక ప్రపంచంలో మొట్టమొదటి సారి ప్రవేశ పెట్టిన సాహితీ బ్యాలెట్ పోటీలో పాల్గొని ఓటు చేసిన మా పాఠక లోకానికి దీపావళి శుభాకాంక్షలు.

మీ ఉత్సాహాన్ని ఇనుమడింప చేసే రెండవ సాహితీ బ్యాలెట్ పోటీ మా దీపావళి కానుకగా పుస్తక ప్రియులకు సమర్పిస్తున్నాం.

హాలాహలంలో అమృతం	—	కొరిపాక రమామణి	5—00
మంచుపల్లకీ	—	వంశీ	5—00
పుత్తడి	—	ఆలేటి నాగమణి	5—00
రెంటి కొడుకు	—	మల్లాది వెంకట కృష్ణమూర్తి	5—00
కాంతాకనకాలు	—	పురాణం సూర్యప్రకాశరావు	5—00


మొదటి సాహితీ బ్యాలెట్ పోటీకి ఇంకా మీరు ఓటు చేయకపోతే చేయవలసిన నవలలు

శిలామనోహరం	—	మల్లాది సూరిబాబు	5—00
పన్నెల పెట్టె	—	వై. రామలక్ష్మి	6—00
కొత్తచిగురు	—	వి. రాజారామమోహనరావు	5—00
మరీచిక	—	పి. సత్యవతి	5—00


మొదటి పోటీ ముగింపు తేదీ 31—12—75. ఇంకా ఎంతో మందికి ఓటు చేసే అపూర్వ అవకాశం వుందని గుర్తు చేస్తున్నాము. త్వరపడండి!

పై పుస్తకములు, మీ అందుబాటులో వున్న పుస్తక విక్రేతల నుండిగాని, మాకుగాని వ్రాసి పొందండి!

నవభారత్ బుక్ హౌస్ * ఏలూరు రోడ్డు విజయవాడ-2



కళ్లజోడు లేకుండ మీరు కంటి చూపు పొందగలరు!



మీకు ఇంతకన్న ఎక్కువ ఆనందాన్నిచ్చేవార్త మరొకటి ఉంటుందా!

'కాంటాక్ట్ లెన్స్'లను వాడండి

ఈ 'కాంటాక్ట్ లెన్స్'లు హ్రస్వదృష్టి, దూరదృష్టి మరియు అఫాకిక్ (కాటరాక్టు ఆపరేషను పిమ్మట), కెరాటోకోనస్, అనిసోమెట్రోపియా, అనిసికోనియా పాలియోపియా మొదలైన దృష్టిదోషములు కలవారికి ఉత్తమమైనవి.

'కాంటాక్ట్ లెన్స్' లను మీ కంటి పాపలకు మీకుమీరే అవలీలగా పెట్టుకొనవచ్చును .. తీసివేసికొనవచ్చును - కొద్దిదినముల అభ్యాసంతో. మీ కళ్లకు పెట్టుకొన్న ఈచిన్న 'కాంటాక్ట్ లెన్స్' లు ఇతరులకు అగుపించవు. కనుక మీ సుందర ముఖంలో ఎట్టిమార్పును వుండదు.


మీ కంటి వైద్యుని సంప్రదించండి

ఇతర వివరములకు :

ఆసియా కాంటాక్ట్ లెన్స్ లేబొరేటరీ
4/1, అండర్సన్ రోడ్,
మద్రాసు - 600 006


ఫోన్: **87865**

Lalluram



బాక్స్ టైప్ (Box Type)

కంటికింపైన పి.వి.సి లెదర్‌తో తయారుచేయబడి, సులభముగా తీయదగిన చేతులు కలది.



బిస్కెట్ టైప్ (Biscuit Type)


ప్రత్యేకమైన స్ప్రింగ్‌లో ½" ఫోమ్ చదరపు గదులుగా, ఇంపీరియల్ ఫోమ్ రెక్సిన్‌తో తయారుచేయబడినవి.







స్ట్రైప్ టైప్ (Stripe Type)

½" ఫోమ్‌తో, అధునాతనమైన విలువైన స్ప్రింగుతో, ఇంపీరియల్ ఫోమ్ రెక్సిన్‌తో తయారుచేయబడినవి.







45సంవత్సరముల అనుభవముకలిగిన "లల్లూరాం" వారిచే ప్రత్యేకమైన శ్రద్ధతో తయారుచేయబడినవి

"లల్లూరాం" సోఫా కం బెడ్ ఆకర్షణీయమైన డిజైనులలో మీ యింటికి శోభ, మీకు ఎంతో హాయి యిస్తుంది.


"లల్లూరాం" సోఫా కం బెడ్.. కూర్చొనుటకు సొగసైన సోఫా... పరుండుటకు సుఖమైన బెడ్ యివి అన్నియూ . అతి స్వల్ప ఖర్చులో !


పాంచాల్ సేల్సు కార్పొరేషన్
P. B. 374 - ఏలూరు రోడ్డు - గవర్నరుపేట
విజయవాడ - 520002

SUVARNA KV

లల్లూరాం నాణ్యతకు, నమ్మకకు మారుపేరు

ఒరిస్సా రాష్ట్రమునకు పంపిణీదార్లు : M/s మధు ఎంటర్ ప్రైజెస్, వన్‌వే ట్రాఫిక్ రోడ్, బరంపురం





పిచ్చిపిల్ల! తాను వెళ్ళేటంతవరకూ అన్నం తినకుండా గుమ్మంలో నిలబడి ఎదురుచెన్నులు చూస్తూ వుంటుంది.

అయినా తాను వేళకు వెళ్ళిందెప్పుడు? ఇల్లూ, యిల్లాలూ, తిండీ నీళ్ళూ మొదలయినవన్నీ గూడా తనకి ఉద్యోగ బాధ్యతలు తెమిలినప్పుడు! ఈ టెలిగ్రాములిచ్చే ఉద్యోగమే యింత! ఉత్తరాలివ్వడమైతే ఏ కిటికీ గుండానో గిరవాటు పెట్టి చక్కా వెళ్ళిపోవచ్చు! దీనికలా కుదరదే! చేతికందించి సంతకం పెట్టించుకున్న తర్వాతగానీ వెళ్ళడానికి వీల్లేదు...

మళ్ళీ డోర్ కర్టెన్ వైపు చూచాడు వెంకటేసు. లోపలినుంచీ ఎలాంటి అలికిడీ బయటికి రాకపోవడంతో మళ్ళీ ఆలోచనల్లోకి జారిపోయాడు.

ఈ ఆఫీసరుగారికి వారానికొకటి రెండు టెలిగ్రాములయినా వస్తూంటాయి. ప్రతి పండగకూ గ్రీటింగ్సు తప్పనిసరి! చాలని దానికి పుట్టినరోజులొస్తే శుభాకాంక్షలు. అంతటితో ఏమయింది రేపు రైల్లో వస్తున్నాను — అన్న మామూలు వర్తమానానిక్కూడా టెలిగ్రాములే కావలసివచ్చాయా? రోజూ వచ్చే బంధువుకు మర్యాదలు మందగించినట్టు, అందుకే టెలిగ్రాములంటే మహా నిర్లక్ష్యం వీళ్ళకు!

"అయ్యో! టెలిగ్రాము" అనేసరికి —

కొందరి ముఖాల్లో భయం.

కొందరి ముఖాల్లో దుఃఖం.

కొందరి ముఖాల్లో ఆనందం.

కొందరి ముఖాల్లో ఆందోళన.

చూడ్డానికి అలవాటుపడిన వెంకటేసు టెలిగ్రాముల పట్ల నిర్లక్ష్యాన్ని మాత్రం సహించలేడు — అయినా అసహనాన్ని ప్రకటించేటందుకు అనువుగాని చోటైపోయింది.

అతివృష్టి—అనావృష్టి

లోలోపల చిరాకుపడడమొకటే రివాజయింది గూడా!

ఇంచుమించుగా పదిహేను నిమిషాలు కావస్తున్నా లోపలినుంచీ సడీ సవ్వడీ వినరావడంలేదు!

ఒరలోనుంచీ కత్తిని తీసినట్టుగా సంచిలోనుంచీ చరాలున టెలిగ్రాం కవరును పైకి తీశాడు వెంకటేసు.

'దేవుడిదయవల్ల యిందులో గుండెల్ని జల్లుమనిపించే దుర్వార్త ఏదైనా వుండగూడదా ...' అనుకున్నాడు. అలాగనీ మరేం దురుద్దేశంలేదు వెంకటేసుకు! ఎలాగైనా వీళ్ళకు టెలిగ్రాంసంతా ఏమిటో తెలియాలి. అదే తనకు ముఖ్యం.

అడుగుల చప్పుడు దగ్గరికొస్తున్నట్టుగా తోచి వెంకటేసు తటాలున లేచి నిల్చున్నాడు. ఆఫీసరుగారు బయటికి రాగానే "నమస్తే సార్!" అంటూ అప్రయత్నంగానే చేతులు జోడించాడు.

"నువ్వటోయ్ వెంకటేసూ! ఏదీ టెలిగ్రామిలా యివ్వు!" దొరగుమ్మడి పండులా మెరిసిపోతున్న తలను కుడిచేతితో నిమురుకుంటూ ఎడమ చేతిని ముందుకు చాచారు ఆఫీసరు.

టెలిగ్రామందించి పుస్తకంలో సంతకం పెట్టించుకుని "వెళ్ళొస్తానుసార్!" అంటూ బయటికి వచ్చేశాడు వెంకటేసు. ఆ టెలిగ్రాంలో ఏముంటుందో తెలుసుకోవాలన్న కుతూహలం అతణ్ణి మరీ వేగంగా ముందుకు కదలనివ్వడంలేదు. సైకిలులో గాలివున్నదీ లేనిదీ తెలుసుకునే సాకుతో అతడు కొద్ది క్షణాలదాకా సైకిలు దగ్గరే తచ్చాడుతూ వుండిపోయాడు.

అదిగో...ఏమిటది? తన ఊహకు ప్రాణం వచ్చేసినట్టుగా కీచుగొంతుక తాలూకు ఏడుపు సన్నగా వినిపించడం ప్రారంభమైంది. ఆ ఏడుపుకు వెన్నంటినట్టుగా "ఊరుకోవే, నువ్వు మరీనూ...!" అంటూ అయ్యగారి సముదాయింపు గూడా!

హమ్మయ్య!-తలపైనుంచి పెద్ద బరువు క్రిందికి దిగిపోయినట్టుగా తేలికగా ఊపిరి పీల్చుకున్నాడు వెంకటేసు. ఉత్సాహంతో సైకిలుపైన చెయ్యివేశాడు.

అరరే. అన్నట్టు యింకొక టెలిగ్రాం వుండాలిగదూ! అదిగూడా ఈ కాంపౌండులోనే బట్వాడా కావలసివున్నట్టు జ్ఞాపకం. మరపుకొచ్చిన టెలిగ్రాంను బయటకితీసి చిరునామా చూచి వెంకటేసు సందేహాన్ని నివృత్తి చేసుకున్నాడు. కూలివాడికి కూడా మగబిడ్డ అన్నట్టు — ప్యూను చెంగయ్యకు కూడా ఒక టెలిగ్రాము.

ఆఫీసరుగారి బంగళాకు కూతవేటు దూరంలో — ఓ చిన్న పూరిపాకలో చెంగయ్య కాపురం.

'అయ్యో పాపం' — నొచ్చుకున్నాడు వెంకటేసు. చెంగయ్య కొక్కడే కొడుకు మిలటరీలో వున్నాడు. వాడికేమయిందో ఏమిటో? భగవంతుడా! అలాంటిదేమీ జరగకూడదు — అనుకుంటూనే పాకముందు నిలిచి 'టెలిగ్రాం' అంటూ కేక పెట్టాడు.

భోజనం చేస్తున్న చెంగయ్య చెయ్యి కడుక్కోకుండానే బయటికి పరుగెత్తి వచ్చేశాడు.

"ఏమిటో, ఏమయిందో తొరగా చించి చదవవయ్యా వెంకటేసూ!" కంగారుగా అన్నాడు చెంగయ్య.

దేవుడికి మనసులోనే ఓ నమస్కారం సమర్పించి ఆతురతగా కవరు చించాడు వెంకటేసు. ఎర్రటి కాగితంలోని ఆ మూడు ముక్కలూ చదివేశాక తృప్తిగా ఊపిరి పీల్చుకో

అతివృష్టి – అనావృష్టి

గలిగాడు. "మంచి కబురే లేవోయ్ చెంగయ్య మామా! మీ అబ్బాయి వస్తున్నాడట విన్న సాయంకాలమే అక్కడనుంచి బయలుదేరాడట"

ముసలి దంపతుల ముఖాల్లో ఆనందం చోటు చేసుకుంది.

"అలాగటయ్యా వెంకటేసూ! చల్లగా గుండెల్లో పాలుపోశావు బాబూ! నేనింకా ఏమిటో ననుకున్నాను." అంటూ చెంగయ్య పుస్తకంలో ఒక సంతకం పడేసి "సరిగ్గా భోజనం వేళకు వచ్చావు! కాస్త ఎంగిలిపడి వెళ్ళరాదూ!" అన్నాడు.

"కానీ లేవయ్యా, ఇంకొక సారెప్పుడైనా కమ్మగా విందే పెడుదువుగానీ!" సైకిక్కి తూనీగలా యింటిదారి పట్టాడు వెంకటేసు.

* * *

నాలుగురోజుల తరువాత ఒకనాటి పుదయం అటువైపున్నే ఓ టెలిగ్రాం బట్వాడా చేయడంకోసం వెళ్తూ, చెంగయ్య విషయం జ్ఞప్తికి వచ్చి నేరుగా కాంపౌండు లోకి దారి తీశాడు వెంకటేసు.

సైకిల్ను ఓ చెట్టు క్రింద నిలబెట్టి ఆఫీసరుగారి బంగళా వైపు చూశాడు. మూసిన కిటికీలతో, తాళాలు బిగించిన తలుపులతో బంగళా గాఢ నిద్రలో వున్నట్టుంది. ముంగిటి మెట్లపైన గుండె కానించిన మోకాళ్ళపైకి వింటిదబ్బలా వంగిపోయి నేలవైపు చూస్తూ కూర్చుని వున్నాడు చెంగయ్య.

"అదేంవాలకమోయ్ చెంగయ్య మామా! ఏంచేస్తున్నావ్?" పలకరించాడు వెంకటేసు.

"న్నేనా…ఇవో హి … నేను" అంటూ ఓ వెర్రినవ్వు నవ్వసాగాడు చెంగయ్య.

"సర్లే! నీ వెర్రి దొంగల్దోలినట్లేవుంది. కొడుకొచ్చేశాడు గదటయ్యా? ఏమేం తెచ్చాడు?"

"వాడా! ఏం తెచ్చాడని అడుగుతున్నావా?" అయోమయంగా చూస్తూ కొనసాగించాడు చెంగయ్య.

"రావడానికైతే వచ్చేశాడు గానీ, యిక మిదట వెళ్ళేది గూడా లేదటయ్యా వెంకటేసూ! ఏడికేదో జబ్బొచ్చిందని ఏకంగా ఇంటికి వెళ్ళిపొమ్మని చెప్పేశారట మిల్ట్రీ దొరలు! వస్తూ వస్తూ ఆ జబ్బును మాత్రం వెంట తీసుకొచ్చాడు…"


"అరరే, ఎంతపని జరిగింది చెంగయ్య మామా! నీకు రావాల్సిన కష్టం గాదయ్యా బాబూ! అన్నట్టు మీ ఆఫీసరుగారికీ, నీకూ ఒకేసారి రావాలా కష్టాలు…" సానుభూతి వెల్లడించబోయాడు వెంకటేసు.


"వాళ్ళకేం కష్టమొచ్చింది వెంకటేసూ?" తెల్లబోయినట్టుగా ఉలిక్కిపడి అడిగాడు చెంగయ్య.

"అమ్మగారి తల్లి పోయిందిగా?"

"తల్లి కాదులేవోయ్! తండ్రిగారు పోయారు. ఆయనగారి కొక్కతే కూతురు. మూడు లక్షల ఆస్తి వుంది ఆయనకి! పెద్దకర్మ చేసుకుని తిరిగిరావడమే ఆలస్యం. అయ్యగారు కాలనీలో మూడంతస్తుల మేడ కట్టించబోతున్నారు."

వెంకటేసు గొంతుకలో పచ్చి వెలగకాయ పడినట్టయింది. మెల్లగా సైకిలును తోసుకుంటూ తిరిగి చూడకుండా రోడ్డువైపు దారితీశాడు.





ఒక్క నరకాసురుడైతే కృష్ణుడో సత్యభామో, లేక ఇద్దరూ కలిసోవాణ్ణి హతమార్చేస్తారు. కాని రకరకాల నరకాసురులు రంగానికి కొకడు చొప్పున తయారై పోతూంటే ఎంతమంది కృష్ణుళ్లు ఎంతమంది సత్యభామలు కావల్సి వస్తారోకదా! పురాణకాలంలో ఒక్క నరకాసురుణ్ణి శ్రీకృష్ణ పరమాత్ముడు ముద్దుల భార్య సాయంతో టపాకట్టించేసి, టపాకాయల పండుగ పెట్టుకువచ్చాడు. ఏటా నాటిధరలు పెరిగిపోతూంటే–అసలు కృష్ణుడు కూడా మన లాగే 'తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ' అంటూ నరకుణ్ణి నరకకుండా తప్పించేసుకొనివుంటే ఎంత బాగుండునందా? అని పిస్తోంది – యివాళ మనకీ మందు గుండు పండుగ, బాణసంచా దండగా లేకుండా

సామాన్యుని సఖుడు

పోయేదికదా ?''

వారేయ్! ఆయుధ విసర్జన కాలంరా యిదీ అంటే తుపాకులు కావాలంటాడు కదా కుర్రవాడు.

''భయంకరంగా పేల్తాయమ్మా, ఆటం బాంబులూ. వాటిని హిరోషిమాతోనే మూల పారేశానమ్మా'' అంటే వినదుకదా అమ్మాయి. ఇది అం మ. సం. కనుక నేను ఆటం బాంబులే కాలుస్తానూ అంటుంది కదా! దసరా కట్నాల వదిలింపుతో నడ్డివిరిగివున్న సామాన్యుడికి– శ్రీకృష్ణ పరమాత్ముడు ప్రసాదించినదూ దండుగ- లేదా పండుగ– కేవలం... సరేలెండి... మనకోసమా? పిల్లల కోసం... వాళ్ల చేతులుకాల్చుకుంటారేమోనని మనం కూడా కాలుస్తాం కాని... మనకి నరకాసుర వధా దివసం– విజయానంద మెక్కడిదీ? అంటారా? అనండి కాని...నలుగురితో



పాటు నారాయణా.. పదండి మార్కెట్‌లోకి పోదాం. ఆలస్యంగా వెళ్తే ఆటంబాంబులు చచ్చుపీ, కాకరపువ్వత్తులు జిడ్డుపీ, చిచ్చు బుడ్లు వీదేసేపీ దొరుకుతాయి.. దీపాల పండుగ చప్పుళ్ళు పండగ... దేశవ్యాప్తంగా జరిగే జాతీయ పండుగ కనుక... పైగా ఫను వీక్ ఆఫ్ ది మంత్ లోనే తగిలిందిగా యీసారి! బెటర్ ఫర్ యిట్. [★★★]

ఠిక్కుప." వార్నింగిస్తున్నట్లు అన్నాడు రవి నా వంక చూస్తూ.

'అంతేలెండి. కొందరికి విలువైన వస్తువులు సంపాదించటమే కానీ జాగ్రత్తగా ఉంచుకోటం రాదు. మరొకరు ఉంచుతా

గెలుపు నాదే

(18వ పేజీ తరువాయి)

మంటేనూ ఊరుకోరు!' అందామని నోటి దాకా వచ్చినా ఎలాగో నిగ్రహించుకున్నాను.

ఇంతలో రవి దృష్టి నీరజ చేతిలో ఉన్న ఉత్తరాల కట్టమీద పడింది, వెంటనే అతని ముఖం ఎర్రబడింది.

''నీరజా అవెందుకు తీశావు? ఇలా ఇచ్చేయ్'' దూకుడుగా ముందుకి వచ్చాడు.

"నేనేం తీసుకోలేదు. అలమారలు సర్దుతూంటే అవే బయటపడ్డాయి. అయినా ఏమిటి బావా ఇన్ని ప్రేమలేఖలు?" సూటిగా నిలదీసింది నీరజ.

"ఏవోలే, ఉబుసుపోక వాళ్ళు రాస్తూంటారు." విసుగ్గా అన్నాడు రవి.

"నువ్వా సమాధానాలు వ్రాస్తూంటావా?" కరకుగా అంది నీరజ కంఠం.

"వ్రాయాలనిపిస్తే వ్రాస్తాను. లేకపోతే లేదు. అయినా చిన్న చిన్న విషయాల్ని రాద్ధాంతం చేయటం మంచిది కాదు. పరిచయాలు పెంచుకోవటం. నాకు సరదా అంతే. ఆ ఉత్తరాలిలాతే." నీరజ చేతిలో నుండి ఉత్తరాలు లాక్కున్నాడు రవి.

"ఆ సరదా ఒక్కోసారి ప్రమాదకరం కూడా. నువ్విలా వ్రాయటానికి వీల్లేదు" ఖచ్చితంగా అన్నది నీరజ.

"శాసించటానికి నువ్వెవరివి?" నిర్లక్ష్యంగా అన్నాడు రవి.

"పెద్దవాళ్ళు నీ భార్యగా' నిర్ణయించిన అమ్మాయిని, నిజంగా చెప్తున్నాను. ఈ పరిచయాల సంఖ్య మరీ పెంచుకున్నావంటే నేను నిన్ను పెళ్లి చేసుకోను" గాలి దుమారంలా తన గదిలోకి దూసుకుపోయింది నీరజ.

ఆమె అంత ఖచ్చితంగా చెప్పినా రవిలో ఏ మాత్రం సంచలనం కలగలేదు. తేలిగ్గా నవ్వుతూ, "ఇందుకే కాబోలు అసూయా, అనుమానం ముందుపుట్టి ఆడది తర్వాత పుట్టిందంటారు. అందరాడపిల్లలూ ఇంతేనా లేక నీరజేనా? ఏం సుజాతా నువ్వు నన్ను చేసుకుంటావా?" అన్నాడు ఓరగా చూస్తూ కంఠం తగ్గించి.

"నేనా?" మొదట బిత్తరపోయి, ఆ తరవాత ఫక్కున నవ్వేసి, "నీరజ మీ పరిచయాల సంఖ్య పెంచుకుంటే చేసుకోనన్నది కానీ నేను మరీ అధ్వాన్నం రవిచందర్‌గారూ! ఇప్పుడున్న పరిచయాల్లో అనవసరమైనవీ, అర్థవిహీనమైనవీ వదిలేసుకోమంటాను. కాబట్టి మనిద్దరి వివాహం జరగటం అసంభవం" అన్నాను. రవి ముఖం చూస్తేనే తెలుస్తోంది అతనికి ఇదంతా తమాషాగా ఉందని.

"బ్రతికించావు నేనన్నమాటలు సీరియస్‌గా ఎక్కడ తీసుకుంటావోనని భయపడ్డాను. రక్షించావు, థాంక్స్" అంటూ వెళ్లిపోయాడు.

పెళ్ళిలాంటి పవిత్రమైన విషయంలో కూడా రవి హాస్యాలాడ్డం నాకు నచ్చలేదు. రవీ నీరజల వాగ్వివాదాలు చిత్రంగా ఉండేవి. రవి పద్ధతులు నీరజకి నచ్చవు. అతనుకూడా నీరజ మీద చీటికీ మాటికీ ఎగురుతూంటాడు. వీళ్ళిద్దరికీ ఒకళ్లంటే ఒకళ్లకి ఇష్టం లేదులా ఉంది. అయితే ఆ విషయం మాధవరావుగారో సూటిగా ఎందుకు చెప్పేయరో?! ఏ కారణాలవల్లైనా వీళ్ళ వివాహం కాకపోతే పాపం ఆయనెంత బాధపడ్తారో కద!'

కాస్సేపు ఆలోచించాక అనవసరమైన విషయాలు ఆలోచిస్తున్నాననిపించి అక్కడే ఉన్న ఓ నవల తెరిచి చదవసాగాను.

* * *

సెప్టెంబరు 26, 1974, గురువారం.

ప్రియమైన సుజా!

కులాసా అనుకుంటాను. ఇక్కడందరం బాగానే ఉన్నాం. అప్పుడే నువ్వెళ్ళి నెల రోజులపైగా అయిపోయింది కదూ! నీ చేత్తో కాఫీ త్రాగక కాబోలు ఈ మధ్య ఒకటే తలనొప్పి వస్తోంది. అమ్మ నిన్ను జాగ్రత్తగా వుండమంది. అన్నట్లు రేపుబెజవాడకి ఇంటర్వ్యూకి బయలుదేరి వెళ్తున్నాను అయితే వస్తుందన్న ఆశతో మాత్రం కాదు కారణం నీకు తెలుసుగా! నాన్నకి మాధవరావుగారు ఉత్తరం రాసారీమధ్య. త్వరగా జవాబియ్యి. వ్రాయటానికింకేం తోచడం లేదు.

—ఆశీస్సులతో
వాసు"

ఐదు నిమిషాలక్రితం పోస్ట్‌మాన్ అందించి వెళ్లిన ఉత్తరం చదువుకుంటున్నాను. ఇంటి దగ్గర్నుంచి ఉత్తరం వచ్చి చాలా రోజులవటంతో ఈఉత్తరం చూడగానే నాహృదయం ఆనందంతో ఉప్పొంగింది. పెద్దన్నయ్య



2—5—52———24—10—73.

వరాలూ !

కోటి జ్యోతుల ప్రకాశంతో నాలో ప్రవేశించావు నా హృదయవీణ మీటి నాలో జీర్ణించుకపోయావు నీ ప్రేమాను రాగా వృతంలో నన్ను మయువురపించావు. నే కళ్ళు తెరిచేలోగా అమృతస్థానం చేరుకున్నావు దైహికంగా నీ వెలితి క్షణ క్షణం విషాదం గాగా, సుస్థిరంగా నాలో లీనమై పోయావు.

నీ

రామచంద్రన్ కె.వి.

గెలుపు నాదే

ఉత్తరం క్రిందే వేణన్నయ్య కూడా రెండు ముక్కలు వ్రాశాడు.


"ముద్దుల చెల్లాయికి,

నా క్రికెట్ పాంట్ సంగతి గుర్తుందిగా కదూ! రవితో నీకు మూడు ముళ్ళూ పడ్డా యని కష్టపడి దీవించినందుకైనా నువ్వు నా సంగతి గుర్తుంచుకోవాలి. అన్నట్లు మాధవ రావుగారు వ్రాసిన ఉత్తరంలో సగం నీ గురించి పొగడటమే దానర్థం ఏమిటో తెలుసా! నీ కెక్కడ తెలుస్తుందిలే! జోస్యం చెప్పడంలో అఖండుడ్ని నాకే అర్థం కను క్కోటం కష్టమయింది. ఇంతకీ అర్థం చెప్పలేదు కదూ! రవిచందర్‌తో నీ వివాహానికి మొదటిమెట్టది. ఈ ఉత్తరం చేరగానే ముందు నా పాంటు సంగతి గుర్తించు కుంటావు కదూ! పాంటు సంగతి వ్రాయటం ఇది రెండోసారనుకుంటాను. మర్చిపోవుగా!

—వేడికోలుతో

వేణు."

(ఇంకా వుంది)


డెట్ ఉతికే బిళ్ళ
సబ్బు కంటె $1\frac{1}{2}$ రెట్లు ఎక్కువ శక్తివంతమైనది
ఉప్పు నీళ్లలో కూడ.
డెట్ ఉతికే పౌడరు
ఎంచుకొందుకు వీలుగా ఎన్నో సైజుల ప్యాకులు.
మీరు చేయవలసినదంతా బట్టలను తడిపి
జాడించడమేను. మీ చేతులను మృదువుగా కూడ
ఉంచుతుంది.
ఎన్ - డెట్
మరకలను తొలగించే ఎన్‌జైమ్ ఉతికే
పౌడరు. గుణకరమైనది కాని హాని చెయ్యదు.
new
det
detergent washing cake
NEW!
TRIPLE ACTION
white
det
WASHES WHITEST
enzyme
det
washes away stubborn stains
ఇదివరకు ఎన్నడూలేనంత తెల్లదనము—డెట్ ఉత్తమ తయారులతో!
Shilpi HPMA 6A/74 Tel

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street. Gandhinagar. Vijayawada-3. Editor: S. Radhakrishna

మీ తండ్రిగారి తివాసి
చాలా ఖరీదైనది.
ఎంతో సంకుచితమైనది.





మీరు కోరే మూడూ చేరిన దట్టమైన కొబ్బరినారుతివాసి

ఎంతో తక్కువ వెల
చాలా విస్తారంగా ఉంటుంది

మూడూ చేరిన దట్టమైన కోయిర్ కార్పెట్
అందమైనది. మితవ్యయమైనది. బాగామన్నేది.
చెడతొక్కినా చెక్కుచెదరని అందము.

కోయిర్ కార్పెట్లు మీ గోడలకు నప్పుతాయి.
మీ కుర్చీ బల్లలకు బాగా నప్పుతాయి.
మీకు నచ్చిన డిజైనుకు రంగుకు నప్పుతాయి.

మీ గృహాలంకరణకు ఇంతకంటె మితవ్యయమైనది
ఇంకొకటిలేదు. ఇంతకంటే ఎక్కువ రంగులతో
రమ్యమైనది మరోటిలేదు.

కోయిర్ కార్పెట్లు

మాటింగ్ • మోర్ జోక్స్ • పైల్ కార్పెట్లు.
మీ గృహాలంకరణకు లెక్కలేనన్ని మార్గాలు.

కోయిర్ బోర్డు

కొచ్చిన్-682016.

శీఘ్రంగా కోయిర్‌కు అలవాటు పడండిదగ్గర కోయిర్ డీలర్‌వద్ద·
కోయిర్ బోర్డు, షోరూమ్ & సేల్స్ డిపో, బొంబాయి, న్యూఢిల్లీ, కలకత్తా,
మద్రాసు, బెంగళూరు, కొచ్చిన్, మధురై, చండీఘర్, భువనేశ్వర్, పాట్నా,
హైదరాబాదు మరియు దేశమంతటా అనుమతింపబడిన కోయిర్ డీలర్లు.

SISTA'S CB 3/75 TEL